ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
10-2-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 10, పేజీలు : 12 వెల : 6.50

**మసీదుల్లో మహిళల నమాజ్‌కు అనుమతి**

**'సుప్రీం'కు చేరిన అదానీ వ్యవహారం**

9లో

# జిఎస్టీ వసూళ్లు అధికమే

## ● దాదాపు 94% లక్ష్యం పూర్తి ● జనవరినాటికి రూ. 43,206 కోట్లు వసూలు ● రవాణా శాఖలో రూ. 3,657.89 కోట్ల ఆదాయం: సిఎం జగన్



**విజయవాడ. ఫిబ్రవరి9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్ల జాతీయస్థాయి సగటుకంటే అధికంగా వున్నాయని సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి వెల్లడించారు.డిసెంబరు 2022వరకు జీఎస్టీ వసూళ్లలో దేశ సగటుప 24.8శాతం ఉంటే ఎపిలో 26.2శాతం ఉందన్నారు. తెలంగాణాలో 17.3 శాతం, తమిళనాడులో 24.9శాతం, గుజరాత్‌లో 20.2శాతం కన్నా మెరుగైన రీతిలో మన రాష్ట్ర జీఎస్టీ వసూళ్ల ఉన్నట్లు తెలిపారు. గత ఏడాది జనవరి నాటికి రాష్ట్ర జీఎస్టీ 26,360.28 కోట్లు ఉంటే, ఈ ఏడాది జనవరి నాటికి రూ.28,181.86 కోట్లు వసూళ్ల వచ్చాయన్నారు. గత ఏడాది కాల పరిమితితో పొల్చుకుంటే 6.91శాతం పెరుగుదల కన్పించిందన్నారు. జీఎస్టీ పెట్రోలు, వృత్తిపను, ఎక్సైజ్ ఆదాయాలను కలిపి చూస్తే జనవరి 2023 నాటికి ఆదాయాల లక్ష్యం రూ.46,231 కోట్లయితే రూ.43206.03 కోట్లు చేరుకున్నాయన్నారు. దాదాపు 94శాతం లక్ష్యం సాధించామన్నారు. గనులు ఖనిజశాఖలపై ఈ నెల ఫిబ్రవరి9 వరకు రూ.3,649 ఆదాయానికి చేరుకున్నామన్నారు. రవాణా శాఖలో రూ.3,657.89 కోట్లు ఆదాయం లభించిందన్నారు. పన్ను చెల్లింపుదారులకు వెసులుబాటు కల్పించే దిశలో సులభతర,పారదర్శక విధానాలను అందుబాటులోకి తీసుకుని వస్తోన్నట్లు ఇందుకు వీలుగా అధికారులకు ఆదేశాలను జారీ చేసినట్లు తెలిపారు. పన్ను వసూళ్లల్లో లీకేజీలు అరికట్టడంపై ప్రత్యేకశ్రద్ధ పెట్టమని ఆదేశించామన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో పారదర్శకత, సులభతర విధానాలపై కమిటీని ఏర్పాటు చేసామన్నారు. రాష్ట్రానికి ఆదాయాలను సమకూరు ≫10

# మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికలు

## 16న నోటిఫికేషన్ విడుదల

## 23 దాకా నామినేషన్లు

**విజయవాడ,ఫిబ్రవరి9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపితో సహా తెలుగు రాష్ట్రాల్లో శాసనమండలి ఎన్నికలకు నగరా మ్రోగింది. త్వరలో ఖాళీ కానున్న స్థానాల్లో ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) షెడ్యూల్డ్ విడుదల చేసింది. ఏపీ, తెలంగాణాలోని ఉపాధ్యాయ, పట్టభద్రులు, స్థానిక సంస్థల్లో ఖాళీ అవనున్న స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి.ఏపీలో 3 పట్టభద్రులు,2 ఉపాధ్యాయ,8 స్థానిక సంస్థల స్థానాలు మొత్తం 13, తెలంగాణాలో ఒక్కో ఉపాధ్యాయ, స్థానిక సంస్థల స్థానాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ పదవి కాలం మార్చి 29తో ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు ఇసి షెడ్యూల్ విడుదల చేసింది. ఎపిలోని ప్రకాశం- నెల్లూరు- చిత్తూరు,కడప-అనంతపురం- కర్నూలు ఉపాధ్యాయస్థానాల్లో ఈసీ ఎన్నికలు నిర్వహించనుంది. అనంతపురం, కడప, నెల్లూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, చిత్తూరు. కర్నూలు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానాల్లోను ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణాలోని హైదారాబాద్- రంగారెడ్డి- మహాబూబ్‌నగర్ ఉపాధ్యాయ ≫2



శ్రీహరికోట అంతరిక్ష కేంద్రంలో నింగికి గురిపెట్టిన ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్

# ఎస్ఎస్ఎల్వి డి2 నేడే ప్రయోగం

## 3 ఉపగ్రహాలతో నింగిలోకి

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** తక్కువ ఖర్చు, ఎక్కువ ఆదాయం లక్ష్యంగా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ రూపొందించిన ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్‌ను శుక్రవారం ఉదయం 9.18 గంటలకు ప్రయోగిస్తున్నారు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి మూడు ఉపగ్రహాలతో కూడిన ఈ రాకెట్ నింగికి ఎగరనుంది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రాకెట్ ప్రయోగానికి ముందురోజే సూళ్లూరుపేటలోని శ్రీచెంగాళమ్మ ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. రాకెట్ ప్రయోగ విజయం కోసం అమ్మణ్ణి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాకెట్ ప్రత్యేకతల గురించి కూడా ఆయన వివరించారు. 34 మీటర్ల ఎత్తు, రెండు మీటర్ల వ్యాసంతో సుమారు 120 టన్నుల బరువు కలిగిన ఎస్ఎస్ఎల్వి డి2 రాకెట్ మూడు ఉపగ్రహాలను 15 నిమిషాల ≫2



# అంతా గాంధీలే.. ఏరీ నెహ్రూలు!

## రాజ్యసభలో ప్రధాని మోడీ ఎద్దేవా

### వారు చల్లే బురద నుంచే కమలం వికసిస్తుందని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ఆదాని వ్యవహారంపై పార్లమెంటు ఉభయసభల్లో విపక్షాలు పెద్ద ఎత్తున నిరసన తెలుపుతూ చర్చకు పట్టుబడుతున్న తరుణంలో రాజ్యసభలో గురువారం ప్రధాని మోడీ చేసిన ప్రసంగం ఆద్యంతం కాంగ్రెస్‌పై విమర్శలతో కొనసాగింది. మీరు ఎంతమేర బురద జల్లినా కమలం వికసిస్తూనే ఉంటుందని, మీరుజల్లిన బురద నుంచే మా కమలం వికసిస్తుందన్న అంశం గుర్తుంచుకోవాలని ఎద్దేవాచేసారు. గాంధీవారసులమని చెప్పుకునే నేతలు భారత ప్రథమ ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ అన్న సంగతి తెలిసిందేనని, గాంధీ అని పేరుపెట్టుకున్నవారు నెహ్రూ అని ఎందుకు పెట్టుకోరని ఆయన ప్రశ్నించారు. ఎక్కడయినా నెహ్రూ ప్రస్తావన తీసుకురాకపోతే వారు ఎంతో నిరాశకకు గురవుతారని, అలాంటి నాయకులు తమ పేర్లకు ఇంటిపేరుగా నెహ్రూపేరును ఎందుకు పెట్టుకోరని ప్రధానిమోడీ ప్రశ్నించారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో గురువారం రాజ్యసభలో మాట్లాడుతూ ఈదేశం ఏ ఒక్క కుటుంబం ఆస్తి కాదని ఆయన పేర్కొన్నారు. నెహ్రూ ప్రస్తుత కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ముత్తాతని అని ఆయన గుర్తుచేసారు. వివాదాలతోనే కాంగ్రెస్ పార్టీ పాలన కొనసాగిందని, ఆపార్టీనాయకులు మేం రాష్ట్రాలను ఇబ్బందులపాలుచేస్తున్నామని చెపుతున్నారని, ఎన్నికైన ప్రభుత్వాలను 90సార్లు కూలదోసిన ఘనత ఆ నాయకులున్న పార్టీదేనని ఒక కాంగ్రెస్‌ప్రధానమంత్రి ఎన్నికైన ప్రభుత్వాలను డిస్మిస్‌చేసేందుకు 356 అధికరణాన్ని 50సార్లు వినియోగించారని గుర్తుచేసారు.

ఆ ప్రధాన మంత్రి ఎవరో కాదు ఇందిరాగాంధీయేనని ప్రధానిమోడీ ప్రకటించిన వెంటనేసభలో అధికారపక్ష సభ్యులు, మంత్రులు పెద్ద పెట్టున బల్లలు చరిచి హర్షం ప్రకటించారు. హిండెన్‌బర్గ్ నివేదిక ఆధారంగా ఆదానిగ్రూపుపైవిచారణనుంచి తప్పించుకునేందుకే ప్రభుత్వం, ప్రధానిమోడీ ప్రతివిమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్, ఇతర విపక్షాల సభ్యులు పట్టుబట్టారు. ప్రధాని మోడీప్రసంగం ప్రారంభించినవెంటనే విపక్షసభ్యులు బలియనీర్ గౌతమ్ ఆదాని అవకతవకలు, కుంభకోణాలపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేసారు. అమెరికా కేంద్రంగా ఉన్న షార్ట్‌సెల్లర్ హిండెన్‌బర్గ్ రీసెర్చి బయటపెట్టిన నివేదికపై సమగ్ర విచారణ జరిపించాల్సిందేనని బడ్జెట్ సమావేశాలు ప్రారంభంనుంచి ప్రతిపక్షాలు పట్టుబడుతున్నాయి. జాయింట్ పార్లమెంటరీ కమిటీ విచారణ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలంటూ పట్టుబడుతున్నాయి. గురువారం సైతం ≫2



# రాజ్యసభ ఛైర్మన్ సీటులో పరుగుల రాణి

## పిటి ఉషకు అరుదైన గౌరవం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** పెద్దల సభలో అరుదైన సన్నివేశం చోటు చేసుకుంది. ప్రముఖ అథ్లెట్ పిటి ఉష గురువారం ఛైర్మన్‌కుర్చీలో కూర్చొని, రాజ్యసభ కార్యకలాపాలను పర్యవేక్షించారు. దీనికి సంబంధించిన విడియోను ఉష ట్విట్టర్‌లో షేర్ చేసి, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఫ్రాంక్లిన్ డి. రూజ్‌వెల్ట్ చెప్పిన విధంగా గొప్ప స్థానం ఇంకా గొప్ప బాధ్యతను కలిగి ఉంటుంది. రాజ్యసభ సెషన్‌ను నిర్వహిస్తున్నప్పుడు నాకు అలాంటి భావనే కలిగింది. ప్రజలు నాపై ఉంచిన నమ్మకంతో ఈ ప్రయాణంలో మరింత పరిణితి సాధిస్తాను అని బాధ్యతలు నిర్వహిస్తోన్న విడియోను షేర్ చేశారు. దీంతో ఆమెకు ≫2

# 'అప్పర్ భద్ర'పై హాహాకారం

## ● నిధుల కేటాయింపు కోర్టు ధిక్కారం! ● కేసు విచారణలో ఉండగానే కేంద్ర జలశక్తి శాఖ అనుమతి ● కేంద్ర నిర్ణయంతో భగ్గుమంటున్న రాయలసీమ

**ఆర్.భోగేశ్వర్‌రెడ్డి / అనంతపురం**

కర్ణాటకలో భద్ర నదిపై నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకంకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం, బడ్జెట్‌లో నిధులుకేటాయించడం వివాదాస్పదంగా మారింది. ఇది కోర్టుధిక్కార చర్యగా నీటి పారుదల నిపుణులు భావిస్తున్నారు. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ఇచ్చిన నీటి కేటాయింపులపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ కేసు విచారణలో ఉండగానే బచావత్ ట్రిబ్యూనల్ ఉత్తర్వులకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వ జలవనరుల శాఖ చకచకా అడుగులు వేయడం వివాదాస్పదంగా మారింది. బచావత్ ట్రిబ్యూనల్ ఆదేశాల ప్రకారం కర్ణాటక, మహారాష్ట్ర ప్రభుత్వాలు కొత్త ప్రాజెక్టులు కట్టడానికి అవకాశం లేదు. అయినప్పటికీ కర్ణాటక ప్రభుత్వం చొరవతో తుంగభద్ర జలాశయానికి ఎగువ భాగంలో అప్పర్ భద్ర ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులోభాగంగా 17.40 టీఎంసీల నీటిని తుంగ నదిలో నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా భద్ర నదిలోకి తోడి పోసే విధంగా పథకాన్ని రూపొందించారు. ఆ తర్వాత భద్ర నది నుంచి ఎత్తిపోతల పథకం ద్వారా 29.9 టీఎంసీల నీటిని తుంగ నది నుంచి భద్ర నది నుంచి వచ్చే నీటి ఆధారంగా ఎత్తిపోతల పథకాన్ని పెద్ద ఎత్తున అమలు చేయాలని పథకం రూపొందించారు.

ఈ నీటిని కర్ణాటకలోని చిక్కమగలూరు, చిత్రదుర్గ, తుమకూరు, దవనగెర జిల్లాలకు విస్తారంగా సాగు నీరు, తాగునీరు అందించాలన్నదే ఈ ప్రాజెక్టు ఉద్దేశ్యం.

కాగునీటితోపాటు చెరువులకు కూడా నీరు ఇవ్వాలని రూపొందించారు. ఆ నాలుగు జిల్లాల్లో 5,57,258 ఎకరాలకు సాగునీరు అందించాలన్నది అప్పర్‌భద్ర పథకం లక్ష్యం. ఈ పథకం ప్రతిపాదనలను కర్ణాటక ప్రభుత్వం కేంద్ర జల వనరుల శాఖ (సిడబ్ల్యూసి)కి పంపింది. ఇందుకు కేంద్ర జల వనరుల శాఖ టెక్నికల్ అడ్వైజరీ కమిటీ 2020 డిసెంబర్ 24వ తేదిన అనుమతి ఇచ్చింది. కర్ణాటకలో జరగనున్న ఎన్నికలు దృష్టిలో ఉంచుకుని కర్ణాటకలో ఉన్న బిజెపి ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం హడావుడిగా అనుమతులు ఇచ్చిందని రాజకీయ పార్టీలు ఆరోపిస్తున్నాయి. అనుమతులు కూడా గుట్టు చప్పుడు కాకుండా జరిగిపోవడం, ఆందోళన కలిగించే విషయం.

భద్ర నదిపై అప్పర్ భద్ర ఎత్తిపోతల పథకం పూరిస్థాయిలో చేపట్టేందుకు 16,125కోట్ల రూపాయలతో కర్ణాటక ప్రభుత్వం పంపిన ప్రతిపాదనను కూడా కేంద్ర జలవనరుల శాఖ ఆమోదించింది. 2021 సంవత్సరం మార్చి 25వ తేదిన కేంద్ర జలవనరుల శాఖ పరిధిలోని పెట్టుబడుల కమిటీ ఈ మేరకు అనుమతి ఇచ్చినట్లు తెలియవచ్చింది. ఇందులో భాగంగా 16,120 కోట్ల రూపాయల్లో 3,625 కోట్ల రూపాయలు కర్ణా ≫2



ఘటనా స్థలంలో మృతుల కుంటుంబీకుల రోదన

# ఆయిల్ ఫ్యాక్టరీలో ఘోర ప్రమాదం

## ఏడుగురు కార్మికులు మృతి..పలువురికి గాయాలు..

### ఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ, కలెక్టర్, ఎమ్మెల్యే చినరాజప్ప, హౌసింగ్ ఛైర్మన్ దొరబాబు

### మృతుల కుటుంబాలకు రూ.3.50 కోట్ల పరిహారం

**పెద్దాపురం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం జి.రాగంపేట ఆయిల్ ఫ్యాక్టరీలో గురువారం ఉదయం జరిగిన ఘోర ప్రమాదంలో ఏడుగురు కార్మికులు అక్కడికక్కడే మృతి చెందారు. జి.రాగంపేటలోని అంబటి సుబ్బన్నకు చెందిన ఆయిల్ ఫ్యాక్టరీలో ఆయిల్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తుండగా కార్మికులు జారిపడిపోయారు. ఘటనలో ఏడుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోగా, గాయాలపాలైన మరి కొంత మంది కార్మికులను ఆస్పత్రికి తరలించారు. ≫2



ఎస్సీ గురుకుల విద్యార్థులతో ముచ్చటిస్తున్న మంత్రి మేరుగు నాగార్జున

# జెఇఇ తొలివిడతలో ఎస్సీగురుకుల విద్యార్థుల ప్రతిభ

## మంత్రి మేరుగు నాగార్జున

**సచివాలయం, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** జేఈఈ తొలివిడత పరీక్షల్లో ఎస్సీ గురుకులాలకు చెందిన విద్యార్థులు కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అద్భుతమైన ఫలితాలను సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఈ పరీక్షలు రాసిన 189 మంది విద్యార్థుల్లో 151 మంది జేఈఈ పరీక్షకు అర్హత సాధించడంతో పాటుగా 93 మంది విద్యార్థులు ప్రస్తుతం సాధించిన ఫలితాలతోనే ఎన్ఐటీలలో సీట్లు పొందే అవకాశాన్ని దక్కించుకున్నారని వివరించారు. అన్ని సబ్జెక్టుల్లో ≫2

# నేడు సిబిఐ కోర్టుకు నిందితులు

## వివేకా హత్యకేసులో కీలక పరిణామం

**కడప క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో సిబిఐ విచారణలో దూకుడు పెంచింది. ఇప్పటికే పలు దఫాలుగా అనుమానం ఉన్న చాలా మందిని విచారించిన సిబిఐ ప్రస్తుతం కేసును పూర్తి చేసేందుకు తమ విచారణను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా శుక్రవారం హైదరాబాదు సీబీఐ ప్రత్యేక కోర్టుకు ఈ కేసులో ఉన్న ఐదుగురు నిందితులు హాజరు కావాలని ఆదేశించింది. ఇప్పటికే జైలులో ఉన్న యాదాటి సునీల్‌కుమార్, గజ్జల ఉమాశంకర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డిలకు ప్రొడక్షన్ వారెంట్‌ను జారీ చేసింది. జైలు అధికారులు వీరు ముగ్గురిని హైదరాబాదు ప్రత్యేక కోర్టులో హాజరు పరిచేందుకు ఏఆర్ పోలీసుల ప్రత్యేక బలగాలకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఇప్పటికే బెయిల్‌పై ఉన్న వివేకా అత్యంత సన్నిహితుడు ఎర్రగంగిరెడ్డితో పాటు నిందితుడిగా ఉండి అప్రూవర్‌గా మారిన వివేకా మాజీ కారు డ్రైవర్ దస్తగిరిలకు సమన్లు జారీ చేసింది. ఎర్రగంగిరెడ్డి కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో గత శనివారం సీబీఐ అధికారులను కలిసి సమన్లు తీసుకోగా ఆదివారం దస్తగిరి సీబీఐ నుంచి సమన్లు తీసుకున్నారు. ≫2



# అమరావతే రాజధాని

## కేంద్రమే స్పష్టం చేసింది: చంద్రబాబు

**మంగళగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** కేంద్రం శివరామకృష్ణ కమిటీ నివేదికను రాష్ట్రానికి పంపామని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపికచేసిందని కేంద్రం సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో స్పష్టంచేసిందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించామని కేంద్రం ప్రకటించిందని కానీ ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం తమను సంప్రదించకుండానే మూడు రాజధానులు చట్టం తెచ్చిందని కేంద్రం అఫిడవిట్‌లో స్పష్టంగా తెలిపిందన్నారు. వైఎస్సార్సీ ఎంపి విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్రం ఈ విషయాన్ని చెప్పిందని చంద్రబాబు గుర్తుచేశారు. మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఆ పార్టీనేతల తీరుచూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. రాష్ట్రానికి రెండు కళ్లలాంటి అమరావతి, పోలవరం దెబ్బతీశారని మండిపడ్డారు. అధికారంలోనికి రాకుమందు తాడేపల్లిలో ఇల్లు కట్టుకొని జగన్ ఏం చెప్పారు.అమరావతి రాజధానిగా ఉంటుందని అమరావతిని తెలుగుదేశం పార్టీ కంటే మిన్నగా అభివృద్ధి చేసి తీరుతామని చెప్పారా లేదా అని నిలదీశారు. రాజధానిపై చట్టం చేయడానికి వీల్లేదని హైకోర్టు కూడా స్పష్టంచేసిందని, ఏపి.పునర్విభజన చట్టం అందులో రాజధానిని ఏ విధంగా చేయాలో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. విభజన చట్టం సెక్షన్‌లో 5లో ≫2



గురువారం గురుగ్రామ్‌లో జరిగిన 'కుటుంబసాధికారత' కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# అమరావతే రాజధాని

రాజధానిపై స్పష్టంగా ఉన్నా.మూడు రాజధానులపై శాసనసభలో బిల్ పాస్ చేశారని కౌన్సిల్‌లో నానా యాగీ చేశారని దుర్వ్యవహారాని మండిపడ్డారు.మూడు రాజధానుల బిల్లును కౌన్సిల్ సెలెక్ట్ కమిటీకి పంపిస్తే...వైసీపీ ప్రభుత్వం కౌన్సిల్ రద్దుకు సైతం తీర్మానం చేశారని ఆ తర్వాత కౌన్సిల్ రద్దు తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారని ఎద్దేవ చేశారు.రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని అమరావతి రాజధానిపై 11,395కోట్లు ఖర్చుపెడితే జగన్ ప్రభుత్వం అమరావతిపై విషం జిమ్మిందని ఆగ్రహం వ్యక్తంచేశారు.రాజధాని రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తే ఎన్ని ఇబ్బందులు పెట్టాలోఅన్ని ఇబ్బందులు పెట్టారన్నారు.లేని అధికారాన్ని ఆపాదించుకొని జగన్ రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని చంద్రబాబు నాయుడు విమర్శించారు.ఒక సైకో వల్ల రాష్ట్రం నాశనం కావడానికి వీల్లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన జగన్‌పై చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అమరావతిపై వైకాపా చేసిన ఆరోపణలు అన్ని అసత్యాలని తేలిపోయిందన్నారు.అమరావతి నిర్మాణం ముందుకు సాగితేనే పన్నుల రూపేణా రాష్ట్రమంతటికి ఆదాయం వచ్చి ఉండేదనిపేర్కొన్నారు. జగన్‌రెడ్డి మభ్యపెట్టడంలోదిట్టని, దోచుకోవడంలో అనకొండ అని ధ్వజమెత్తారు. ఇప్పటికే రూ.45వేల కోట్లు కాజేసి గంజాయి రాజధానిగా విశాఖను మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలవరాన్ని నిర్వీర్యం చేసి గోదావరిలో ముంచేశారని దుయ్యబట్టారు.రుషికొండకు కూడా బోడిగుండు కొట్టించిన ఘనుడు జగన్ అని విమర్శించారు.

# నేడు సిబిఐ కోర్టుకు నిందితులు

వీరిరువురు శనివారం రాత్రి బయలు దేరి హైదరాబాదులోని సిబిఐ కోర్టులో శుక్రవారం 10.30 గంటలకు హాజరు కావాలని ఆదేశించడంతో ఆ దిశగా కోర్టు ముందుకు వెళ్లేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వివేకా హత్య కేసు జరిగి ఇప్పటికి దాదాపు 3 సంవత్సరాలు కావస్తున్నా అనేక కారణాల వల్ల ఈ కేసులో విచారణ పూర్తి కాకపోవడంతో వివేకా కుమార్తె సునీతారెడ్డి కేసును ఏపీలో కాకుండా తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు కేసును హైదరాబాదులోని సీబీఐ ప్రత్యేక కోర్టుకు బదిలీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కడప ఎంపీ అవినాష్‌రెడ్డిని గత నెల 20వ తేదీన సీబీఐ అధికారులు హైదరాబాదులోని కోఠి సీబీఐ కార్యాలయంలో విచారణ చేపట్టారు. కాల్ డేటా ఆధారంగా అవినాష్ ఇచ్చిన సమాచారం మేరకు సీబీఐ ఏపీ సీఎం జగన్ వ్యక్తిగత సహాయకుడు ఓఎస్‌డీ కృష్ణమోహన్‌తో పాటు ఆయన సతీమణి వైఎస్.భారతి సహాయకుడు నవీన్‌కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు వారిరువురిని కడప కేంద్ర కారాగారంలోని అతిథి గృహంలో గత వారంలో సిబిఐ అధికారులు రాంసింగ్ నేతృత్వంలో అధికారులు సుదీర్ఘంగా ఆరున్నర గంటల పాటు విచారించారు. వారి వద్ద నుంచి సమాచారం సేకరించి రికార్డు చేశారు.

# ఘోర ప్రమాదం

మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని సమాచారం.ఈ ఆయిల్ ఫ్యాక్టరీని నూతనంగా నిర్మిస్తున్నారని తెలిపారు.మృతి చెందిన వారిలో ఇద్దరికి పెద్దాపురం మండలం పులిమేరు,మరో ఐదుగురికి పాడేరుకు చెందిన వారిగా గుర్తించారు.ఈ ప్రమాదం జరిగిన సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని,పరిశీలించారు.ఘటనా స్థలంలో అందిన సమాచారం ప్రకారం ఆయిల్ ట్యాంక్‌ను శుభ్రం చేయడానికి ఓ కార్మికుడు వెళ్లాడు.అతడు ప్రమాదవశాత్తూ లోపలికి పడిపోవడంతో మరి కొందరు కార్మికులు అతడిని రక్షించే ప్రయత్నంలో వారు కూడా లోపలికి పడిపోయినట్లు తెలిపారు.ఈ ఘటనకు సంబంధించి కారణాలు పూర్తిగా తెలియాల్సిఉంది.ఘటనా స్థలాన్ని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎస్పీ ఎం.రవీంద్రనాథ్‌బాబు,పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్,పెద్దాపురం వైఎస్సార్సీపీ అసెంబ్లీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు,జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మల రామస్వామి( బాబు),బీజేపీ,వామపక్షాలు,వివిధ పార్టీల నాయకులు కార్మిక సంఘాల నాయకులు అధికారులు పరిశీలించారు.మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలంటూ పలువురు పార్టీల నాయకులు పరిశ్రమ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.ఐటీఐల నూతనంగా నిర్మించిన అంబటి ఆయిల్ పరిశ్రమలో పని చేయడానికి ఈనెల 2న పాడేరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన విచ్చంగి నరసింహారావు (38),విచ్చంగి కృష్ణారావు (35),విచ్చంగి సాగర్ (20),అలాగే పాడేరు ప్రాంతం సంపాపుట్ గ్రామానికి చెందిన కుర్ర రామారావు ( 35),ఉండేదప్పట్ల గ్రామానికి చెందిన కొరతాడ బంజిబాబులు వచ్చారు.అలాగే పెద్దాపురం మండలం పులిమేరుకు చెందిన కట్టమూరి జగదీష్,ఫుల్లమిల్లి దుర్గాప్రసాద్ కార్మికులుగా పనిచేస్తున్నారు.ఘటనా స్థలంలో మృతుల కుటుంబాల రోదన హృదయ విదారంగా మారింది.24 ఎత్తున ఉన్న ఏడు ట్యాంక్‌లకు సంబంధించి 5వ నంబరు ఎడిబుల్ ఆయిల్ ట్యాంక్‌ను శుభ్రం చేస్తుండగా ఈ ఘటన జరిగిందని తెలిపారు.24 అడుగుల ఎత్తుగల ట్యాంక్‌లో ఊపిరాడక మృతి చెందారని తెలిపారు.ఒకరి వెనకాల మరొకరు దిగి మృతి చెందారన్నారు.ఆ ఇనుప ఆయిల్ ట్యాంక్ క్రింది భాగాన వెల్డింగ్ కట్టర్‌తో కట్ చేసి నూనె జిడ్డులో పడి ఉన్న మృతదేహాలను బయటకు తీసారు.క్షతగాత్రుల్లో ఆ ప్రాంతమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. జిల్లా కలెక్టర్ కృతికాశుక్లా ఘటనపై దర్యాప్తునకు ఆదేశించారు. ఆ దుర్ఘటన చాలా విచారకరమని, పరిశ్రమను తక్షణమే మూసివేయాలని ఆదేశించారు.నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో మాట్లాడి మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు చొప్పున ప్రభుత్వ సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫ్యాక్టరీ నుండి ఒక్కొక్క మృతుని కుటుంబానికి మరో రూ.25 లక్షలు అందించేందుకు నిర్ణయించి ప్రకటన చేసారు.దీంతో ప్రతీ బాధిత కుటుంబానికి రూ.50 లక్షల రూపాయలు అందించడంతో పాటు, బాధిత కుటుంబాల్లోని ఒక్కొక్కరికి పరిశ్రమలో ఉద్యోగం, ప్రభుత్వం నుండి జగనన్న ఇళ్లు అందిస్తామని ప్రకటించారు. దీంతో సాయంత్రం ఏడుగురు మృత దేహాలను కాకినాడ జనరల్ ఆస్పత్రికి పోస్ట్‌మార్టంనకు తరలించారు.కాగా పరిశ్రమ నిర్వహణకు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులున్నాయే విషయంలో ధర్యాప్తు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.అంతవరకు పరిశ్రమను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.అయితే మృతుల్లో విచ్చంగి సాగర్ అవివాహితుడు కాగా,కుర్ర రామారావుకు ఎనిమిది మంది పిల్లలున్నట్లు బంధువులు రోధిస్తూ తెలిపారు.మృతుని బార్య ఏడవ నెల గర్భవతి కావడంతో మరింత విచార వాతావరణం నెలకొంది.

# ఏరీ నెహ్రూలు!

రాజ్యసభలో విపక్షాలు ఇదే విధంగా అనుసరించడంతో ప్రధానిమోడీ కాంగ్రెస్ శైలిపై తీవ్రస్థాయిలో విమర్శలుచేసారు. కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి ఆటంకాలు కలిగిస్తోందని, చిన్నదేశాలు ఓవైపు అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే భారత్ ఆరుదశాబ్దాలకాలం నష్టపోయిందని ఆయన పేర్కొన్నారు. సమస్యలకు శాశ్వతపరిష్కారం ఎప్పుడూ కాంగ్రెస్ చూపించలేదని అదే మా హయాంలో శాశ్వత పరిష్కారాలవైపు ముందుకు అడుగులువేస్తున్నట్లు ప్రధాని వివరించారు. కాంగ్రెస పార్టీ నిరంతరం కుట్రలతోనే కొనసాగిందని అందువల్లనే ఓటర్లు తిరస్కరించారని మోడీ పేర్కొన్నారు. కాంగ్రెస్‌తోపాటు విపక్షాలుకూడా ప్రధాని పైనే విమర్శలు ఎక్కుపెట్టాయి. గౌతమ్ ఆదాని అభివృద్ధికి, అధానిగ్రూపు కంపెనీలవృద్ధికి మోడీతో పాటు ఆయన ప్రభుత్వం కూడా ప్రోత్సాహం ఇచ్చిందని, లోక్‌సభ, రాజ్యసభల్లో తాము ప్రస్తావించిన అంశాలకు ప్రధానినుంచి జవాబు రాలేదని పేర్కొన్నారు. ప్రధానిమోడీపైనా, ఆదానిపైనా తాను చేసిన ప్రసంగంలోని భాగాలను ఎందుకు తొలగించారని రాహుల్‌ప్రశ్నించారు. అలాగే కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్‌ఖర్గే కూడా ఇదే విధమైన ఫిర్యాదులుచేసారు.



మీడియాతో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

# ఎస్ఎస్ఎల్వీ డి2 నేడే ప్రయోగం

ఒక్క సెకన్ల వ్యవధిలో భూమికి 450 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెడుతుందన్నారు. ఈ ఉపగ్రహాలు ఒకే కక్ష్యలో అంతరిక్షంలో చేరి తమ సేవలు అందించనున్నాయి. వీటిలో భారత శాస్త్రవేత్తలు రూపొందించిన 156.3 కిలోల బరువు ఉన్న ఇఒఎస్ 07 ఉపగ్రహం ముఖ్యమైనది. భూ పరిశీలన కోసం ఇస్రో ఈ ఉపగ్రహాన్ని రూపొందించింది. యుఎస్‌ఎకు చెందిన అంటారిస్ సాఫ్ట్‌వేర్ వారు రూపొందించిన 10.2 కిలోల బరువైన జానస్-1 ఉపగ్రహం సాంకేతిక పరిశోధనలకు ఉపయోగపడుతుంది. స్పేస్ కిడ్జ్ ఇండియా సహాయంతో దేశంలోని 750 మంది విద్యార్థినులు రూపొందించిన సమాచార ఉపగ్రహం 8.8 కిలోల బరువు ఉన్న ఆజాదీ-2 శాట్ కూడా ఇందులో ఉంది. ఈ మూడు ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చనున్న ఎస్ఎస్ఎల్వీ డి-2 రాకెట్ ఈ సారి సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించారు. ఇస్రో ఛైర్మన్ కూడా ఉపగ్రహం గురించి మాట్లాడుతూ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో తయారైనట్లు చెప్పారు. మూడు ఘన ఇంధన సాలిడ్ మోటార్లతో నిర్మించిన ఈ రాకెట్ శీర్ష భాగంలో ఉపగ్రహాలను అమర్చే విటిఎం పరికరంలో మాత్రమే 50 కిలోల ద్రవ ఇంధనాన్ని కౌంట్‌డౌన్ సమయంలో నింపనున్నారు. ఈ కారణంగా కేవలం ఆరున్నర గంటల కౌంట్‌డౌన్ సమయాన్ని తీసుకుంటున్నారు. 2022 ఆగస్టు 7న జరిగిన ఎస్ఎస్ఎల్వీ డి1 రాకెట్ ప్రయోగ సమయంలో ఏడు గంటల కౌంట్ డౌన్ సమయాన్ని తీసుకుంటే ఈ సారి దాన్ని మరింత కుదించారు. అప్పుడు కూడా ఆ రాకెట్‌ను ఉదయం 9.18 గంటలకే షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి జరపగా, ఈసారికూడా అదే సమయానికి అదే లాంచ్ ప్యాడ్ నుంచి ప్రయోగిస్తున్నారు. ఇదిలావుంటే రాకెట్ ప్రయోగానికి ముందు ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యుఎస్‌ఎ శాస్త్రవేత్తలు, వందలాది మంది బుల్లి శాస్త్రవేత్తలు కూడా షార్‌లో సందడి చేస్తున్నారు. రాకెట్ ప్రయోగాన్ని వీక్షకుల గ్యాలరీ నుంచి తిలకించేందుకు ఇస్రో అవకాశం కల్పించింది. శ్రీహరికోటలో జరిగేవరుస ఆత్మహత్యల సంఘటనల తర్వాత జరుగుతున్న రాకెట్ ప్రయోగమిది. సిఐఎస్ఎఫ్ దళాలు ఆ దురదృష్టకర సంఘటనలను మరిచిపోని పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కమాండెంట్ రేణునభిపార్ ఆధ్వర్యంలో షార్‌లో సిఐఎస్ఎఫ్ దళాలు కూంబింగ్ నిర్వహించాయి. తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం కూడా అప్రమత్తమైంది. ఇస్రో ఛైర్మన్ మూడురోజులు ముందుగానే షార్ కేంద్రానికి చేరుకున్నారు. డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఆధ్వర్యంలో ఇప్పటికే ఎంఆర్ఆర్ సమావేశాలు పూర్తి చేసి ప్రయోగానికి సిద్ధం చేశారు. శుక్రవారం తెల్లవారుజామున 2.18 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించనున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే భారత 6వ ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక విజయవంతంగా అంతరిక్ష కక్ష్యను చేరితే అది సరికొత్త చరిత్రకు శ్రీకారం చుట్టినట్లవుతుంది. దీని విజయంపై అటు శాస్త్రవేత్తలతో పాటు ఇటు దేశ ప్రజలు కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# చైర్మన్ సీటులో పరుగుల రాణి

అభినందన సందేశాలు వెల్లువెత్తాయి. గర్వంగా ఉంది ఉష. నువ్వు మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నాం. మరోసారి చరిత్ర సృష్టించు. నువ్వు మహిళలందరికీ స్ఫూర్తి అంటూ పోస్టులు పెడుతున్నారు. రాజ్యసభ ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ లేని సమయంలో వైస్ ఛైర్‌పర్సన్స్ కమిటీలోని సభ్యులు ఎవరో ఒకరు సభా అధ్యక్ష బాధ్యతలు చూస్తారు. గతేడాది రాజ్యసభకు నామినేట్ అయిన పిటి ఉష. ఈ కమిటీలో సభ్యురాలిగా ఉన్నారు. పయ్యోలి ఎక్స్‌ప్రెస్‌గా పేరొందిన ఆమె, ఆసియా గేమ్స్‌లో పలుమార్లు స్వర్ణ పతకం సాధించారు. 1984 లాస్‌ఏంజెల్స్ ఒలింపిక్స్‌లో 400 మీటర్ల హర్డిల్స్ ఫైనల్‌లో నాలుగో స్థానంలో నిలిచారు. భారత ఒలింపిక్ సంఘం తొలి మహిళా ప్రెసిడెంట్‌గా ఎన్నికై చరిత్ర సృష్టించారు.

# విద్యార్థుల ప్రతిభ

ఓవరాల్‌గా చిన్నటేకూరు శిక్షణా కేంద్రానికి చెందిన వరదా పవన్ కుమార్ 96.61, మల్లెపోగు అవన్ కుమార్ 95.49, రవణ కిరణ్‌కుమార్ 95.39 పర్సంటైల్ సాధించగా ఈడ్పుగల్లుకు చెందిన మనోజ్ఞ 95.60, అడవి తక్కెళ్లపాడుకు చెందిన అజయ్ భార్గవ్ 93.63 పర్సంటైల్ సాధించి ఎస్సీ గురుకులాల్లో టాపర్స్‌గా నిలిచారని వివరించారు. గతంలో జెఇఇ పరీక్షల్లో సాధించిన ఫలితాల కంటే ఈసారి ఫలితాలు మెరుగ్గా వచ్చాయని తెలిపారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు

స్థానంతో పాటు హైదరాబాద్ స్థానిక సంస్థల స్థానంలో ఇసి ఎన్నికలు నిర్వహించనుంది.ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 16న విడుదలవుతుంది. నామినేషన్లకు చివరి తేది ఫిబ్రవరి 24గా ఉంది. నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేది ఫిబ్రవరి27గా ఉంది. ఎన్నికల పోలింగ్ మార్చి 13వ తేదిన జరుగుతాయి.

## వారం - వర్జ్యం

**10-2-2023 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, మాఘ మాసం, కృష్ణ పక్షం, కారి ధనిష్ఠ

పంచమి తె.05-49; హస్త రా.09-41

శే.వర్జ్యం ఉ.06-58

తిరిగి వర్జ్యం తె.05-54 ల

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

# 'అప్పర్ భద్ర'పై హాహాకారం

టక రాష్ట్రం భరించే విధంగా మిగతా 12,500 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం భరించే విధంగా అనుమతులు ఇచ్చినట్లు తెలియవచ్చింది. కేంద్రం తన వాటా కింద ఇవ్వాల్సిన 12,500 కోట్ల రూపాయల్లో 5,300 కోట్లరూపాయలు ఇటీవల కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో కేటాయించడం తెలిసిందే. ఈ బడ్జెట్‌లో నిధులు కేటాయించడం ద్వారా అప్పర్ భద్ర గురించి ఆసక్తికర విషాలు బహిర్గతం అయ్యాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి ఏపి ప్రభుత్వం పలు సందర్భాలలో అప్పర్‌భద్ర నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ రావడం, సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ కేసు విచారణ నడుస్తున్న నేపథ్యంలో అప్పర్‌భద్రకు కేంద్రం అనుమతులు, నిధులు ఇవ్వడంతో రాయలసీమ ప్రాంతం భగ్గుమంటోంది. దీంతో రాబోయే కాలంలో తుంగభద్ర, కృష్ణ పరివాహక ప్రాంతంలో దిగువ భాగంలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టుల పరిస్థితి ఆందోళన కరంగా తయారైంది. బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ఇచ్చిన నీటిపై కాకి లెక్కలు పరిగణలోకి తీసుకుని కర్ణాటక ప్రతిపాదనలు పంపిందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నీటి లెక్కలను నీటి పారుదల నిపుణులు, తప్పు బడుతున్నారు. కర్ణాటకలోని తుంగ, భద్ర నదుల ఆనకట్టలను ఆధునీకరించడం ద్వారా ఆదా అయ్యే నీరు, విజయనగర్ ఛానల్స్ నుంచి మిగులు నీరు పరిగణలోకి తీసుకోవాలని, ప్రతిపాదనలో చూపినట్లు తెలిసింది. అదే విధంగా అప్పర్‌భద్రకు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ కేటాయించిన 10 టీఎంసీల నీరు, బచావత్ ట్రిబ్యూనల్ కేటాయించిన 6టీఎంసీల నీటితోపాటు గోదావరి నదిపై పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా ఆదా అయ్యే నీటిలో 2.4 టీఎంసీల నీరు అప్పర్‌తుంగకు వస్తాయని తదితర నీటి లెక్కలను కలిపి 29.9 టీఎంసీలతో అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణంకు కర్ణాటక ప్రభుత్వం ప్రతిపాదనలు పంపగా కేంద్ర జలవనరుల శాఖ ఆమోద ముద్ర వేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టుకు నీటి వివాదం, సుప్రీం కోర్టులో వ్యాజ్యం నడుస్తుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు అభ్యంతరాలను తోసిపారేసి అప్పర్‌భద్రపై కేంద్రం ముందుకు అడుగులు వేయడాన్ని నీటి పారుదల నిపుణులు తప్పు బడుతున్నారు. ఈ విషయంలో ప్రస్తుతం ఆంధ్ర, తెలంగాణ ప్రభుత్వాలు గట్టిగా చర్యలు తీసుకోకపోతే రాబోయే కాలంలో రాయలసీమ ప్రాజెక్టులతో పాటు కృష్ణ, తుంగభద్ర పరివాహక ప్రాజెక్టులకు ప్రమాదం వచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో బచావత్ ట్రిబ్యూనల్ ప్రకారం కృష్ణ, తుంగభద్ర నదుల పరివాహక ప్రాంతంలో 75శాతం నీటి లభ్యత ఆధారంగా 2060టీఎంసీల నీరు నికర జలాలుగా గుర్తించారు. ఆ నికర జలాలను ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలకు దామాషా ప్రకారం బచావత్ ట్రిబ్యూనల్ పంచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు 800 టీఎంసీలు, కర్ణాటకకు 700 టీఎంసీలు, మహారాష్ట్రకు 560 టీఎంసీల నీటిని కేటాయించింది. ఇందులో తుంగభద్ర నది పరివాహక ప్రాంతంలో 75 శాతం నీటి లభ్యత ఆధారంగా 295 టీఎంసీల నీటిని కర్ణాటకకు 126 టీఎంసీలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించింది. 295 టీఎంసీలకు మించి కర్ణాటక నీటిని వాడుకోవడానికి వీల్లేదు. ఇందులో భాగంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 126 నికర జలాల్లో హెచ్‌ఎల్‌సికి 32.5, ఎల్‌ఎల్‌సికి 29.5, కెసి కెనాల్‌కు 39.9, రాజోలుబండ డైవర్షన్ స్కీంకు 15.9, మరో ప్రాజెక్టు 49 టీఎంసీలు, మైనర్ ఇరిగేషన్‌కు 6.45 టీఎంసీల నికర జలాలను కేటాయించారు. తుంగభద్ర జలాశయంకుపై భాగంలో వర్షాలు రాని సంవత్సరాల్లోనూ, తుంగభద్ర జలాశయం పూడిక ఎక్కువగా ఉండటం వల్ల కేటాయించిన నికర జలాలే అందని పరిస్థితి పలు సందర్భాల్లో ఉంది. ఈ నేపథ్యంలో తుంగ, భద్ర నదుల నుంచి ఎగువ ప్రాంతంలో నికర జలాలను కర్ణాటక వాడుకోవడానికి అవకాశాలు లేవని నికర జలాలే అదనంగా లేవని నీటి పారుదల నిపుణులు చెబుతూ వస్తున్నారు. అయితే 2013 ప్రాంతంలో ఏర్పడిన బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ప్రకారం నికర జలాలు కాకుండా 65 శాతం పునరుత్పత్తి ద్వారా ఆదాయయ్యే నీటి ఆధారంగా నీటి లెక్కలను తేల్చి కర్ణాటకలోని అప్పర్‌తుంగకు 12 టీఎంసీలు, అప్పర్‌భద్రకు 10 టీఎంసీల నీరు సింగటూరుకు ఎత్తిపోతల పథకానికి 18 టీఎంసీలను కలిపి 40 టీఎంసీల నీటిని కేటాయించినట్లు తెలియవచ్చింది. ఈ విధంగా బ్రిజేష్‌కుమార్ ఇచ్చిన ట్రిబ్యూనల్ తీర్పుపై అప్పట్లో మిగుల జలాల ఆధారంగా ట్రిబ్యూనల్ తీర్పు ఇవ్వడాన్ని అప్పట్లో ఏపి ప్రభుత్వం సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటీషన్‌ను దాఖలు చేసింది. బచావత్ ట్రిబ్యూనల్‌కు విరుద్ధంగా బ్రిజేష్ ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పుపై 2014, 15 ప్రాంతంలో సుప్రీం కోర్టులో ఏపి ప్రభుత్వం కేసు వేసింది. ఈ కేసుపై ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రస్తావించకుండా తాజాగా అప్పర్ తుంగప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడం, నిధులు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. సుప్రీం కోర్టులో ఒకవైపు కేసు విచారణ నడుస్తుండగా మరోవైపు అప్పర్ తుంగకు నిధుల కేటాయించడం, అనుమతులు ఇవ్వడాన్ని నీటిపారుదల నిపుణులు, రాజకీయ ప్రముఖులు ప్రశ్నిస్తున్నారు. ప్రస్తుతం లోక్ సభలో ఈ విషయంపై ఆంధ్ర, తెలంగాణ లోక సభ, రాజ్య సభ సభ్యులు గట్టిగా ప్రశ్నించి కేంద్ర నిర్ణయాన్ని అడ్డుకుంటారని ఆశిద్దాం.

## వార్తాఫలం

**మేషం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ఆకస్మిక ధన లాభం.

**వృషభం:** కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** స్త్రీలకు శుభ యోగం. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చర్చలు ఫలిస్తాయి.

**సింహం:** ఉత్సాహంగా గడుస్తుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**కన్య:** విద్యార్థులకు శుభ యోగం. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి.

**తుల:** కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు వాయిదా.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**ధనుస్సు:** శుభ కార్యాలకు హాజరవుతారు. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష.

**మకరం:** అదనపు బాధ్యతలు ఉంటాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కుంభం:** చిరు వ్యాపారులకు సామాన్యం. ఉద్యోగ ప్రయత్నం ఫలించే సూచన.

**మీనం:** స్థిరాస్తులు కొనుగోలు. కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ప్రయాణ సూచన.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:09/02/23

DAY - SINGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 427659
2nd Prize Rs.7000/- 14458
3rd Prize Rs.3500/-
05551 11129 28115 33328 60615
75251 75521 88103 89357 98538
4th Prize Rs.200/-
0554 0627 1011 1538 2500 4911 5986
7376 8801 8823
5th Prize Rs.100/-
1589 2308 2708 2935 3747 6329 7926
7961 7967 8148
6th Prize Rs.50/-
0326 2190 3674 5230 6773 8003 9010
0446 2341 3681 5288 6795 8182 9025
0677 2526 3736 5384 7029 8207 9110
0830 2586 4095 5402 7034 8300 9292
0888 2596 4107 5524 7038 8511 9378
0994 2727 4271 5565 7092 8513 9494
1005 2737 4625 5897 7209 8523 9580
1156 2756 4918 6059 7211 8537 9628
1190 3065 5000 6118 7247 8643 9699
1318 3256 5001 6277 7334 8695 9914
1800 3335 5032 6279 7357 8702
1822 3452 5111 6284 7493 8890
1838 3478 5136 6381 7620 8895
1857 3502 5152 6505 7626 8976
2148 3531 5222 6743 7907 9004

DAY - KUIL SERIES Dr No:173
1st Prize Rs.100000/- 735890
2nd Prize Rs.7000/- 81214
3rd Prize Rs.3500/-
13738 15575 19296 44701 49582
51342 58491 73871 73992 83123
4th Prize Rs.200/-
0977 2035 2199 3540 3803 4380 4434
5415 8475 8624
5th Prize Rs.100/-
1766 3714 4174 4982 5823 6261 6728
8476 9577 9807
6th Prize Rs.50/-
0000 1043 2654 4333 5931 7397 9252
0030 1067 2729 4355 5947 7631 9341
0072 1087 2915 4440 5965 7676 9351
0217 1159 2927 4619 5997 7697 9371
0238 1162 3012 4652 6154 7721 9501
0281 1336 3107 4721 6422 7962 9562
0294 1337 3290 4787 6463 8347 9593
0302 1371 3310 4795 6579 8419 9806
0336 1443 3339 4904 6635 8432 9842
0771 1547 3366 5032 6640 8667 9856
0835 1617 3383 5048 6694 8836
0867 1948 3389 5057 6921 8971
0884 2210 3395 5218 7069 8997
0928 2262 3435 5654 7078 9167
1025 2481 4006 5811 7136 9214

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:09/02/23

DAY - ROSA SERIES Dr No:173
1st Prize Rs.100000/- 124185
2nd Prize Rs.7000/- 57117
3rd Prize Rs.3500/-
09238 24286 31797 39595 54029
55719 66580 71162 71195 97480
4th Prize Rs.200/-
2010 3878 4128 4162 4674 6644 6907
8718 9575 9731
5th Prize Rs.100/-
0170 0387 1033 1081 5137 5163 6199
7755 7860 8274
6th Prize Rs.50/-
0031 1388 2598 4246 6356 8014 9498
0211 1459 2680 4355 6457 8030 9530
0257 1575 2799 4406 6488 8033 9546
0277 1633 2938 4790 6494 8047 9657
0339 1694 3222 4876 6515 8174 9706
0369 1711 3259 4944 7349 8364 9759
0487 1885 3607 5141 7452 8497 9773
0532 1933 3656 5246 7463 8576 9788
0611 1942 3806 5310 7504 8845 9826
0829 2128 3829 5486 7536 8954 9936
0992 2157 3922 5530 7556 9296
0994 2203 3960 5596 7578 9340
1126 2250 4001 5800 7587 9363
1293 2341 4154 5956 7609 9372
1308 2469 4192 6215 7873 9477

DAY - DEAR SERIES Dr No:173
1st Prize Rs.100000/- 958447
2nd Prize Rs.7000/- 58343
3rd Prize Rs.3500/-
04256 19612 25839 35794 42909
45590 48101 79339 82681 99145
4th Prize Rs.200/-
2047 2785 3860 4017 7184 8290 9207
9291 9800 9940
5th Prize Rs.100/-
1935 2710 3560 4703 5600 5668 6104
6543 7655 8128
6th Prize Rs.50/-
0047 1432 3553 5584 6735 7602 8943
0163 1542 3618 5609 6824 7626 9158
0178 1678 3675 5733 6897 7895 9159
0294 1789 3755 5814 6992 8061 9302
0636 1808 4147 5817 7070 8064 9333
0876 1881 4227 5894 7087 8304 9399
0944 2062 4239 6015 7103 8402 9643
0966 2085 4621 6085 7120 8437 9681
1145 2112 4829 6092 7158 8468 9890
1163 2174 4880 6130 7192 8555 9977
1200 2192 5043 6345 7302 8695
1275 2341 5077 6357 7337 8921
1326 2526 5282 6535 7392 8927
1343 3063 5459 6698 7474 8934
1413 3227 5526 6729 7567 8942

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:09/02/23

DAY - THANGAM SERIES Dr No:173
1st Prize Rs.100000/- 241374
2nd Prize Rs.7000/- 85209
3rd Prize Rs.3500/-
11730 14731 24548 27691 33291
44330 53860 67412 79942 81738
4th Prize Rs.200/-
1752 1806 3147 3387 6857 7322 8207
8812 8910 9293
5th Prize Rs.100/-
0912 1078 3120 4155 5246 7165 8807
9377 9549 9779
6th Prize Rs.50/-
0025 1606 2811 3901 4752 6685 8855
0095 1736 2858 3946 4832 6707 9120
0147 1952 2978 4090 4885 6727 9130
0221 1975 3014 4161 4938 7064 9270
0286 1976 3100 4197 4998 7225 9294
0299 1997 3183 4249 5132 7296 9523
0362 2012 3185 4362 5284 7306 9622
0443 2113 3218 4364 5345 7522 9707
0775 2283 3424 4369 5421 7564 9827
0946 2584 3445 4374 5488 7858 9896
1087 2607 3515 4499 5652 8021
1107 2640 3518 4586 5990 8030
1146 2664 3672 4622 6180 8150
1217 2675 3850 4638 6194 8713
1546 2809 3884 4643 6646 8756

DAY - VAIRAM SERIES Dr No:32
1st Prize Rs.50000/- 354246
2nd Prize Rs.7000/- 79890
3rd Prize Rs.3500/-
08468 10745 10803 29314 35243
37020 44482 48687 66755 81684
4th Prize Rs.200/-
0496 0513 2238 5645 6227 6993 7710
7802 7854 9220
5th Prize Rs.100/-
3247 4031 4068 4742 4783 6945 8177
8330 8833 9592
6th Prize Rs.50/-
0041 1508 2875 3906 6276 7203 8862
0193 1630 3008 3979 6293 7243 8974
0272 1712 3056 3998 6377 7326 9062
0446 1814 3098 4000 6438 7365 9139
0465 1925 3122 4435 6471 7559 9303
0540 1928 3141 4620 6474 7633 9396
0585 2047 3339 4853 6608 7653 9812
0779 2073 3387 5005 6706 7669 9823
0931 2100 3412 5178 6759 8253 9888
1014 2107 3448 5305 6821 8294 9894
1052 2211 3545 5384 6824 8442
1053 2595 3623 5563 6940 8594
1111 2709 3671 5855 6942 8651
1170 2715 3723 6074 7019 8692
1218 2778 3792 6256 7152 8699

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:09/02/23

DAY - NALLANERAM SERIES Dr No:173
1st Prize Rs.50000/- 612120
2nd Prize Rs.7000/- 41663
3rd Prize Rs.3500/-
09699 15073 24786 38582 45487
53603 59691 66820 67476 99073
4th Prize Rs.200/-
0013 1349 3097 4013 4869 5033 5285
6507 8401 9538
5th Prize Rs.100/-
0123 0516 1265 2948 3025 4108 7096
9600 9733 9734
6th Prize Rs.50/-
0140 1759 3265 4891 6278 7505 9004
0210 1815 3287 4949 6354 7653 9090
0400 1819 3392 5069 6472 7659 9100
0528 2067 3425 5071 6508 7741 9203
0709 2096 3597 5258 6678 7813 9359
0775 2281 3857 5297 6723 8141 9490
0786 2338 3864 5309 6744 8185 9634
1194 2521 3896 5414 6818 8213 9646
1241 2565 4177 5851 6939 8331 9858
1326 2835 4194 5911 6957 8446 9936
1372 3051 4303 5918 6958 8572
1377 3084 4431 5932 7162 8658
1401 3135 4527 5948 7211 8714
1559 3205 4554 6200 7349 8911
1679 3232 4570 6239 7356 8994

DAY - MANI SERIES Dr No:32
1st Prize Rs.50000/- 249366
2nd Prize Rs.7000/- 14843
3rd Prize Rs.3500/-
01938 07122 11031 34195 38599
41238 53895 57067 59146 66393
4th Prize Rs.200/-
0127 0210 2431 3058 5656 6427 7600
8410 8526 9703
5th Prize Rs.100/-
1749 4453 5563 5720 6019 8585 8751
9294 9308 9938
6th Prize Rs.50/-
0059 0914 2527 3974 5157 7023 8501
0077 1054 2601 3987 5241 7070 8551
0108 1157 2749 4094 5653 7084 8664
0125 1205 2763 4433 5668 7139 8821
0190 1208 2803 4520 5729 7155 8855
0242 1389 2938 4527 5820 7311 9235
0249 1420 2971 4679 6210 7388 9243
0328 1484 3000 4725 6214 7416 9440
0401 1623 3063 4754 6288 7567 9442
0489 1632 3080 4775 6470 7788 9820
0524 1827 3204 4824 6481 7948
0584 1875 3212 4863 6486 8007
0632 2100 3500 4983 6705 8013
0651 2255 3578 5075 6813 8166
0754 2340 3811 5099 6919 8483

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:09/02/23

DAY - KUMARAN SERIES Dr No:173
1st Prize Rs.50000/- 822905
2nd Prize Rs.7000/- 35837
3rd Prize Rs.3500/-
08796 21545 23861 24900 32822
48912 56822 74710 80101 96039
4th Prize Rs.200/-
1704 2268 3437 4021 4536 5306 6607
7315 7601 9395
5th Prize Rs.100/-
0275 1396 1742 2262 6989 8060 8651
8749 8984 9986
6th Prize Rs.50/-
0032 1057 2424 4001 5634 7328 9030
0091 1392 2541 4032 5674 7603 9108
0211 1395 2705 4142 5798 7785 9164
0293 1421 2759 4366 5857 7831 9230
0399 1431 2821 4396 5938 8106 9312
0533 1493 2874 4487 5989 8151 9346
0540 1504 2885 4588 6066 8158 9643
0690 1549 2890 4920 6109 8431 9683
0695 1607 2892 4953 6580 8487 9732
0729 1799 3130 5008 6613 8491 9832
0735 1828 3313 5199 7030 8579
0868 2022 3551 5217 7063 8582
0984 2237 3578 5340 7147 8704
0992 2374 3600 5407 7213 8899
0997 2418 3893 5415 7326 8940

DAY - VISHNU SERIES Dr No:173
1st Prize Rs.50000/- 538946
2nd Prize Rs.7000/- 48364
3rd Prize Rs.3500/-
05645 32237 35416 35662 44644
50469 60867 82412 84701 89675
4th Prize Rs.200/-
0448 0826 1270 3341 3758 6493 6861
7417 8522 8805
5th Prize Rs.100/-
0285 0579 1890 2262 6010 6200 7444
8698 9144 9523
6th Prize Rs.50/-
0056 2560 3597 4646 5974 7469 9154
0136 2586 3661 4706 6134 7950 9160
0481 2603 3842 4806 6232 7981 9171
0556 2618 3911 4930 6242 8058 9187
0914 2636 3934 4939 6392 8071 9308
1042 2824 3967 4976 6500 8185 9329
1045 2859 4259 4995 6682 8414 9357
1072 3103 4325 5027 6790 8472 9595
1353 3278 4345 5148 6842 8496 9665
1478 3298 4373 5345 6899 8709 9915
1619 3315 4381 5473 6954 8790
1636 3469 4513 5562 6977 8920
1642 3553 4543 5587 7042 8944
1653 3569 4587 5715 7179 9078
2114 3572 4607 5931 7288 9142

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:09/02/23

SWARNALAXMI SERIES Dr No:173
1st Prize Rs.50000/- 728720
2nd Prize Rs.7000/- 63219
3rd Prize Rs.3500/-
17348 28211 39409 39933 41606
52327 63820 74633 85760 96465
4th Prize Rs.200/-
0071 5846 6217 6277 6501 6553 6699
7416 8593 9094
5th Prize Rs.100/-
0382 0642 2386 2410 4015 4497 4888
5098 8059 8423
6th Prize Rs.50/-
0048 1929 3036 4356 5852 7887 9131
0129 1942 3178 4511 5952 7984 9159
0245 1986 3202 4661 6138 8086 9444
0472 2110 3215 4789 6242 8115 9586
0582 2130 3265 4927 6418 8269 9587
0699 2291 3417 4953 6430 8293 9589
0999 2384 3443 5152 6584 8359 9613
1006 2443 3586 5206 6723 8408 9621
1157 2495 3642 5330 6740 8475 9691
1280 2499 3702 5352 6961 8582 9843
1356 2587 3863 5613 7058 8777
1534 2773 3912 5689 7080 8849
1630 2836 3922 5704 7295 8879
1687 2958 4076 5770 7343 8896
1704 3030 4243 5777 7654 9003

DAY - LION SERIES Dr No:32
1st Prize Rs.50000/- 638382
2nd Prize Rs.7000/- 73235
3rd Prize Rs.3500/-
16395 16908 27421 38809 49766
51512 62233 73451 84542 95213
4th Prize Rs.200/-
1769 2724 3321 5049 5920 6591 7634
9132 9420 9728
5th Prize Rs.100/-
0150 1748 2137 2244 4255 4894 5825
6390 6651 7862
6th Prize Rs.50/-
0015 1944 3111 4092 5376 6776 8446
0318 1985 3154 4166 5583 6845 8478
0479 2039 3174 4247 5656 7039 8573
0552 2056 3222 4327 5880 7055 8831
0598 2106 3279 4378 5886 7183 9059
0651 2128 3338 4390 5933 7241 9140
0804 2175 3460 4403 6097 7380 9197
0877 2204 3568 4463 6196 8023 9487
1007 2305 3570 4540 6304 8078 9886
1124 2483 3663 4561 6316 8138 9976
1138 2522 3835 4592 6377 8143
1418 2546 3836 4609 6378 8168
1767 2565 3857 4635 6467 8228
1794 2738 3928 4714 6552 8246
1795 3075 4056 5127 6678 8413

# మనం భక్తుల సేవకోసమే పని చేద్దాం!



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి

## గత యేడాది బంధువుల దర్శనాలకు ప్రాధాన్యం

## సామాన్యభక్తుల పాట్లు శివయ్యకే ఎరుక

## అధికారుల సమీక్షలో ఎంఎల్ఏ అసంతృప్తి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** 'మనం సేవకులం,భక్తులకు సుదర్శనంకోసమే పని చేద్దాం. చేయాలి, గత ఏడాది పోలీసులు, దేవస్థానం సిబ్బంది తమ బంధువుల దర్శనాలకు ఇచ్చిన ప్రాధాన్యత విధి నిర్వహణలో చూపలేదు. నేనేమో స్వామి గర్భగుడి వద్ద భక్తులకు సుదర్శనం కోసం కూర్చున్నాను. బంధువుల దర్శనాలకు ఏడాదంతా ఉపయోగించుకోండి శివరాత్రి పర్వదినాన ఒక్కరోజు స్వామి సేవలో తరించండి.గత ఏడాది ఎస్పి వచ్చి గేట్లు వేయకుంటే ఏం జరిగేదో ముక్కంటీశునికే ఎరుక. గత ఏడాది జరిగిన తప్పిదాలు ఈ ఏడాది జరగకుండా అధికారులు పని చేయండి. ఏ శాఖ ద్వారా తప్పిదం జరిగినా తాను ఉన్నతాధికారులకు మొహమాటం లేకుండా ఫిర్యాదు చేస్తామని శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల అధికారుల సమీక్షా సమావేశం స్పష్టం చేసారు.గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనా భవనానికి సమీపంలో త్రినేత్ర అతిథి గృహం సమావేశం హాలులో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశంను ఎంఎల్ఏ ఏర్పాటు చేసారు. గత ఏడాది జరిగిన సంఘటనలకు సంబంధించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి తీవ్ర మనోవేదనతో అధికారుల సమావేశంలో తన మనస్సులోని మాటను బయట పెట్టారు. గత ఏడాది తాను ఒకటిన్నర రోజు పాటు కనీసం భోజనం చేయకుండా పని చేసాను.

**ఆ ఒక్కరోజు సేవకులుగా పని చేయండి:**

సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు చేసిన,చేపట్టిన పనులకు సంబంధించి ఎంఎల్ఏ దృష్టికి తెచ్చారు. తరువాత ఆయన మాట్లాడుతూ గతంలో జరిగిన తప్పిదాలు ఈసారి జరగవనే భరోసా అధికారులు ఇచ్చిఉంటే తాను ఎంతో సంతోష పడేవాడినన్నారు. కానీ అలా కాకుండా 'భగవంతుని దయ వల్ల' అని చెప్పటం తనకు బాధేస్తుందన్నారు. గత ఏడాది ఆలయ సిబ్బంది, పోలీసులు ఎవరికి వారు తమ బంధువుల దర్శనాలకే పరిమితయ్యారు. ఈ ఏడాది అదే వాతావరణం చోటు చేసుకుంటే ఉద్యోగులు ఇంటికి వెళ్లక తప్పదన్నారు. ఇక శివరాత్రి రోజు అందరం 'శివసేవకులమే' అని పని చేయాలి. ప్రతి ఒక్కరు దేవస్థానం సిబ్బంది, ధర్మకర్తల మండలి 'శివమాలను' ధరించాలని శాసనసభ్యుడు సూచించారు. వచ్చిన భక్తులకు సుదర్శనం జరిపించి జనం ఆశీర్వదం అందుకుంటామని పిలుపు నిచ్చారు.గత ఏడాది మధ్యాహ్నం 3గంటలకు ఎస్పి వచ్చి గేట్లకు తాళాలు వేయకుంటే ఏం జరిగి ఉండేదో ఆ ముక్కంటీశునికే ఎరుక అని సమీక్షలో వివరించారు.అలాంటి సంఘటనలు మరో సారి పునరావృతం కాకుండా పని చేయాలన్నారు. అధికారులకు ఏం సదుపాయాలు కావాలన్నా అందించుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది కానీ శివరాత్రి పర్వదినాన, లింగోద్భవం సందర్భంగా సిబ్బంది విధులను విస్మరిస్తే సహించేది లేదని ఎంఎల్ఏ స్పష్టం చేసారు.ముఖ్యంగా దేవస్థానం సిబ్బంది ఓవర్‌యాక్షన్ తగ్గించాలి.వ్యాపారధోరణి మానుకోవాలని సూచించారు.ఆ ఒక్క రోజూ అందరం వచ్చిన భక్తులకు సేవలందించి పునీతులౌతామని పిలుపు నిచ్చారు.ముఖ్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు.

**కొత్తదనం ఉండాలి:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పాత అలంకరణలే కాకుండా కొత్తదనం కల్పించాలని సూచించారు. ముఖ్యంగా అకట్టుకునే విధంగా లైటింగ్ ఉండాలన్నారు. పారిశుధ్యంలో ఎక్కడా ఇబ్బంది రాకూడదన్నారు. క్యూలైన్లు చక్కగా ఉండాలన్నారు. ట్రాఫిక్‌కు సంబంధించి ముందుజాగ్రత్తగా చర్యలు తీసుకోవాలన్నారు.

అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటుపనులు నిలిపి వేసి రథోత్సవం పూర్తి అయిన వెంటనే పనులు ప్రారంభించి రెండు నెలల్లో పూర్తి చేయాలని విద్యుత్ శాఖను ఆదేశించారు.సమీక్షా సమావేశంలో ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన రెడ్డితోపాటు చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ వికెసాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి, డివైయస్‌పి విశ్వనాథం, సిఐ అంజూయాదవ్, ఆలయ ప్రధాన అభిషేకం గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ గురుకుల్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, పౌరోహితులు అర్ధగిరి మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్, శానిటరీ ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాసులు,రఘునాథ్‌రెడ్డి బోర్డు సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



రాగిజావ పంపిణీలో భాగస్వామ్యం ఒప్పందం అనంతరం సిఎం జగన్‌ను అభినందిస్తున్న సత్యసాయి ట్రస్టు చైర్మన్ రత్నాకర్,ఇతర ప్రతినిధులు

## ఆరోగ్యవంతమైన సమాజానికి పిల్లల పోషణపై

# అత్యంత శ్రద్ధ అవసరం : సిఎం జగన్

**విజయవాడ,ఫి బ్రవరి9,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యవంతమైన సమాజం వర్థిల్లాలంటే పిల్లల పోషణ విషయంలో అత్యంత శ్రద్ధ అవసరమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.పిల్లల్లో ముందుగానే ఆరోగ్య సమస్యలను గుర్తించి,వారి పట్ల శ్రద్ధవహించాలన్నారు. బాలలు ఆరోగ్య సమస్యలను అధిగమించేందుకు వారికి పాఠశాలలు, పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాల్లోగుడ్డుతో పాటుగా రాగిజావను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం మార్చి 2నుంచి అమలులోకి వస్తోందని వివరించారు. జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారంగా రాగిజావను ప్రభుత్వం చేర్చింది. మధ్యాహ్న భోజన పథకం గోరుముద్దలో పిల్లల్లో కాల్షియం, ఐరన్ లోపాలు లేకుండా నివారించడానికి రాగి జావను ఇవ్వాలన్నది ప్రభుత్వ నిర్ణయం.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సత్యసాయి సేవా ట్రస్టు భాగస్వామ్యం అవుతుంది.గురువారం ముఖ్యమంత్రి జగన్ సత్యసాయి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రత్నాకర్ ఇతర ప్రతినిధులు సిఎం జగన్‌ను కలిసి ఆయన సమక్షంలో రాగిజావను గోరుముద్దలో అంశంగా చేసేందుకు ఒప్పందం (ఎంవోయూ) చేసుకున్నారు.

ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ రాగి జావను మధ్యాహ్నం భోజనంలో ఇవ్వడానికి ముందుకు వచ్చిన సత్యసాయి సేవా ట్రస్టు భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేసింది.రాష్ట్ర విద్యామంత్రి బొత్స సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం సత్య సాయి చారిటబుల్ ట్రస్టు చైర్మన్ రత్నాకర్ మీడియాతో మాట్లాడుతూ రాగిజావ కార్యక్రమంలో తమ సంస్థ భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. బాబా వారు సేవా కార్యక్రమాలకు ముఖ్యంగా పిల్లల ఆరోగ్యం,వైద్యసేవల పట్ల శ్రద్ధ చూపించాలని ఆదేశించే వారన్నారు.సీఎం జగన్ బాలల ఆరోగ్యంపట్ల చూపిస్తున్న శ్రద్ధను గమనించి ఈ కార్యక్రమంలో అంతర్భాగమయ్యామన్నారు.

## మూడు ఉపగ్రహాలప్రయోగం

## విజయవంతం కావాలి

### శ్రీవారిని ప్రార్థించిన ఇస్రో బృందం

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ఇస్రో శుక్రవారం ఉదయం ప్రయోగించనున్న మూడు ఉపగ్రహాలు విజయవంతం కావాలని శ్రీవేంకటేశ్వర స్వామిని ప్రార్థించినట్లు ఇస్రో డైరెక్టర్ ఏకె పాత్ర, అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసగుప్త తెలిపారు. పిఎస్ఎల్‌విడి 2 రాకెట్ మూడు ఉపగ్రహాలను మోసుకుని రోదసిలోకి దూసుకెళ్లనుందన్నారు. ఈ ప్రయోగాలకు ముందు ఆనవాయితీగా కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకోవడం కోసం వచ్చామన్నారు. శ్రీవారి పాదాల చెంత నమూనాలు ఉంచి పూజలుచేశారు.

## తిరుమల కొండపై

## మాంసాహార భోజనం

### షికారీలు పొరబాటుచేశారంటున్న టిటిడి

**తిరుమల,ఫిబ్రవరి 9ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం తిరుమలకొండపై అపవిత్రం చేసేలా ఏకంగా మద్యం సేవించి మాంసాహార భోజనం ఉంచుకోవడం సంచలనంగా మారింది. నిత్యం భక్తుల రద్దీతో ఉండే షాపింగ్‌కాంప్లెక్స్ ప్రాంతంలో ఏకంగా కొందరు షికారీలు తమతమ వ్యాపారాలు చేసుకుంటూ గురువారం ఉదయం మాంసాహార భోజనం గిన్నెల్లో కలిగిఉన్నారు. స్థానికులు ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారు. విజిలెన్స్ అధికారులు అక్కడకుచేరుకుని షికారీలను అదుపులోకి తీసుకున్నారు. తిరుపతినుంచి తిరుమలకు తమ వ్యాపారాల కోసం పలువురు షికారీలు ద్విచక్రవాహనాలపై వస్తుంటారు. కొండపై అడవి కోళ్ళు, జింకలు,కుందేళ్లు వన్యప్రాణులు ఉంటాయి. ఈ మాంసం భోజనం కలిగివున్న షికారీలను కౌన్సిలింగ్ చేసి వదలిపెట్టారు.

## రోడ్డు ప్రమాదంలో

## బిటెక్ విద్యార్థులు మృతి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** మోటారు సైకిల్‌పై వెళ్తున్న ఇరువురు ఇంజనీరింగ్ విద్యార్థులు లారీ ఢీకొన్న ప్రమాదంలో వారు దుర్మరణం చెందిన సంఘటన ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం బైపాస్ రోడ్డులో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో వేగవరం నోవా ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కొట్టేటి సాయి (మల్లవరం, గోకవరం మండలం), మేకా జానకీ రామ్ ( రేపల్లె, గుంటూరు జిల్లా) అనే ఇరువురు విద్యార్థులు మృతి చెందినట్లు గుర్తించారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ పరారయ్యాడు. జంగారెడ్డిగూడెం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# తిరుమలలో వసతి కల్పనలో మార్పులు!



## మరింత పారదర్శక విధానం దిశగా చర్యలు

## గది ఖాళీచేసే సమయంలోనూ ముఖగుర్తింపు!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థమ్ తిరుమలకు చేరుకుంటున్న భక్తులకు వసతి కల్పనలో ప్రస్తుతం అమలవుతున్న విధానంలో మరికొంత మార్పు చేయాలనే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ఆలోచన చేస్తున్నారు. ప్రస్తుతం పలు రకాలుగా కొండపై గదిని పొందుతున్న భక్తులు సిఫార్సులేఖలతో బాటు తమ ఆధార్‌కార్డు ఆధారం సమర్పిస్తున్నారు. సామాన్యభక్తులు ఆధార్‌కార్డుతో సిఆర్ఓ విచారణ కార్యాలయం వద్ద క్యూలైన్‌లో నిలబడి గదిని పొందుతున్నారు.తిరుమలలో భక్తులకు సిఆర్ఓ, పద్మావతి, ఎంబిసి, కౌస్తుభం విచారణ కార్యాలయాల వద్ద గదుల కేటాయింపు జరుగుతుంది. గదిని తీసుకునే సమయంలో భక్తుడి ఫోటోను కౌంటర్ సిబ్బంది చిత్రీకరిస్తున్నారు. తిరిగి గదిని ఖాళీ చేసేసమయంలో గదిని పొందిన భక్తుడే ఉండాల్సిన అవసరంఉండదు. ఆ భక్తుడు గదిని పొందిన సమయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న మొబైల్‌నంబర్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది. ఆ కోడ్‌నంబర్‌తో గదిని ఎవరైనా ఖాళీ చేసేలా సదుపాయం ఉంది. దీనివల్ల గదిని తీసుకున్న కొందరు భక్తులు ఆగదిని ఖాళీ చేసినా మళ్లీ ఇతర భక్తులకు అలాట్‌మెంట్ చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఈ కారణంగా ఇందుకు నూతన విధానం అమలుచేసి గదిని పొందిన భక్తుడే తిరిగి ఆ గదిని ఖాళీచేయడానికి బయోమెట్రిక్ విధానంగానీ, ముఖగుర్తింపు (ఫేస్‌రికగ్నిషన్)విధానం అమలు చేయాలని చర్చిస్తున్నారు. దీనివల్ల గదిని పొందిన భక్తులు 24గంటల్లోపే ఖాళీ చేసిన వెంటనే ఆ గదికి సంబంధించి పొరబాట్లుగానీ, 24గంటలు దాటిన తరువాత మళ్లీ పొడిగింపు వంటి సమస్యలు తలెత్తవని భావిస్తున్నారు. తిరుమలలో వసతి కల్పనకు సంబంధించి 7,500వరకు గదులు ఉండగా ఇందులో 7వేల గదులు రోజువారీగా భక్తులకు కేటాయిస్తున్నారు. 50 రూపాయల అద్దె గదుల నుంచి 6,800 రూపాయలవరకు అద్దె గదులు ఉన్నాయి. 50,100 రూపాయల అద్దె గదులకు 500 రూపాయలు కాషన్ డిపాజిట్ చెల్లించాల్సి వస్తుంది. మిగిలిన అద్దెగదులకు అద్దెకుసమానంగా డిపాజిట్ డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం గదులు తీసుకున్న భక్తులే ఖాళీచేసే సమయంలో వారి వేలిముద్రగానీ, ముఖగుర్తింపుతో సాఫ్ట్‌వేర్ తీసుకు రావాలని యోచిస్తున్నారు. ఈవిధానం ప్రయోగాత్మకంగా వారంరోజులు పరిశీలించి భక్తుల నుంచి అభిప్రాయాలు తీసుకున్నతరువాత రానున్న వేసవి నాటికి పూర్తిస్థాయిలో అమలుచేసేదిశగా చూడనున్నారు. ఇప్పటికే తిరుమలలో సామాన్యభక్తుకు వసతి కల్పనకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా విఐపి బ్రేక్ దర్శన సమయాన్ని కూడా ఉదయం 8గంటలకు మార్పుచేశారు.దీనివల్ల విఐపి భక్తులు బ్రేక్ దర్శనం రోజు నేరుగా తిరుమలకు చేరుకుని ఇష్టదైవాన్ని దర్శించుకుని వెళుతున్నారు. అయితే వివిఐపిలు మాత్రం ఇప్పటికీ ముందురోజురాత్రి తిరుమలకు చేరుకుని తిరిగి మరుసటిరోజు ఉదయం గదిని ఖాళీ చేయడం జరుగుతోంది.



అంజంజి వినాయకుని ఆలయంలో సంకట హార చతుర్థి పూజలు

## అంజంజి వినాయకునికి సంకట చతుర్దశి హోమాలు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాల యంలో గురువారం సంకటహర చతుర్థశి సంద ర్భంగా అంజంజి వినాయకునికి ప్రత్యేక పూజలు, హోమాలు, అలంకారాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.గతంలో ఏడాదికి ఒక సారి నిర్వహించే పూజలను ప్రస్తుతం ప్రతి నెల ఆర్జిత సేవగా మార్చారు. శ్రీకాళహస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పలు మార్పులు చేర్పులు, కొత్త సేవలను ప్రవేశపెట్టారు. గురువారం సంకట చతుర్థశిని పురస్కరించుకొని అంజంజి వినాయక స్వామివద్ద గణపతి హోమా పూజలు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. ప్రతి ఒక్కరు పూజలు జరుపుకునే విధంగా నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుత పూజలకు ప్రాశస్త్యం పెరుగుతుంది. పూజలు జరిపించుకునే వారి సంఖ్య కూడా పెరుగు తుంది. మొదట ఆలయపౌరోహితులు కలశ స్థాపన పూజలు నిర్వహించారు.

గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. తరువాత అంజంజి వినాయకుని ఆలయంలో వెలసిన మూల విరాట్టుకు విశిష్ట అలంకారాలు నిర్వహించారు.ధూప దీప నైవేద్యాలు నివేదించి పూర్ణ హారతులు అందించారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజర య్యారు. ఏర్పాట్లను ఆలయ ఇన్స్‌పెక్టర్లు హరి యాదవ్, వేదపండితులు అర్థగిరి అర్చకులు విశ్వ నాథ్ శర్మ, పరిచారకులు రాకేష్‌శర్మ,ధర్మకర్తల మండలి సభ్యులు హాజరయ్యారు.

# కృష్ణా-మాగనూరు మధ్య నూతన బ్రాడ్‌గేజ్ లైన్ ప్రారంభం



**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా కృష్ణా-మాగనూర్ స్టేషన్‌ల మధ్య 12.7 కిలోమీటర్ల దూరం మేర కొత్త బ్రాడ్‌గేజ్ విద్యుత్ రహిత ప్రధాన లైన్ పనులు పూర్తి అయి ప్రారంభించబడింది. ఇది తెలంగాణ అండ్ కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు పరిధిలో ఒక ముఖ్యమైన ప్రాజెక్టు. మహబూబ్‌నగర్-దేవరకద్ర విభాగం ఇప్పటికే సికింద్రాబాద్-కర్నూల్ మధ్య గల సెక్షన్‌లో ఉంది. ఇప్పుడు ఈ కొత్త లైన్ దేవరకద్ర నుంచి ప్రారంభమవుతుంది. ఇప్పుడు మిగిలి ఉన్న మాగనూరు-కృష్ణా మధ్య గల చివరి భాగం పనుల పూర్తితో మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన లైన్ ప్రాజెక్టు భాగమైన దేవరకద్ర-కృష్ణా మధ్య 66 కిలోమీటర్ల మేర దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని మొత్తం పనులు పూర్తి కావడంతోపాటు ప్రారంభించడం జరిగింది. మహబూబ్‌నగర్-మునీరాబాద్ నూతన లైన్ ప్రాజెక్ట్ చేపట్టేందుకుగాను రూ.3543 కోట్ల తాజా అంచనా వ్యయంతో మంజూరు చేయబడింది. దేవరకద్ర-కృష్ణ మధ్య 66 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న పనులను పూర్తి చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే ద్వారా తాజా, సవరించిన అంచనా వ్యయం రూ.943కోట్లు. దేవరకద్ర-జక్లెయిర్ మధ్య 28.3 కిలోమీటర్ల సెక్షన్ మార్చి 2017లో, జక్లైర్-మక్తల్ మధ్య 11.5 కిలోమీటర్ల సెక్షన్ 2020 ఆగస్టులో, మక్తల్-మాగనూరు మధ్య 13.3 కిలోమీటర్లు విస్తరించి ఉన్నా సెక్షన్ పనులు మార్చి 2022లో పూర్తయ్యాయి. ఇప్పుడు మాగనూరు-కృష్ణల మధ్య గల చివరి భాగమైన 12.7 కి.మీ నిడివి గల నూతన రైల్వే లైన్ పనులు పూర్తితో దక్షిణ మధ్య రైల్వే పరిధిలోగల మొత్తం సెక్షన్ పనులు పూర్తి అయినట్లైంది. దేవరకద్ర, కృష్ణా మధ్య విభాగంలో పనులు పూర్తి కావడంతో ఇప్పుడు ఈ లైన్ గుండా హైదరాబాద్ నుంచి దక్షిణాది రాష్ట్రాల్లోని రాయచూర్, గుంతకల్లు, బళ్లారి, హుబ్లీ, గోవా వంటి అనేక ముఖ్యమైన నగరాలకు అత్యంత అందుబాటులో ఉండే మార్గం మారనుంది. ఇప్పుడు ఇతర మార్గాల ద్వారా రవాణా చేస్తున్న ఇనుప ఖనిజం, సిమెంట్, ఉక్కు మొదలైన ఇతర భారీ వస్తువులను నూతనంగా నిర్మించిన ఈ ప్రత్యామ్నాయ మార్గంలో రవాణా చేయవచ్చు. ఈ నూతన ప్రాజెక్టు హైదరాబాద్, కర్ణాటక రాష్ట్రాల మైనింగ్ బెల్ట్ మధ్య రైళ్ల అనుసంధానతను విస్తరించడంతోపాటు ప్రయాణికుల, వస్తువుల రవాణా రెండింటికీ ప్రయోజనం చేకూరుతుంది. తెలంగాణ ప్రాంతానికి చెందిన ఈ ప్రధాన ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడంతో కీలక పాత్ర వహించిన నిర్మాణ శాఖకు చెందిన అధికారులను అలాగే హైదరాబాద్ డివిజన్‌కు చెందిన అధికారులను, సిబ్బందిని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అభినందించారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా కొత్త ప్రాంతాలకు రైళ్ల అనుసంధాన ప్రక్రియ సుగమమైందని అలాగే సరుకు రవాణాతోపాటు ప్రయా ణికుల రవాణాకు మరిన్ని రైళ్లను ప్రవేశ పెట్టడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు.

## పెద్దపప్పూరు ఇసుకరీచ్ వద్ద హైడ్రామా

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** అనంత పురం జిల్లా పెద్దపప్పూరు ఇసుక రీచ్‌వద్ద గురు వారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్ రెడ్డి, పోలీసుల నడుమ హైడ్రామా నడిచింది. పెద్దపప్పూరు గ్రామసమీపంలో పెన్నానదిలో ఇసుక తవ్వకాలకు అనుమతి లేదంటూ గురువారం జె.సి ప్రభాకర్‌రెడ్డి తన అనుచరగణంతో నేరుగా ఇసుక రీచ్‌కు చేరుకుని ప్లకార్డులు పట్టుకుని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఇరువురు సిఐలు, ముగ్గురు ఎస్ఐలు, స్పెషల్‌పార్టీ పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఆందోళనకు అనుమతి లేదంటూ పోలీసులు....అక్రమంగా ఇసుకరీచ్ నిర్వహిస్తుంటే పోలీసులు, గనులశాఖ అధికారులు ఏమి చేస్తున్నారంటూ జె.సి ప్రభాకర్‌రెడ్డి పోలీసులతో వాదనకు దిగారు. ఇసుక రీచ్ అనుమతులు వుంటే చూపాలని లేని పక్షంలో జెసిబిలను, టిప్పర్లను సీజ్ చేసి కేసులు నమోదుచేయాలని జె.సి ప్రభాకర్‌రెడ్డి పట్టు బట్టారు. ఈ విషయంపై రాతపూర్వకంగా ఫిర్యాదు చేసి రిసీవ్డ్‌కాపీ ఇవ్వాలని పోలీసులను జె.సి ప్రభాకర్‌రెడ్డి కోరారు. రిసీవ్డ్ కాపీ ఇస్తామంటూనే ఆయనను పోలీసులు జీపులో ఎక్కించుకుని శింగన మల వైపు వెళ్లారు. దీంతో పోలీసు జీపును జె.సి అనుచరులు ఇతర వాహనాల్లో అనుసరించారు. మార్గమధ్యంలో పోలీసులు వారిని అడ్డుకుని పెద్దపప్పూరు పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. దాదాపు మూడు, నాలుగు గంటల తరువాత జె.సి ప్రభాకర్‌రెడ్డిని పోలీసులు పెద్దపప్పూరు పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి ఆయనపై కేసు నమోదు చేసి స్టేషన్ బెయిల్‌పై విడుదలచేశారు. ఈ సమయంలో పెద్దఎత్తున జె.సి అనుచరులు పోలీసుస్టేషన్ ముందు ఆందోళనకు దిగారు

# భార్య శవాన్ని మోసుకెళ్తున్న అభాగ్యుడికి ఖాకీల సాయం



భార్యశవాన్ని భుజానవేసుకుని తీసుకువెళ్తున్న భర్త సాములు

**విజయనగరం (ప్రభాతవార్త) :** భార్య శవాన్ని భుజాన మోసుకొని వెళ్లిన భర్త.. కొడుకు మృతదేహాన్ని చేతలపై తీసుకెళ్లిన తండ్రి.. ఇలాంటి వార్తలను అప్పుడప్పుడూ పేపర్లు, టీవీల్లో చూస్తుంటాం. ప్రైవేట్ అంబులెన్స్‌లకు డబ్బులు ఇవ్వలేక.. ప్రభుత్వ ఆస్పత్రులను అంబు లెన్స్‌లను పంపించక.. కొందరు అభాగ్యులు.. భుజాలపైనా తమ అయినవారి మృతదేహాలను తీసుకెళ్లిన ఘటన గతంలో పలు చోట్ల జరిగాయి. ఈ కాలంలోనూ ఇలాంటి హృదయ విదారకర ఘటనలు జరగడం శోచనీయం. తాజాగా విజయనగరం జిల్లాలో కూడా ఇలాంటి ఘటనే జరిగింది. ఆస్పత్రిలో మరణించిన భార్య మృతదేహాన్ని ఇంటికి తరలించేందుకు డబ్బులు లేకపోవడంతో.. ఆమె భర్త భుజాలపైనే మృతదేహాన్ని తీసుకెళ్లాలనుకున్నాడు. అది కూడా తక్కువ దూరంకాదు. ఎపి నుంచి ఒడిశాకు..! అతడి కష్టాన్ని చూసి.. పోలీసులు చలించి పోయారు. అంబులెన్స్ ఏర్పాటు చేసి.. స్వస్థలానికి పంపించారు. పోలీసులంటే కాఠిన్యం అనే అందరూ అనుకునేది.. కరకు ఖాకీ దుస్తుల వెనుక చల్లని మనసుంటుందని నిరూపితమైన ఘటన ఇది. నిరుపేదలు దేశంలో చచ్చిన తరువాత కూడా వారికి కాటికి చేరడం కూడా కష్టమే అనే మరో జీవన సత్యాన్ని సైతం ఆవిష్కృతమైన సంఘటన ఇది. మార్గమధ్యంలోనే భార్య కన్నుమూస్తే ఆమె శవాన్ని 130 కిలోమీటర్లు మోసుకుని వెళ్లేందుకు సిద్ధమైన ఓ అభాగ్యుని దీన గాథ ఇది.

బుధవారం ఒరిస్సాకు చెందిన ఇది గురు అనే మహిళ విశాఖ జిల్లాలోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేరగా బతికే అవకాశం లేదని డాక్టర్లు చెప్పారు. దీంతో భర్త సాములు ఆమెను ఆటోలో కోరాపుట్ జిల్లాలోని సరోడా గ్రామానికి బయల్దేరాడు. ఖర్మ బాలేదు పేదవాడికి చావు కూడా కష్టంగానే వస్తుంది.. అందుకే ఆటో విజయనగరం రాగానే గురు ఆటోలోనే కన్నుమూసింది. ఇక శవాన్ని నేను అంతదూరం తేలేను అంటూ 2000 లాక్కుని ఆటోడ్రైవర్ అక్కడే దించేశాడు. సాములుకు తెలుగు రాదు.. చేతిలో చిల్లిగవ్వ లేదు.. జీవితాంతం భార్యను ఆదరిస్తానని పెళ్లినాడు ఇచ్చిన మాట గుర్తొచ్చింది. ఇక ఏం ఆలోచించలేదు.. జస్ట్ 130 కిమి నడిచేద్దాం అని నిర్ణయించుకుని భార్యను భుజాన వేసుకున్నాడు.. కన్నీళ్లు దారి కప్పేస్తున్నాయ్.. అడుగులు తడబడుతున్నాయ్.. భుజాన భార్య వేలాడుతోంది.. అయినా సాములు నడుస్తూనే ఉన్నాడు. ఈ విషయం ఏదోలా పోలీసులకు చేరింది. వెంటనే సీఐ తిరుపతి రావు, ఎస్సై కిరణ్ కుమార్ హుటాహుటిన వచ్చి సాములుకు ఊరడించి కాసిన్ని నీళ్ల తాగించి.. చేతిలో కొంత నగదు పెట్టి, అంబులెన్స్ ఏర్పాటు చేసి వారిని స్వగ్రామానికి పంపారు. పోలీసుల సహాయానికి సాములు కన్నీళ్ళతో కృతజ్ఞత తెలుపగా గురు శవాన్ని తీసుకుని అంబులెన్స్ ఒరిస్సావైపు దారితీసింది.


**ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్**
CIN : U67100MH2007PLC174759
రిటైల్ కేంద్రీయ & నమోదిత కార్యాలయం : ఎడెల్వీస్ హౌస్ Off CST రోడ్, కలీనా, ముంబాయి-400098

Edelweiss Asset Reconstruction

**అనుబంధం IV (రూల్-8(1) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కోసం)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (యాక్ట్), 2002 క్రింద ఇందు పేర్కొనబడిన సెక్యూర్డ్ క్రెడిటార్ అధీకృత అధికారిగా ఉన్నారు మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క (రూల్ 3) ద్వారా చదువబడే విభాగము 13(12) క్రింద ఇవ్వబడిన అధికారములను నెరవేర్చే నిమిత్తం దిగువ తెలుపబడిన విధంగా రుణగ్రహీతలు తెలుపబడిన బకాయి మొత్తాన్ని ఈ ప్రకటన స్వీకరించిన (60) రోజులలోగా చెల్లించాల్సిందిగా నోటీసు ఇవ్వబడుచున్నారు.
తదుపరి, తెలుపబడిన అప్పగించిన వ్యక్తి ఆర్థిక ఆస్తులను ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారికి మరియు దాని యొక్క స్వంత/దిగువ పేర్కొనబడిన వివిధ ట్రస్టుల ట్రస్టీ (ఇకపై EARC గా పేర్కొనబడినది) వ్యవహరిస్తున్న వారికి కట్టబెట్టడం జరిగినది. తనఖా ఒప్పందాల ప్రకారముగా, SARFAESI చట్టం, 2002 విభాగము 5 క్రింద, EARC కి నిర్ణయాధికారం ఇవ్వబడినది మరియు అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తిని, సెక్యూరిటీ హక్కులు, గ్యారంటీలు, తాకట్టులు EARC వారికి రుణగ్రహీత పొందిన ఆర్థిక సహాయమునకు బదులుగా సెక్యూర్డ్ క్రెడిటార్ హోదాయందు కట్టబెట్టబడినవి. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంట్రెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యందు రూల్ 8 ద్వారా చదువదగు చట్టపు విభాగము 13 ఉపవిభాగము (4) క్రింద తెలుపబడిన అధికారములను వినియోగించేందుకుగాను దిగువ సంతకందారు రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలుపబడిన ఆస్తులను ప్రతీదానికి ఎదురుగా తెలుపబడిన తేదీల ప్రకారం స్వాధీనం చేసికొనియున్నారు.
చట్టపు విభాగము 13 ఉపవిభాగము (4) యందలి నిర్దేశితాలను అనుసరించి రుణగ్రహీత లభ్యంగాగల సమయంలోగా తనఖా పెట్టబడిన ఆస్తులను తిరిగి పొందవచ్చును. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకం తెలుపబడిన ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలను జరుపరాదని హెచ్చరించడమైనది మరియు ఒకవేళ అలా జరిపిన పక్షంలో ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ వారికి దిగువ తెలిపిన బకాయి మొత్తం మరియు తదుపరి వడ్డీ మొత్తాన్ని చెల్లించవలసి ఉంటుంది.

| అప్పగించిన వారి పేరు | ట్రస్టు పేరు | రుణ ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & సహ-రుణగ్రహీత(ల) పేరు | బకాయి మొత్తం & డిమాండ్ ప్రకటన తేది | స్వాధీనత తేది | స్వాధీనత తరహా |
|---|---|---|---|---|---|---|
| PHFL | EARC TRUST SC 438 | HM/0053/H/18/100030 | గోరిపర్తి కోటేశ్వర రావు (రుణ గ్రహీత), గోరిపర్తి వెంకట సుజాత (సహ-రుణగ్రహీత) | రూ. 778393/- (రూపాయలు ఏడు లక్షల డెబ్బది ఎనిమిది వేల మూడు వందల తొంభైరి మూడు మాత్రమే) & 25.03.2022 | 07.02.2023 | ప్రతీకాత్మక స్వాధీనత |
| ఆస్తి యొక్క వివరణ : తనఖా పెట్టబడిన ఆస్తి యొక్క మొదటి ప్రతి వివరములు : కృష్ణా జిల్లా, గుడివాడ రిజిస్ట్రారు, గుడివాడ మండలం, రమణపూడి గ్రామము మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో R.S. నెం.184/3 ఎ2, పాత అసెస్‌మెంటు నెం. 91, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 131, డోర్ నెం.1-131 యందు అన్ని హక్కులు, సౌకర్యాలు మరియు బిగింపులతో కూడిన నిర్మాణాలతో పాటుగా గల 230 చ॥ గజములు లేదా 192.30 చ॥ మీటర్ల విస్తీర్ణంలో గల నివాస స్థలం సరిహద్దులు తూర్పు: పీరుబండి విద్యాసాగర్‌కు చెందిన భూమి, దక్షిణం: మసిముక్కు గంగయ్యకు చెందిన స్థలం, పడమర: కామ అబ్రహాంకు చెందిన స్థలం, ఉత్తరం : 2వ ప్రతిలో గల ఆస్తి. 2వ ప్రతి: కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ రిజిస్ట్రార్, గుడివాడ మండలం, రమణపూడి గ్రామము మరియు గ్రామ పంచాయతీ ఏరియాలో R.S. నెం.184/1డి, పాత అసెస్‌మెంట్ నెం.91, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం. 131, డోర్ నెం. 1-131 యందు అన్ని హక్కులు. సౌకర్యాలు మరియు బిగింపులతో కూడిన నిర్మాణాలతో పాటుగా గల 72 1/2 చ॥గజముల విస్తీర్ణంలో గల నివాస స్థలం సరిహద్దులు తూర్పు: మొగడ మారయ్యకు చెందిన ఇల్లు మరియు ఉమ్మడి ప్యాసేజీ, దక్షిణం: గోరిపర్తి కోటేశ్వర రావుకి చెందిన ఆస్తి, పడమర: మసిముక్కు గంగయ్య మరియు లక్షుమయ్యకు చెందిన భూమి మరియు ఇల్లు, ఉత్తరం : గోరిపర్తి సుబ్రహ్మణ్యంకు చెందిన స్థలం. 1వ మరియు 2వ ఆస్తుల మొత్తం విస్తీర్ణం 302.6చ॥ గజములు లేదా 251.90 చ॥ మీటర్ల నివాస స్థలాలు అందులో గల కట్టడములతో సహా. | | | | | | |
| PHFL | EARC TRUST SC 438 | HM/0385/H/17/100029 | భేతళ కరుణాకర్ (రుణగ్రహీత), బేతళ మంగ (సహ-రుణగ్రహీత) | రూ.453358.2/- (రూపాయలు నాలుగు లక్షల యాభై మూడు వేల మూడు వందల యాభై ఎనిమిది పైసలు ఇరవై మాత్రమే) & 20.11.2021 | 08.02.2023 | ప్రతీకాత్మక స్వాధీనత |
| ఆస్తి వివరణ : ఆంధ్రప్రదేశ్, భీమవరం-పిన్ 534237, కృష్ణా జిల్లా, బంటుమిల్లి మండలం, మల్లేశ్వరం గ్రామము & పంచాయతీ, రజకుల వీధి సమీపంలో, డోర్ నెం.3-42 సమీపం, రీసర్వే నెం. 163/5 యందు గల తనఖా పెట్టబడిన ఆస్తి. | | | | | | |

ప్రదేశము : కృష్ణా, ఆం.ప్ర.
తేది: 10.02.2023

అధీకృత అధికారి,
ఎడెల్వీస్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ తరపున

వార్త

కొన్ని విషయాలను వెళ్లగక్కేముందు ప్రవర్తన, ప్రదేశం, సమయం అనే మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి.
-సాది

# ఫీజుల భారం తగ్గించలేరా?

ఒళ్లిఒళ్లి వారుపోతారు, వండకతిని మనం పోదాం అన్నట్లుగా ఉంది ఫీజుల విషయంలో కొన్ని ప్రైవేట్ సంస్థల పాలకులు వ్యవహరిస్తున్న తీరు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజుల కంటేఎక్కువ వసూలు చేయరాదని, చట్టపరమైన చర్యలు తప్పవని పాలకులు పదేపదే హెచ్చరిస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలకు నోటీసులు కూడా ఇస్తున్నారు. మరొకపక్క ఈ ఫీజులభారం మోయలేమని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. కొన్ని సందర్భాల్లో రోడ్లెక్కుతున్నారు. పాలక పెద్దలను కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. కానీ ఇవేమీ పట్టనట్లుగా కొన్ని యాజమాన్యాలు వ్యవహరిస్తూ ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి ఇంకా పరీక్షలు పూర్తికాలేదు.పరీక్షలకు తేదీలు మాత్రమే ప్రకటించారు. కానీ వచ్చే విద్యాసంవత్సరానికి సంబంధించి ఫీజుల వసూళ్ల కార్యక్రమం ఆరంభమైంది. కొన్ని యాజమాన్యాలు ఫీజులు రెట్టింపు చేశారు. ఈ దోపిడీ ఎల్‌కెజి నుంచి ఆరంభమవుతున్నది. ఎల్‌కేజికి లక్షలాది రూపాయలు వసూలు చేసేపాఠశాలలు పుట్టుకొచ్చాయి. పిల్లలనే కాదు వారి తల్లిదండ్రులను కూడా ఇంటర్వ్యూ చేసి ఆర్థికస్తోమత అంచనా వేసుకొని సీట్లు ఇస్తున్నారు. అయితే ప్రభుత్వ నిబంధనలకు లోబడే తాము ఈ సీట్లు కేటాయిస్తున్నట్లు నామమాత్రపు రశీదులు ఇస్తున్నారు. ఏయే పాఠశాలల యాజమాన్యాలు ఇలా అధికఫీజులు వసూలు చేస్తున్నాయో కొన్ని నిర్దిష్టమైన ఆరోపణలతో గతయేడాది ఫిర్యాదు చేశారు. అంతకు ముందు కూడా ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి. తల్లిదండ్రులతో సంబంధిత అధికారులు, మంత్రులు చర్చలు కూడా జరిపారు. కానీ యాజమాన్యాలను మాత్రం ఈ దోపిడీ నుంచి అదుపు చేయలేకపోతున్నారు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు రకరకాల పేర్లతో వసూలు చేసుకుంటున్నారు. దీంతో ప్రభుత్వం రూపొందించిన చట్టం కానీ, నిబంధనలు కానీ అలాంటి వారిని ఏమీ చేయలేకపోతున్నాయి. విద్యనే కాదు విద్యార్థులతోసహా సంస్థలను అమ్ముకునే దుర దృష్టపు రోజులు దాపురించాయి. పుస్తకాల మోత కూడా పెరిగిపోయింది. ఇందులో కూడా ఆదాయం చూసుకుంటున్న సంస్థలు లేకపోలేదు. బాలబాలికలకు పుస్తకాల బరువు, తల్లిదండ్రులకు ధనభారం మోయలేనంతగా పెరిగిపోయింది. ఈ విద్యావ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో ఉంది. కానీ రానురాను పెరిగిపో తుండడం ఆందోళన కలిగించే అంశం. ఒకనాడు ప్రభుత్వ పాఠశాలలేకానీ, ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో అక్కడక్కడ ప్రైవేట్ బడులు నడిచేవి. వాటిలో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవికావు. లాభనష్టాలతో సం బంధం లేకుండా కేవలం సేవాదృక్పథంతో ఆ విద్యాసంస్థలు ప్రజలకు సేవలు అందించేవి. నిర్వాహకులు సామాజిక బాధ్యతగా భావించి బడులు నడిపేవారు. అందువల్ల వాటిని అరికట్టాల్సిన అవసరం ఆనాడు లేకపోయింది. అందుకే చట్టాల అవసరాలు అంతగా తలెత్తలేదు. కానీ పరిస్థితులు మారిపోయాయి. ఎయిర్ కండిషన్ రూమ్‌లు, బస్సులు, డ్రస్సులు అంటూ ప్రతి దాంట్లో వ్యాపార ధోరణితో కొన్ని యాజమాన్యాలు వ్యవహరించడం అత్యంత దురదృష్టకరం.పోనిప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుస్తున్నాయంటే అదీలేదు. అసలు తనిఖీలే కరవైపోయాయి. సైన్స్‌ల్యాబ్‌లు, ఆటస్థలం, గ్రంథాలయం వంటి ప్రాథమిక వసతులు కూడా ఉన్నా లేకపోయినా పట్టించు కోవడం లేదు. ఇరుకుగదుల్లో, గాలి, వెలుతురు లేకుండా ఉన్న భవనాల్లో నడుపుతున్నారు. ఇదంతా ఒక ఎత్తు అయితే అసలు అనుమతులు లేకుండా నడుస్తున్న విద్యాసంస్థలు ఎన్నో ఉన్నాయి. ఈ విద్యాసంవత్సరానికి సంబంధించి కూడా దాదాపు ఇరవైకి పైగా కళాశాలలకు గుర్తింపు లేదని ఆ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు వేరే గుర్తింపు పొందిన కళాశాలల నుంచి పరీక్షలు రాయాలని ఘనత వహించిన ఇంటర్మీడియేట్ బోర్డు ఆదేశాలు ఇచ్చింది. ఇంతకాలం ఏమిచేసినట్టు? తీరా పరీక్షలు వస్తున్న సమయంలో ఆదేశాలు వస్తే ఆ విద్యార్థుల పరిస్థితి ఏమిటి? పాఠశాలలు కూడా ఎన్నో అనుమతులు లేకుండా నడుస్తున్నాయి. ఇవేమీ రహస్యంగా మూడోకంటికి తెలియకుండా నడిచేవి కాదు. బాహా టంగా బోర్డుపెట్టి ప్రకటనలు ఇచ్చుకుంటూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రుల ఒప్పించి తమ పాఠశాలల్లో చేర్చుకుంటున్నారు. ఇలా అక్రమంగా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనంగా ఉంటున్నారు. ఎప్పుడో ఒకసారి విద్యాసంవత్సరం ఆరంభంలో అలాంటి పాఠశాలల్లో చేర్చవద్దని పత్రికా ప్రకటనలు ఇచ్చి తమ బాధ్యత తీరినట్లుగా చేతులు దులుపుకుంటున్నారు. వారిపై క్రిమినల్ కేసులు ఎందుకు పెట్ట లేకపోతున్నారో అర్థంకాదు. ఉన్నత విద్య పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది సామా న్యులకు అందుబాటులో లేకుండాపోతున్నది. కొన్ని ప్రైవేట్ కాలేజీలు ఇంటర్మీడియేట్ రెండేళ్లకు అన్ని ఖర్చులతో కలిసి పది లక్షల రూపాయల వరకు వసూలు చేస్తున్నాయి. ఇంజినీరింగ్ విద్యపరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇప్పటికే లక్షలాది మందిఇంజనీర్లు ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్నారు. ఇక మెడికల్ విద్య అనేది అందని ద్రాక్షపండుగా తయారైంది. మెడికల్ సీటు ఎనభై లక్షలనుంచి కోటి వరకు అమ్ము కుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విద్యావ్యాపారం గూర్చి పాలకులకు తెలియంది ఏమీలేదు. అంతా బహిరంగమే. చదివిన వారిని, చదువుకుంటున్నవారిని ఎవరిని అడిగినా కథలు కథలుగాచెప్తారు. ఇప్పటికైనా పాలకులు కళ్లతెరవాలి. బాలబాలికలను భావిపౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం దురదృష్టకరం.

కవి బాధ్యత జాతిని గురించి పరిశీలించడమే కానీ, వ్యక్తిని గురించి ఆలోచించడం కాదు.



శామ్యూల్ జాన్సన్

ప్రపంచంలో ఎలాంటి సన్నాహం అవసరం లేని వృత్తి రాజకీయాలు ఒక్కటే.



రాబర్ట్ లూయిస్ స్టీవెన్‌సన్

# ప్రజావాక్కు

## పౌర స్పందనకు తిలోదకాలు!

నేటి స్వార్థపూరిత సమాజంలో 90శాతం జనాభా నీతి,నిజాయితీ,న్యాయం,మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. వారికి చేసిన మేలును తుంగలోతొక్కి చిన్న, పెద్దమనుషులు అని చూడకుండా తమకు గిట్టనివారిపై దారికాచి దౌర్జన్యాలు, దాటి హత్యాయత్నానికి పాల్పడుతున్నారు. కుటుంబ తగాదాలు, అణచివేత ధోరణి, పాతకక్షలతో కక్ష సాధిస్తున్నారు. అందులో సంఘం, కులాలు,పాలొళ్లవంటి వర్గీయుల్లోని అమాయకులను ఘోరమైన చిత్రహింసలకు గురి చేస్తున్నారు. జుట్టుపట్టి కొట్టి, బూతులు తిడుతూ మానవత్వం లేకుండా ప్రవర్తిస్తున్నారు. అయితేకళ్లముందే ఇంతజరుగుతున్నా తమకు పట్టనట్టు సమాజం, ప్రజలు, పౌరులు ప్రతిస్పందనకు తిలోదకాలిస్తున్నారు. అన్యాయాన్ని అడ్డుకోకుండా చోద్యం చూస్తున్నారు. అంతేకాకుండా నిజమేదో,అబద్ధమేమిటోతెలుసుకోకుండానే బాధితులనే ఈసడిస్తూ ఆరోపణలు, విమర్శలు చేయడం గమనార్హం.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## చిట్‌ఫండ్స్ మోసాలు అరికట్టాలి

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్‌చిట్‌ఫండ్స్ మోసాలు శృతిమించిపోతూ ఉన్నాయి. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొన్నిచిట్‌ఫండ్స్ సంస్థలు ప్రజలు,ఉద్యోగులు, ఉపాధ్యాయుల నుండి చిట్టీలు వేయించుకుని ప్రతినెలా చిట్టీ డబ్బులు తీసుకుని చిట్టీ పూర్తి అయిన తర్వాత కూడా చిట్టీల డబ్బులు ఇవ్వకపోవడంతో వారు నరకయాతన పడుతూ ఆయాచిట్‌ఫండ్స్ సంస్థలు ముందుధర్నాలు,గొడవ చేస్తున్న సందర్భాలుఎక్కువగా ఉంటున్నాయి.అనేక చిట్‌ఫండ్స్ సంస్థలు చిట్ వసూళ్ల పేరు మీద కోట్లాది రూపాయలు కూడబెట్టి ఇల్లు, భూములు కొంటూ వారి ఆస్తులు పెంచుకుంటూచీటీలు వేసేవారికి ఎగనామం పెడుతూ ఉన్నారు. పోలీసుశాఖ స్పందించి చిట్‌ఫండ్స్ సంస్థల ఆగడాలను అరికట్టి చిట్టీదారులకు డబ్బులు అందేలాచర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## ప్రజల తీర్పుతో మార్పురావాలి

మేధావులు, ఐఎఎస్, ఐపిఎస్‌లు నిజాయితీపరులు రాజకీయాల్లోకి వచ్చారు. పార్టీలు పెట్టారు ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ప్రజలు వీరి పార్టీలను ఆదరించలేదు. పోటీ చేసిన వారిని గెలిపించలేదు. జాతీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీలకు చెందిన రౌడీలు,గూండాలు,అవినీతిపరులు, నేరచరితగలవారు కోటీశ్వరులను గెలిపించారు. వారిచేతులకి అధికారాన్ని అందించారు. ఇలా చేసి ప్రజలుచాలా పెద్దతప్పుచేశారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## మంత్రి ధర్మాన వ్యర్థ ప్రేలాపనలు!

చంద్రబాబు వస్తే ముందు తుపాకీ పేలేది వలంటీర్ మీదేనని మంత్రిధర్మాన బెదిరింపులు హాస్యాస్పదంగా ఉన్నాయి. వలంటీర్ల మీద విశ్వాసం లేకే వారి మీద నిఘా పెట్టారు. వారిపై ఓ చదువు, సంధ్యలేని మరో క్లస్టర్ ఇన్‌ఛార్జీని నియమించారు. అధికారంలోకి వస్తే వలంటీర్లకు మెరుగైన అవకాశాలు కల్పిస్తామని చంద్రబాబు ఇప్పటికే చెప్పారు. నిజానికి ఈ వలంటీర్లుగా సేవలు కొనగిస్తున్న వారంతా వైకాపా కార్యకర్తలుకాదు. కుటుంబాలు గడవక వేన్నీళ్లకు చన్నీళ్ల తోడైనట్లుగా జీవనం కోసం గతిలేక విధులు నిర్వహిస్తున్నారు. వారి మీద వార్డు మెంబర్ల నుంచి మంత్రుల వరకు పెత్తనం చెలాయిస్తున్నారు. ఈ ఒత్తిళ్ల తట్టుకోలేక గడచిన మూడు సంవత్సరాల్లో యాభైశాతం మంది గుడ్‌బై చెప్పారు.ఇంకా చెప్పాలంటే ఈ అసమర్థ పాలనతో వలంటీర్లతోసహా ఎవరూ సంతోషంగా లేరు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## అందరిని ఆకర్షిస్తున్న ప్లాస్టిక్ దుస్తులు

ప్రధాని మోడీ నిన్నటి రోజున ధరించిన నీలిరంగు జాకెట్ ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అందుకు కారణం ఆ జాకెట్ వాడిపారేసిన ప్లాస్టిక్ బాటిళ్లతో తయారు చేయడం. ఆ జాకెట్ ధరించి ప్రధాని మోడీ పార్లమెంటుకు హాజరు కావడం ప్రపంచఅధినేతలకు స్ఫూర్తిదాయకంకావాలి.ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఈ జాకెట్‌ను ఇండియా ఎనర్జీ వీక్ కార్యక్రమంలో ప్రధానిమోడీకిబహుకరించింది.పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తున్న భారతదేశ ప్రధాని రీసైకిల్ చేసిన బాటిళ్లతో తయారైన వస్త్రం ధరించడం అందరికీస్ఫూర్తిదాయకం. కేవలం28 బాటిళ్లతో ఒక వ్యక్తికి అవసరమైన దుస్తులు తయారు చేయవచ్చని తయారీ సంస్థ తెలిపింది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## పెరుగుతున్న నిరుద్యోగం

దేశంలో,రాష్ట్రంలోనిరుద్యోగంరోజురోజుకూ పెరిగిపోతూ ప్రస్తుతం గత 40ఏళ్లలో కెల్లా గరిష్ట స్థాయికి చేరుకుందన్న సెంటర్ ఫర్ మానిటరింగ్ ఫర్ మానిటరింగ్ ఎకనామీ వారి వార్షిక నివేదికఆందోళన కలిగిస్తోంది. కరోనా సమయంలో మూతబడిన అయిదులక్షలచిన్న,మధ్యతరహా పరిశ్రమలు ఇంతవరకు తెరుచుకోకపోవడం కూడా నిరుద్యోగం పెరిగిపోవడానికి ఒక కారణం. పట్టణాలు,నగరాల్లో నిరుద్యోగశాతంలో పెరుగుదల కనిపించింది. ఈ తరహా పరిణామాలు ఈ మధ్యకాలంలో ఎప్పుడూ లేవని, తక్షణమే నివారణ చర్యలను తీసుకోవాల్సి ఉంటుందన్న నిపుణుల హెచ్చరికలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గ్రామీణ యువతకు నాణ్యమైన విద్య అందేనా?

**ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశిస్తున్నప్పుడు, దానిని నాట కీయంగా మారుస్తున్నప్పుడు, గ్రామీణ విద్య కూడా సాంకేతికతను సముచితంగా ఉపయోగించడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందుతుంది. ఆన్‌లైన్ బోధనను సులభతరం చేసే స్మార్ట్‌తరగ తులు నిర్వహించాలి. తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు బోధించడం కోసం దీనిని ఉపయోగించాలి. గ్రామీణ విద్యకు ఈ-లెర్నింగ్ టెక్నాలజీలు అవసరం. ఇదే కాకుండా గ్రామీణ భారతదేశంలోని విద్యావ్యవస్థలో ఆడియో, వీడియో సమావేశాలు భాగం చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు గాడ్జెట్లు సరిగా లేవు. కాబట్టి విద్యార్థులకు నోట్లు, నోటీసులు ఇవ్వడానికి ఉపా ధ్యాయులకు ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలి.**

దండంరాజు రామచందర్ రావు

భారతదేశానికి గ్రామాలు పట్టుకొమ్మలు, పునాదులు వంటివి కూడా. అలాంటి గ్రామాల్లో ఉన్న యువకులకు ఉచితంగా విద్యాబుద్ధులు నేర్పించే బాధ్యత ప్రభుత్వానిదే. అన్ని దానముల కంటే విద్యాదానం గొప్పది. విద్య లేనివాడు వింత పశువు అను సామెతలు వాడుకలో ఉన్నాయి. అందుకోసం భారతదేశం అంతటా సార్వత్రిక విద్యను విస్తృతస్థాయిలో ఏర్పాటు చేయాలి. ఫలితంగా అధిక యువ జనాభా ఆర్థిక వ్యవస్థకు దోహదకారిగా ఉంటుంది. గత మూడు దశాబ్దాలుగా భారతదేశంలో విద్య చాలావరకు మెరుగుపడింది. చాలా మంది పిల్లలకు పాఠశాలలు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థుల సంఖ్య, హాజరు రెండూ అత్యధిక స్థాయిలో ఉన్నాయి. పిల్లల ఉచిత, నిర్బంధ విద్య (ఆర్‌టిఇ) చట్టం, 2009 విద్యార్థులకు నాణ్యమైన విద్యకు భరోసా కలిగిస్తున్నది. ఈ చట్టం ఫలితంగా అన్ని ప్రాంతీయ, సాంస్కృతిక, సామాజిక ఆర్థిక సంస్థల్లో సవాళ్లు, విస్తారమైన మానవ వనరుల నిజమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడానికి, దేశాన్ని విద్యాపరంగా వెనుకబడి ఉంచకుండా దోహదం చేస్తున్నది. ప్రతి సంవత్సరం దాదాపు 30 మిలియన్ల మంది యువత దేశంలో జోడించబడుతున్నారు. ఏదిఏమైనప్పటికీ భారతదేశం అంతటా సార్వత్రిక విద్యను సాధించకపోతే భారతదేశం అధిక యువజనాభా ఆర్థిక వ్యవస్థకు నిరోధకంగా ఉంటుంది. విద్యను మెరుగుపరచడం అనేది పెట్టుబడికి కీలకమైన అంశం. దాని యువ శ్రామికశక్తిని ప్రభావితం చేయడం ద్వారా స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడానికి దోహదపడుతుంది. ప్రాథమిక విద్యలోని బలహీనమైన పునాది లక్షలాది మంది పౌరుల జీవితాలను, వృత్తిని, ఉత్పాదకతను పెడదారిన నడిపిస్తుంది. జనాభాలో దాదాపు 80 శాతం మంది గ్రామీణంలో నివసిస్తున్నందున అక్కడ విద్యపై ఎక్కువ శ్రద్ధ పెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పాఠశాలలకు హాజరయ్యే గ్రామీణ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఐదవ తరగతి తరువాత చదువుతున్న విద్యార్థులు ఎక్కువ మంది విద్యార్థులు రెండవ తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవలేకపోతున్నారని, సాధారణ గణిత సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని వివిధ నివేదికలు తెలుపుతున్నాయి. అంతేకాకుండా గణితం పఠనం స్థాయి మరింత అతి తక్కువ స్థాయిలో ఉంటున్నది. భారతదేశంలోని గ్రామీణ విద్యావ్యవస్థను పీడిస్తున్న కొన్ని ప్రధాన సమస్యలు నాణ్యత, బోధనా అభ్యాస సౌకర్యాలు, ప్రాథమిక మౌలిక సదుపాయాలకు సంబంధించినవి. ఉపాధ్యాయుల కొరత, గైర్హాజరు, బోధనలో నాణ్యతాలోపం నేరుగా అభ్యాసన ఫలితాలపై ప్రభావం చూపుతుండగా, తరగతి గదులు, బెంచీలు, బ్లాక్‌బోర్డులు, ఆటస్థలాలు,మరుగుదొడ్లు, నీరు మొదలైన వాటిలో పేలవమైన, సరిపోని మౌలిక సదుపాయాలు కూడా నాణ్యమైన విద్యను అందించడానికి, తయారు చేయడానికి ఆటంకం కలిగి



స్తాయి. ఫలితంగా పిల్లలు ఈ పాఠశాలపై ఆసక్తి కనపరచడం లేదు. భారతదేశాన్ని బలమైన దేశంగా మార్చడానికి ప్రాథమిక, గ్రామీణ స్థాయిలలో పునాది వేయాలి. కాబట్టి విద్య,నాణ్యత మొదటి నుండి అద్భుతమైనదిగా ఏర్పరచాలి. బోధనా విధానంలో ప్రతిభను పెంపొందించే విధానాల నుంచి విద్యావ్యవస్థలో పూర్తి సంస్కరణ అవసరం. ఉపాధ్యాయులు విద్యకు వెన్నెముక. ఉత్తమ ఉపాధ్యాయులను నియమించడానికి వారిని నిమగ్నమైన, ప్రేరణంగా ఉంచడానికి, వారిని మరింత జవాబుదారీగా చేయడం ద్వారా వారి గైర్హాజరీని తగ్గించడానికి, వారి నైపుణ్యాలను పెంపుదల చేయడానికి క్రమం తప్పకుండా సేవా శిక్షణ, సామర్థ్యాన్ని పెంపొందించడానికి అన్ని ప్రయత్నాలు చేయాలి. పాఠశాలల్లో ముఖ్యంగా గ్రామాలలో విద్యార్థుల హాజరును మెరుగుపరచడానికి, పాఠశాల పాఠ్యాంశాల్లో పాఠ్యేతర కార్యకలాపాలు, వినోదాత్మక అభ్యాస వ్యాయామాలు ఉండాలి. విద్య, పాఠ్యపుస్తకాలను ఆసక్తికరంగా మార్చాలి. వారి సంస్కృతి, వారి సంప్రదాయాలు, విలువలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు కూడా ఉండాలి. తద్వారా వారికి చదువుపై ఆసక్తి ఏర్పడుతుంది. ఉచిత విద్య ఉన్నప్పటికీ చాలా మంది డ్రాప్-అవుట్ల వెనుక ఉన్న కారణాలను కనుగొనాలి. ఎందుకంటే ఇది పురోగతి రహదారికి ఆటంకంగా ఉంటుంది. విద్య, ప్రాముఖ్యతను వారికి అర్థమయ్యేలా తల్లి దండ్రులకు అవగాహన కల్పించడం ఖచ్చితంగా సహాయకరంగా ఉంటుంది. వీధి నాటకాలు, తల్లిదండ్రులతో త్రైమాసిక ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించడం ద్వారా విద్యార్థి తన జీవితంలో రాణించగలడు. ఆడపిల్లల చదువుకు పెద్దపీట వేయాలి. మన దేశంలో బాలికా విద్య అభివృద్ధి చెందినప్పటికీ ఈ రంగంలో చాలాకృషి చేయాల్సి ఉంది. ఈ డిజిటల్ యుగంలో సాంకేతికత సమాజంలోని ప్రతి అంశాన్ని స్పృశిస్తున్నప్పుడు, దానిని నాటకీయంగా మారుస్తున్నప్పుడు, గ్రామీణ విద్య కూడా సాంకేతికతను సముచితంగా ఉపయోగించడం ద్వారా గొప్పగా ప్రయోజనం పొందుతుంది. ఆన్‌లైన్ బోధనను సులభతరం చేసే స్మార్ట్‌తరగతులు నిర్వహించాలి. తరగతులకు హాజరుకాలేని విద్యార్థులకు బోధించడం కోసం దీనిని ఉపయోగించాలి. గ్రామీణ విద్యకు ఈ-లెర్నింగ్ టెక్నాలజీలు అవసరం. ఇదే కాకుండా గ్రామీణ భారతదేశంలోని విద్యావ్యవస్థలో ఆడియో, వీడియో సమావేశాలు భాగం చేయాలి. పాఠశాలల్లో ఉపాధ్యాయులకు గాడ్జెట్లు సరిగా లేవు. కాబట్టి విద్యార్థులకు నోట్లు, నోటీసులు ఇవ్వడానికి ఉపాధ్యాయులకు ప్రింటర్లు, ల్యాప్‌టాప్‌లు ఇవ్వాలి. సాంకేతికతను ఉపయోగించడం ద్వారా అర్హత లేని ఉపాధ్యాయుల సమస్యను కూడా పరిష్కరించవచ్చు. గ్రామీణ పాఠశాలల్లో డిజిటల్ కంప్యూటర్, ఎయిడెడ్ విద్యను ప్రవేశపెట్టిన ప్రతిచోటా డ్రాపౌట్ రేట్లు చాలావరకు తగ్గాయి. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో అనేక కార్యక్రమాలు గ్రామీణ భారతదేశాన్ని సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన విద్యను అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రయత్నాలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. అత్యవసర భావంతో సరైన పరిష్కార చర్యలు చేపట్టాలి. గ్రామీణ పిల్లలకు మెరుగైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించాలి. తద్వారా వారు దేశ నిర్మాణ ప్రక్రియలో పాల్గొనగలుగుతారు. భావి భారత పౌరులుగా ఎదగడానికి ఎంతో సహాయకారిగా ఉంటుందని అనడంలో సందేహం లేదు. ●

# పేదలకు మరింత భరోసా ఇచ్చిన బడ్జెట్

సంపత్ గడ్డం

తెలంగాణ రాష్ట్రం అంతా ఉత్కంఠగా ఎదురుచూసిన 2023-24 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ దేశం నివ్వెరపోయేలా గర్వంగా ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన కేవలం 9 సంవత్సరాల్లోనే దేశ ప్రపంచ స్థాయి గుర్తింపును అందుకోగలిగింది. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ తీసుకువస్తున్న అనేక సంక్షేమ ఆవిష్కరణలు అనే విషయాన్ని చెప్పవచ్చు. తెలంగాణ రాష్ట్రం అనేక త్యాగాలతో ఏర్పడిన రాష్ట్రం. నీళ్లు, నిధులు నియామకాల విషయంలో విద్య, ఉద్యోగ, రైతాంగాన్ని ఉమ్మడి రాష్ట్రంలో పూర్తిగా నిర్లక్ష్యం జరిగి నామరూపాలు లేకుండా తెలంగాణను విధ్వంసం చేసే ప్రయత్నం జరిగింది. కానీ ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని ఆవిష్కరిస్తున్నారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అనే మాటను సాక్ష్యాత్కరిస్తున్నారు. గ్రామస్థాయి నుంచి అభివృద్ధికి విశేష కృషి జరుగుతోంది. మానవీయ పథకాలలో గుణాత్మక మార్పుకోసం కెసిర్ అహర్నిశలు కృషి చేస్తున్నారనడానికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెటే సాక్ష్యంగా నిలుస్తుంది. కేంద్రం చేయని పని తెలంగాణ చేసి చూపుతుంది. దేశంలో ఉన్న ప్రభుత్వ పెద్దోళ్లకు అండగా నిలిచే ఎన్నికల పద్ధులతో వివక్షకు పాల్పడుతుంది. కానీ తెలంగాణ రాష్ట్రం సబ్బండ వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ పేదలను పెద్దోళ్లుగా నిలిపేలా ఈసారి బడ్జెట్ ఉండడం పేదలకు నిజంగా కొండంత ధైర్యాన్నిచ్చినట్లయింది. గత సంవత్సరం మార్చిలో ప్రవేశపెట్టిన బడ్జెట్ 2లక్షల 56వేల కోట్లు కాగా ఈసారి అదనంగా దాదాపు మూడు లక్షల కోట్లకు దగ్గరగా 2 లక్షల 90వేల 396 కోట్లు ప్రవేశపెట్టి పేదల, బడుగు, బలహీన వర్గాల గుండెలకు అండగా నిలబడింది. సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కొండంత భరోసానిచ్చింది. తెలంగాణ ప్రగతిని ప్రపంచ నలుమూలల వ్యాపింపచేసేలా ఆర్థికభరోసా ఇచ్చింది. తెలంగాణ ఏర్పడిననాటి నుంచి ఓ మోడల్ రాష్ట్రంగా అభివృద్ధి పరుచుకుంటూ సంపదను పెంచుతూ పేదలకు పంచుకుంటూ పోతుంది. ఎటువంటి అంకెల గారడీ లేదు. ఎటువంటి ప్రలోభాలులేవు. ఒకనాడు వ్యవసాయమంటేనే దండగా అని భావించే పరిస్థితులు. కరెంటు కష్టాలు, నీటి సమస్యలతో తల్లడిల్లిన నేల నేడు అన్నపూర్ణగా విరిసిల్లుతుంది. యేటేటా రైతును రాజును



చేసేందుకు బడ్జెట్ ఉంచుతోంది. నాడు ఆత్మహత్యలు కలిగిన తెలంగాణగా ఉంటే నేడు తెలంగాణ రైతన్న దేశానికి అన్నం పెట్టేస్థాయికి ఎదిగారు. ఈసారి రైతాంగానికి కెసిఆర్ పెద్దపీట వేశారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్‌సబ్సిడీలు మాఫీతోపాటు వ్యవసాయానికి 26వేల కోట్లు కేటాయించడంతోపాటు రైతురుణ మాఫీకి ఆరువేల కోట్లు కేటాయించి వారిని అగ్రస్థానంలో ఉంచారు. ఒకనాడు పేదోళ్ల చదవడానికి ఏ అవకాశం లేని తెలంగాణలో నేడు 1002 గురుకులాల ద్వారా ఐదు లక్షల మంది విద్యార్థులు ఇంగ్లీషుమీడియం విద్యనభ్యసించడం పేదోళ్ల ఇళ్లల్లో విజ్ఞానవంతమైన కాంతులు ప్రకాశించేలా కృషి జరుగుతుంది. అందుకోసం మరింత మెరుగైన విద్యాప్రమాణాలు పెంచి రేపటి గుణాత్మక సమాజానికి విద్యనే ప్రధాన ఆయుధం కాబట్టి విద్యాశాఖకు 19వేల 90కోట్లు కేటాయించడం తెలంగాణ విద్యారంగం అతితొందరలోనే ఆధునీకరణ సాధిస్తుందని చెప్పవచ్చు. వైద్యం అందక కార్పొరేట్ వైద్యం చేయించుకోలేని దిక్కులేని పరిస్థితుల్లో నుంచి నేడు సాంకేతిక ప్రమాణాలతో ప్రభుత్వ దవాఖానాల్లో వైద్యం అందుతుంది. వైద్యం,ఆరోగ్య సంక్షేమానికి 12వేల కోట్లు కేటాయించడమంటే ఆరోగ్య తెలంగాణ కోసం ప్రభుత్వం కృషి చేస్తుంది. ముఖ్యంగా దళితుల జీవితాల్లో గుణాత్మక మార్పు తెచ్చే పథకం దళితబంధు. ఒకప్పుడు ట్రాక్టర్, కారు డ్రైవర్లుగా ఉన్న దళితులు నేడు వాటికి యజమానులు అవుతున్నారు. 10 లక్షల యూనిట్‌తో దళితులను వ్యాపారవేత్తలుగా చేయడానికి కృషి ముమ్మరంగా సాగుతోంది. అందుకు 17,700 కోట్ల బడ్జెట్ ఉండడం దళితుల ఆర్థిక అభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఎస్సీల సంక్షేమానికి ఎస్సీ ప్రత్యేకనిధి కింద 36వేల 750 కోట్లు కేటాయించడం శుభపరిణామం. ఎస్టీ ప్రత్యేక నిధి కింద 15వేల 233 కోట్లు, మహిళాశిశు సంక్షేమానికి 2131 కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 2200ల కోట్లు కేటాయించి సబ్బండ వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి గుండె నిబ్బరం ఇచ్చేలా తెలంగాణ సర్కారు మరోసారి రూపకల్పన చేయడం శుభపరిణామం. ఇప్పటికే అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తూ దేశానికి తెలంగాణ దిక్సూచిగా మారింది. తను ఎదుగుతూ ప్రపంచస్థాయి పరిశ్రమలకు తెలంగాణ వేదికగా నిలుస్తోంది. అడుగడుగునా దగాపడ్డ తెలంగాణ నేడు అద్భుత శక్తిగా అవతరిస్తుంది. ఆధునికతతో తెలంగాణ విజ్ఞానవంతంగా రాణిస్తుంది. పల్లెల్లోని ప్రతిభను ప్రపంచస్థాయికి పరిచయం చేస్తూ తెలంగాణ గొప్పశక్తిగా అవతరిస్తున్నది. అసలైన దేశ సంపదగా కృషి చేయాలి. ●

# ఎగువభద్ర నిర్మాణంతో ఎడారి కానున్న రాయలసీమ

డా.యం. సురేష్‌బాబు

బచావత్ ట్రిబ్యునల్ నీటి కేటాయింపులు చేయకున్నా 29.5 టిఎంసి నీటిని వినియోగించుకోవడానికి అప్పర్ భద్ర ప్రాజెక్టు ద్వారా కర్ణాటక ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. కర్ణాటక ఎగువ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమ ఎడారిగా మారుతుంది. ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా గుర్తించడంతో తెలుగు రాష్ట్రాలకు నీటి కష్టాలు తప్పవు. కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటి వనరులకు తీవ్ర ప్రమాదంగా మారింది.నిత్యం కరవులకు గురవుతున్న రాయలసీమ జిల్లా ప్రజలకు కొంతవరకైనా సాగు, తాగునీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టుపైన నిర్మించే 'ఎగువభద్ర' వల్ల రాయలసీమఎడారిగా మారనున్నది. రానున్న ఎన్నికల్లో గెలవడం కోసం రాయలసీమను బలిపెట్టడానికి సిద్ధమై అప్పర్ భద్ర ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నది.రాయలసీమ డిక్లరేషన్ అంటూ హడావుడి చేసిన ఆంధ్ర బిజెపి నాయకులు మౌనముద్రలో ఉన్నారు. రాష్ట్ర నీటి వాటాను, ప్రభుత్వ అభ్యంతరాలను ఏ మాత్రం ఖాతరు చేయకుండా 'అప్పర్ భద్ర'కు అనుమతులు, నిధులు ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం నిరంకుశ చర్యలపై పోరాడాల్సిన వైసిసి, టిడిపి తక్షణ రాజకీయ ప్రయోజనాల కోసం తాపత్రయపడుతున్నాయి. తుంగ,భద్ర నదుల ద్వారా వచ్చే నీటిని తుంగభద్ర డ్యామ్‌లో నిల్వ చేసి అక్కడి నుండి కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటు, ప్రస్తుత తెలంగాణ రాష్ట్రాలకు దామాషా ప్రకారం పంపిణీ జరిగింది. కర్ణాటకలో ప్రస్తుతం భద్రావతి నది పైభాగాన కర్ణాటక పశ్చిమ ప్రాంతంలో అప్పర్ భద్ర మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. తుంగ,భద్ర నదుల నుండి నీటిని తోడుకోవడం ద్వారా కర్ణాటకలోని వెనుకబడిన చిత్రదుర్గ, చిక్‌మగళూరు, దావణగెరె, తుముకూరు జిల్లాల్లో దాదాపు, 2,25,515 హెక్టార్లకు సాగునీరు అందించడానికి ఈ ప్రాజెక్టును డిజైన్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో నికరమైన నీటిని ఈ జిల్లాలకు అందించడం, భూగర్భ జలాలను అభివృద్ధి చేయడం, తాగునీటి కోసం 367 చెరువులను 50 శాతం సామర్థ్యంతో నింపడం ఈ ప్రాజెక్టుప్రధాన లక్ష్యాలుగా కర్ణాటక ప్రభుత్వం నిర్ణయించింది. 2018-19 ధరల ప్రకారం ఈ ప్రాజెక్టు అంచనా రూ. 21,473.67 కోట్లు. ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విన్నవించడం, కేంద్రం ఆమోదించడం జరిగింది. కృష్ణా బేసిన్‌లో భాగంగా ఉన్న తుంగభద్ర డ్యామ్‌పై దిగువనున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల అభిప్రాయాలను,అభ్యంతరాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోలేదు. రెండు దశల్లో పూర్తి చేయనున్న ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి దశలో 17.4 టిఎంసిలు, రెండవ దశలో 29.9 టిఎంసిల నీటిని కర్ణాటక తుంగభద్ర డ్యామ్‌లోకి రాకుండా తోడేసుకుంటుంది. ఆ మేరకు దిగువనున్న హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ కింద ఉన్న ఆయకట్టు పూర్తిగా నష్టపోతుందని ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తీవ్ర అభ్యంతరాలు పెట్టాయి. చట్టాల మీద, ప్రజాస్వామ్య వ్యవస్థ



మీద ఏమాత్రం గౌరవం లేని కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా అప్పర్ భద్ర నిర్మాణానికి సిద్ధమైంది. ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కర్ణాటకలోని కరవుప్రాంతాలను అభివృద్ధి చేయడంకంటే ఈప్రాజెక్టు గురించి నాలుగు జిల్లాల్లో ప్రచారం చేసుకొని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి లబ్ధిపొందడమే ప్రధానఅంశంగా ఉంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగానే సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం జరగడం లేదు. కృష్ణా,తుంగభద్ర నదులలో నీరుఉన్నా ప్రతియేటా రాయలసీమకు కరవు తప్పడం లేదు. ప్రభుత్వాలు ప్రకటనలు, బూటకపు వాగ్దానాలకే పరిమితమయ్యారు. రాయలసీమలోని ఎనిమిది జిల్లాల్లో సిద్ధేశ్వరం అలుగు ఉద్యమం స్ఫూర్తితో చట్టబద్ధ నీటిహక్కుల సాధనకు ప్రజా ఉద్యమం చేసి సిద్ధేశ్వరం అలుగు సాధించేవరకు పోరాడాల్సిన అవసరం ఉంది. దాదాపు శతాబ్దం పాలకుల నిర్లక్ష్యానికి సజీవ సాక్ష్యం. ఫలితంగా రతనాల సీమగా ఉండాల్సిన రాయలసీమ నేడు కరవుసీమగా మారి ప్రపంచం ముందు సాయం కోసం దీనంగా నిలబడిన దైన్యస్థితి. రాయలసీమకు నికరజలాల కేటాయింపులో అన్యాయం జరిగింది. అదే సందర్భంలో 133.7 టిఎంసిలలో కనీసం సగం నీటిని కూడా వాడుకోలేకపోతున్నారు. ప్రాజెక్టుల వారీగా పరిశీలిస్తే తుంగభద్ర హైలెవల్ కెనాల్‌కి ఉన్న 32.5 టిఎంసిలలో 17,18 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. ఎల్‌ఎల్సీ 29.5 టిఎంసిలలో 11 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. కెసి కెనాల్‌కు 39.9టిఎంసిలు ఉండగా ప్రభుత్వం కాకి లెక్కలుచెప్పి 50,60టిఎంసిలు డ్రా అవుతున్నట్లు చూపిస్తున్నారు. కాని వాస్తవంలో 15 టిఎంసిలు మాత్రమే వాడుకుంటున్నారు. భైరవానితిప్ప 4.9 టిఎంసిలలో కేవలం 0.5 టిఎంసిలు వాడుకుంటున్నారు. ఎస్‌ఆర్బీసీలో 19 టిఎంసిలు ఉన్నా అందులో ఉపయోగించుకుంటున్నది 7,8 టిఎంసిలు మాత్రమే. స్థూలంగా చెప్పాలంటే రాయలసీమకు అధికారికంగా హక్కుగా ఉన్న 133.7 టిఎంసిలలో దాదాపు సగం అంటే 65 టిఎంసిలను వాడుకోవడం లేదు. దీని ఖరీదు వరిపంట అయితే కనీసం 5,6లక్షల ఎకరాలు, అదే డ్రిప్ లాంటి వ్యవసాయం అయితే 13లక్షల ఎకరాలు పంట నీటిని వాడుకోలేని పరిస్థితి. ఇవికాక శ్రీశైలంలోని క్యారి ఓవర్ కింద 60 టిఎంసిలు, పట్టిసీమ నిర్మాణం ద్వారా 45 టిఎంసిలు, పులిచింతల ద్వారా ఒప్పందం మేరకు 54 టిఎంసిలు, వాడుకోవాలి. అంటే దాదాపు 159టిఎంసి ఇంకా రాయలసీమ వాడుకోవడానికి అవకాశం ఉంది. అధికారికంగా ఉన్న 133.7 టింఎసిలనే వాడుకునే ఏర్పాట్లు లేనప్పుడు ఇంకా అవకాశం ఉన్న 159 టిఎంసిలను ఎలా వాడుకోవాలి. నీటి నిల్వ చేసుకునే ఏర్పాట్లు తగినంతగా సీమలో లేవు.అవకాశం ఉన్న శ్రీశైలంలో 854 అడుగుల ఎత్తుకు నీటిని ఉంచకుండా 69 జిఓ ద్వారా 834 అడుగుల వరకు నీటిని కృష్ణాడెల్టాకు తీసుకువెళ్లుతుండడం వలన సీమకు నీటి కష్టాలు వచ్చాయి. అందుకే జి.ఓ 69ని రద్దు చేసి శ్రీశైలం నీటి మట్టాన్ని 854 అడుగులు ఉండేలా చూడాలి. శ్రీశైలంకి 86 కిలోమీటర్ల పైన 860 అడుగుల ఎత్తులో సిద్ధేశ్వరం అలుగును నిర్మించాలి. సీమపైన ఇతర రాష్ట్రాలు ప్రాజెక్టులు కడుతున్నాయి. అవి తర్వాత కాలంలో నికర జలాల ప్రాజెక్టులుగా మారిపోతే సీమకు నీటిమీద కనీస హక్కుకోల్పోతుంది. శ్రీశైలం ప్రాజెక్టు నిల్వ సామర్థ్యం పూడికవల్ల 140 టిఎంసిలు తగ్గింది. శ్రీశైలం భద్రత రీత్యా ఒత్తిడి తగ్గించాల్సిన అవసరాన్ని సిడబ్ల్యూసి ఎప్పుడో గుర్తించింది. పోలవరం పూర్తి అయితే కృష్ణాడెల్టా అవసరం తీరుతుంది. కనుక రాయలసీమ శ్రీశైలం నీటిని వినియోగించే అవకాశాలు తక్కువ. తెలంగాణకు నాగార్జున సాగర్ ద్వారా99.5 టిఎంసిల నీటిని శ్రీశైలం నుంచి నీరు తీసుకునే హక్కు ఉంది. ప్రారంభంలో ఆ నీటిని తీసుకుంటే కనీస నీటి మట్టం నిర్వహణ సాధ్యంకాదు. అందువలన రాయలసీమ నీటి అవసరాలకు సిద్ధేశ్వరం ఖచ్చితంగా కీలకం. దాన్ని సాధించుకోవడం రాయలసీమ ప్రజల కర్తవ్యం. ●

# రాష్ట్రానికి అమరావతే రాజధాని కేంద్రమే స్పష్టం చేసింది

-తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు

**మంగళగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** కేంద్రం శివరామకృష్ణ కమిటీ నివేదికను రాష్ట్రానికి పంపామని అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ఎంపికచేసిందని కేంద్రం సుప్రీంకోర్టుకు ఇచ్చిన అఫిడవిట్‌లో స్పష్టంచేసిందని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాన్ని ఆమోదించామని కేంద్రం ప్రకటించిందని కానీ ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం తమను సంప్రదించకుండానే మూడు రాజధానులు చట్టం తెచ్చిందని కేంద్రం అఫిడవిట్‌లో స్పష్టంగా తెలిపిందన్నారు. వైకాపా ఎంపి విజయసాయిరెడ్డి పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్రం ఈ విషయాన్ని చెప్పిందని చంద్రబాబు గుర్తుచేశారు. మంగళగిరిలోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోఆయన మాట్లాడుతూ సీఎం జగన్ ఆ పార్టీ నేతల తీరుచూస్తే ఊసరవెల్లి కూడా సిగ్గుపడుతుందని తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తారు. రాష్ట్రానికి రెండు కళ్ళు లాంటి అమరావతి, పోలవరం దెబ్బతీశారని మండిపడ్డారు. అధికారంలోనికి రాకుమందు తాడేపల్లిలో ఇల్లు కట్టుకొని జగన్ ఏం చెప్పారు. అమరావతి రాజధానిగా ఉంటుందని అమరావతిని తెలుగుదేశం పార్టీ కంటే మిన్నగా అభివృద్ధి చేసి తీరుతామని చెప్పారా లేదా అని నిలదీశారు. రాజధానిపై చట్టం చేయడానికి వీల్లేదని హైకోర్టు కూడా స్పష్టంచేసిందని, ఏపి. పునర్విభజన చట్టం అందులో రాజధానిని ఏ విధంగా చేయాలో స్పష్టంగా పేర్కొందని చెప్పారు. విభజన చట్టం సెక్షన్‌లో 5లో రాజధానిపై స్పష్టంగా ఉన్నా, మూడు రాజధానులపై శాసనసభలో బిల్ పాస్ చేశారని కౌన్సిల్‌లో నానా యాగీ చేశారని దుర్భాషలాడారని మండిపడ్డారు. మూడు రాజధానుల బిల్లును కౌన్సిల్ సెలెక్ట్ కమిటీకి పంపిస్తే...వైసీపి ప్రభుత్వం కౌన్సిల్ రద్దుకు సైతం తీర్మానం చేశారని ఆ తర్వాత కౌన్సిల్ రద్దు తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారని ఎద్దేవ చేశారు. రాజధాని కోసం 29వేల మంది రైతులు 34వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ఇచ్చారని అమరావతి రాజధానిపై 11,395కోట్లు ఖర్చుపెడితే జగన్ ప్రభుత్వం అమరావతిపై విషం జిమ్మిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాజధాని రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం వరకు పాదయాత్ర చేస్తే ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్ని ఇబ్బందులు పెట్టారన్నారు. లేని అధికారాన్ని ఆపాదించుకొని జగన్ రాజ్యాంగ విరుద్దంగా వ్యవహరిస్తున్నారని చంద్రబాబు నాయుడు విమర్శించారు. ఒక సైకో వల్ల రాష్ట్రం నాశనం కావడానికి వీల్లేదని చంద్రబాబు తేల్చి చెప్పారు. ప్రజాధనం దుర్వినియోగం చేసిన జగన్‌పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమరావతిపై వైకాపా చేసిన ఆరోపణలను అన్ని అసత్యాలని తేలిపోయిందన్నారు. అమరావతి నిర్మాణం ముందుకు సాగిఉంటే పన్నుల రూపేణా రాష్ట్రమంతటికి ఆదాయం వచ్చి ఉండేదని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి మభ్యపెట్టడంలో దిట్టని, దోచుకోవడంలోఅనకొండ అని ధ్వజమెత్తారు. ఇప్పటికే రూ. 45వేల కోట్లు కాజేసి గంజాయి రాజధానిగా విశాఖను మార్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పోలవరాన్ని నిర్వీర్యం చేసి గోదావరిలో ముంచేశారని దుయ్యబట్టారు. రుషికొండకు కూడా బోడిగుండు కొట్టించిన ఘనుడు జగన్ అని విమర్శించారు. విభజన చట్టం వల్ల ఏపికి జరిగిన నష్టం కంటే జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక జరిగిన నష్టమే ఎక్కువ అని వ్యాఖ్యానించారు. విధ్వంసక చర్యల వల్ల మళ్ళీ కోలుకోలేని విధంగా రాష్ట్రాన్ని చేశారని ఆక్షేపించారు. రోజు గడిస్తేచాలు అన్నట్లు వైకాపా ఎమ్మెల్యేలు బానిసలుగా బతుకుతున్నారని ఎద్దేవ చేశారు. ప్రజాక్షేత్రంలో జగన్‌రెడ్డిని దోషిగా నిలబెట్టి తీరుతామని చంద్రబాబు స్పష్టంచేశారు. అనంతరం సైకో చేతిలో రాష్ట్ర రాజధాని పేరిట వివిధ సందర్భాల్లో అమరావతిపై జగన్ చేసిన పలు ప్రసంగాల వీడియోలను మీడియా సమావేశంలో చంద్రబాబు నాయుడు ప్రదర్శించారు.



# విజయవాడ వార్త




## బాపట్ల సూర్యలంక బీచ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా

-విశాఖ బీచ్ తరువాత రెండవ స్థానంలో సూర్యలంక బీచ్

**బాపట్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త :** బాపట్ల సూర్యలంక బీచ్‌ను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిశాఖా మంత్రి ఆర్‌కె రోజా అన్నారు. మండల పరిదిలోని సూర్యలంక సముద్రతీరంలో గురువారం పర్యాటశాఖ మంత్రి రోజా పర్యటించి తీరం అభివృద్ధికి తీసుకోవల్సిన చర్యలను అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ సూర్యలంక బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్దుతూ మంరితగా అభివృద్ధి చేస్తానన్నారు. పర్యాటకులను అకర్షించడానికి అహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామన్నారు. సూర్యలంక అభివృద్ధి పనులకు త్వరలో భూమి పూజ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం బీచ్ తరువాత రెండవ స్థానంలో సూర్యలంక బీచ్ ఎంతో ప్రాచుర్యం పొందిందన్నారు. సూర్యలంక బీచ్ లో పర్యాటకులు ధైర్యంగా స్నానాలు అచరించడానికి సురక్షితమైనదన్నారు. సెలవు దినాల్లో సుమారు 15 వేల మందికి పైగా పర్యాటకులు తీరానికి వస్తుంటారన్నారు.



కార్తిక మాసంలో సుమారు 2 లక్షలకు పైగా భక్తులు, పర్యాటకులు వస్తుంటారని అమె తెలిపారు. ఈ నేపధ్యంలో సూర్యలంక తీరాన్ని మరింత పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 3 ఏకరాల విస్తీర్ణంలో 34 గదులతో రిసార్ట్ నడుపుతున్నామన్నారు. హైదరాబాద్ వంటి నగరాలనుంచి కూడా సూర్యలంక తీరానికి ప్రజలు అధికంగా వస్తున్నారన్నారు. పర్యాటక ప్రాంతాలను ప్రవేటు భాగస్వామ్యంతో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. పర్యాటక కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయిలో సమీక్ష జరిగిందన్నారు. దానిలో భాగంగానే అన్ని పర్యాటక ప్రాంతాలకు వెళ్ళి క్షేత్ర స్థాయిలో నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. త్వరలో విశాక పట్నంలో టూరిజం సమ్మెట్ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామన్నారు.

పర్యాటక ప్రాంతాల్లో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తూ అభివృద్ధి చేయడానికి ప్రవేటు సంస్థలను భాగస్వాములను చేస్తున్నామన్నారు. సూర్యలంక బీచ్ వద్ద పర్యాటకశాఖకు 8 ఏకరాల భూమి ఉందన్నారు.

ఈ భూమిలో బహుళజాతీ హోటల్‌లు ఏర్పాటు చేసే విధంగా ప్రణాళికలు రూపోందిస్తున్నామన్నారు. కోవిడ్ కారణంగా గడిచిన రెండు సంవత్సరాలుగా ప్రపంచమంతా పర్యాటక రంగం కుదేలు అయిందన్నారు. ప్రజలు ఇప్పుడిప్పుడే పర్యాటక ప్రాంతాలను సందర్శిస్తున్నారని అమె తెలిపారు. సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. దేశంలో అన్ని రాష్ట్రంల కంటే మన రాష్ట్రం 5వ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పర్యాటకశాఖ ఏడి మల్లిరెడ్డి, ఆర్‌డి శ్రీనివాసరెడ్డి, జిల్లా పర్యాటకశాఖ ఇన్‌చార్జ్ పి. సురేష్, అర్డీవో జి. రమేష్, డిఎస్పీ ఆతిన శ్రీనివాసరావు, రూరల్ వేణుగోపాల్‌రెడ్డి, రూరల్ ఎస్ఐ వెంకటప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## వెలగపూడిలో ఘనంగా వీరభద్రస్వామి ఆలయ ప్రతిష్ట వేడుక

**తుళ్లూరు, డిసెంబర్9, ప్రభాతవార్తః** తుళ్లూరు మండల పరిధిలోని వెలగపూడి గ్రామంలో వీరభద్రస్వామి ఆలయ ప్రతిష్ట వేడకలు ఘనంగా జరిగాయి. ఫిబ్రవరి 6వ తేదీ నుంచి ప్రారంభమైన వేడుకలు 9వ తేదీతో ముగిసాయి. గురువారం ఆలయంలో విగ్రహా ప్రతిష్ట సందర్భంగా వేద మంత్రోచ్చారణల మధ్య వైభవంగా పలు పూజలు నిర్వహించారు. భక్తులు భారీ ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ కిషోర్ తెలిపారు. సుమారు 10 వేల మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్టు పేర్కొన్నారు.



## ఎడ్యుకేషన్ ఎక్స్‌పో 2023 ఘనవేడుకలు

**విజయవాడ, జనవరి 9, ప్రభాతవార్త :** విజయవాడ, బెంగుళూరుకు చెందిన "రియో", "క్యూజర్" టెక్నాలజీస్ సంస్థలు సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 9, 10 తేదీల్లో ఎడ్యుకేషన్ ఎక్స్‌పో 2023 నిర్వహించనున్నారు. ఆ క్రమంలో గురువారం వేదిక కళ్యాణ మండపంలో ఇస్కాన్ ప్రెసిడెంట్ చక్రదరి దాస్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్ధులు మంచి వ్యక్తిత్వం, సమర్ధతను కలిగి ఉన్నత శిఖరాలు అధిరోహించి సమాజానికి తన వంతు సేవ చేయడానికి ఉన్నతస్థాయిలో స్థిరపడాలంటే కాలానుగుణంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడించి, నాణ్యమైన విద్యను అందించే సంస్థల ఎంపిక చాలా కీలకమన్నారు. ఉన్నత విశ్వ విద్యాలయాలుగా పేరొందిన బెంగుళూరుకు చెందిన ఎంఎస్ రామయ్య విశ్వవిద్యాలయం, నిట్టి మీనాక్షి, సిఎంఆర్ విశ్వ విద్యాలయం, ఆచార్య వంటి ప్రముఖ సంస్థలను ఒక వేదికపైకి తీసుకొచ్చి విద్యార్థుల కెరీర్ గైడెన్స్‌కు ఎడ్యుకేషన్ ఎక్స్‌పో నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం సంస్థల మేనేజింగ్ డైరెక్టర్లు వినయ్ రమేష్, సతీష్‌లు ఈ ఎక్స్‌పోలో 20పైగా విద్యా సంస్థలు పాల్గొన్నాయని, అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో శారదా కాలేజి జిఎం జీవి రావు, శ్రీ కృష్ణ అకాడమీ డైరెక్టర్ బికె దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.




# 5 కోట్ల ఆంధ్రులను మోసం చేస్తున్న వైకాపా

### మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు

**వినుకొండ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** రాజధాని విషయంలో సీఎం జగన్మోహన్‌రెడ్డి ఐదు కోట్ల ఆంధ్రులను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి, తెదేపా నాయకులు పత్తిపాటి పుల్లారావు, పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. స్థానిక జీ.వీ నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ విభజన చట్టంలోని సెక్షన్ 5,6 ముడిపడి ఉందని రాజధాని మౌలిక వస్తువుల నిమిత్తం సెక్షన్ 94 ప్రకాశం ఏపీకి కేంద్ర ప్రభుత్వం రూ. 2,500 కోట్లు విడుదల చేసినట్లు అఫిడవిట్‌లో పేర్కొందన్నారు. రాజధాని కేసు నడుస్తుండగానే సీఎం జగన్ రాజధాని విశాఖకు తరలిస్తున్నానంటూ వ్యాఖ్యలు చేయడం కోర్టు ధిక్కరణ అని అన్నారు. న్యాయస్థానాలు, చట్టం అంటే జగన్‌రెడ్డికి గౌరవం లేదన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించని వ్యక్తి సీఎంగా కొనసాగే హక్కు లేదన్నారు. దోచుకున్న భూములు దాచుకోవడానే రాజధాని విశాఖకు తరలిస్తున్నారని విమర్శించారు. సీఎం జగన్ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల వాగ్ధానాలు విస్మరించి విచ్చలవిడి పాలన చేస్తున్నారని ప్రజలను దారుణంగా మోసం చేశారన్నారు. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉందని ముందస్తు ఎన్నికలకు వెళ్లేందుకు సిద్దమయ్యారని అన్నారు. బాబాయి హత్య కేసులో జగన్‌రెడ్డి కుటుంబానికి ముడిపడి ఉందని సీబిఐ కేసులో ఒకవైపు, సొంతపార్టీలో తిరుగుబాటు మరోవైపు జరుగుతుండటంతో ముందస్తు ఎన్నికలకు సిద్ధమైనట్లు తెలిసిందన్నారు. మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో బెదిరింపు పాలన సాగుతుందని ప్రశ్నించిన వారికి పథకాలు, పెన్షన్లు కట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు సమస్యలు తెలిపేందుకు కూడా అవకాశం లేని దుష్ట పాలన సాగుతుందన్నారు. దోపిడి, ఇసుక, మద్యం, రేషన్ మాఫియా యదేచ్ఛగా కొనసాగుతుందన్నారు. సమావేశంలో తెదేపా నాయకులు ముత్తినేని ఏడుకొండలు, మక్కెన కొండలు, ఆకుమల్ల ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



## న్యాయస్థానం ఉత్తర్వుల ప్రకారం అక్రమ నిర్మాణం తొలగింపు

**విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

న్యాయస్థానం ఉత్తర్వుల ప్రకారం సయ్యద్ గులాబ్ వీధిలో నిర్మించిన అదనపు అక్రమ నిర్మాణాలను మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది, చీఫ్ సిటీ ప్లానర్, డిప్యూటీ సిటీ ప్లానర్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌ల అధ్వర్యంలో గురువారం తొలగింపు ప్రక్రియ చేపట్టినట్లు కార్పొరేషన్ అధికారులు తెలిపారు.

## జీవవైవిధ్యంపై సమగ్ర పరిశోధనలు జరగాలి

- జాతీయ సదస్సులో వీసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** ప్రపంచంలోని వివిధ రకాల జీవులపై, జీవవైవిధ్యంపై సమగ్ర పరిశోధనలు జరగాలని ఏఎన్‌యు వైస్- ఛాన్సలర్ ఆచార్య పి. రాజశేఖర్ సూచించారు. వర్సిటీలోని జువాలజీ అండ్ ఆక్వాకల్చర్ విభాగం ఆధ్వర్యంలో "ఇమ్యూనిటీ, ఆక్వాటిక్ టాక్సికాలజీ అండ్ బయోడైవర్సిటీ" అనే అంశంపై రెండు రోజుల యూజిసి జాతీయ సదస్సు గురువారం ప్రారంభమైంది. సదస్సు ప్రారంభకార్యక్రమానికి సదస్సు డైరెక్టర్ ఆచార్య కె. సునీత అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న వీసి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ జీవవైవిధ్యం మనగలగాలంటే కాలుష్యంలేని పర్యావరణం అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యత నేటి సమాజంపై ఉందన్నారు. ప్రతీ వ్యక్తికి రోగనిరోదక శక్తి అవసరమని దానికి జీవవైవిధ్యం పునాధిగా ఉండాలన్నారు. తినే ఆహారం, తాగే నీరు నుంచి ప్రతీది కలుషితం అవుతున్న రోజుల్లో మనం జీవిస్తున్నామని వాటిని మార్చుకుంటే మానవజాతి మనుగడ సాధ్యమౌతుందని అభిప్రాయపడ్డారు. పరిశోధకులు, విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నూతన పరిశోధనలపై దృష్టిసారించాలన్నారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఐఐసిటి నుంచి డా॥సిస్ట్లా రామకృష్ణ మాట్లాడుతూ సైన్స్ అండ్ టెక్నాలజీ అభివృద్ధిపై పురోగతి సాధించాలన్నారు. మంచి ఆరోగ్యం, ఆహారపు అలవాట్లు, రోగనిరోదక శక్తిని పెంపొందించుకునేందుకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలన్నారు. హెసియూకు చెందిన డా॥ఎ. బిందు మాధవ రెడ్డి, హెచ్‌సివి నుంచి వచ్చిన డా॥పి. అనిల్‌కుమార్, విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన డా॥కె. శ్రీకాంత్, డా॥ఎన్. ఎస్. సంపత్‌కుమార్, డా॥పి. జాన్ డగ్లాస్, డా॥సి. హెచ్. అంజనీదేవి తదితరులు వారి పరిశోధనలను వివరించారు. సదస్సు డైరెక్టర్ ఆచార్య సునీత మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సదస్సుకు వివిధ రాష్ట్రాల నుంచి వందకు పైగా పరిశోధనా పత్రాలు వచ్చాయన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో పరిశోధకులకు, విద్యార్థులకు పరిశోధనా ఆలోచనలను పెంపొందించే విధంగా పరిశోధనా పత్రాలు వచ్చాయని వాటిపై చర్చాగోష్టి జరిగిందన్నారు. ఈ సదస్సులో రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, విభాగం అధ్యాపకులు సింహాచలం, పి. వి. కృష్ణ, పద్మావతి, సుమంత్‌కుమార్, జగదీష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




## మాలవీయ సంకల్పం, ధైర్యం స్ఫూర్తిదాయకం

: సిపి క్రాంతి రాణా టాటా

**విజయవాడ క్రైం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

మహిళా సాధికారత, మహిళా భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడానికి గత సంవత్సరం నవంబర్ 1న మధ్యప్రదేశ్ నుండి ఆల్ ఇండియా సైకిల్ టైర్ ప్రారంభించి 25వేల కిలోమీటర్లు పూర్తి చేయాలనే సంకల్పంతో ఇప్పటి వరకు ఎనిమిది రాష్ట్రాల్లో ఎనిమిది వేల కిలోమీటర్లు తిరిగి ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ నగరానికి చేరుకున్న సైకిల్ టూరిస్ట్ ఆష మాలవీయ సంకల్పం, ధైర్యం స్ఫూర్తిదాయకమని విజయవాడ పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. గురువారం ఆయన తన కార్యాలయం వద్ద ఆష మాలవీయ సైకిల్ యాత్రను విజయవాడ నుండి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సైకిల్ యాత్ర నేడు ఆంధ్ర నుండి తెలంగాణ రాష్ట్రం లోకి వెళ్తుందన్నారు. దిశా యాప్‌ను ఆమె చేత డౌన్‌లోడ్ చేయించామని, మహిళా భద్రత గురించి, మహిలలపై జరిగిన నేరాలకు పడిన శిక్షల గురించి ఆమెకు తెలియచేశారు. రాష్ట్రంలో మహిళల భద్రత కోసం తీసుకుంటున్న చర్యల గురించి ఆమెకు వివరించగా, దానిపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టూరిస్ట్ ఆష మాలవీయ మాట్లాడుతూ నవంబర్ 1న భోపాల్‌లో సైకిల్ యాత్ర ప్రారంభించానని, ఇప్పటి వరకు ఏపీతో సహా 8 రాష్ట్రాల్లో, 8వేల కిలోమీటర్లకు పైగా సైకిల్ యాత్రను పూర్తి చేసానన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అద్భుతంగా ఉన్నాయన్నారు. దిశా యాప్ వలన ఆపదలో ఉన్న వారికి క్షణాల్లోనే సాయం అందుతుందని, తాను కూడ దిశా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నానన్నారు. దిశా యాప్ లోగో కల్గిన టీ షర్ట్ ధరించి తాను సైకిల్ యాత్ర చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిపి విశాల్‌గున్ని, ఎస్‌బి ఏడిసిపి సిహెచ్ లక్ష్మీపతి, ఏఆర్ ఏడిసిపి కె. శ్రీనివాసరావు, ఏసిపిలు, సిపిఓ, మహిళా సిబ్బంది, మహిళా పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎ కొండూరు లో దగ్గు జలుబు జ్వరాలతో ప్రజల హైరానా

**ఎ కొండూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం ఎ కొండూరు మండలంలో అనేక మంది దగ్గు, జలుబు జ్వరాలతో బాధపడుతున్న సంబంధిత వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని బాధితులు ఆరోపించారు. ఎ కొండూరు, కంభంపాడు, చీమలపాడు, రామచంద్రాపురం, కోడూరు, గొల్లమందల, పోలిశెట్టిపాడు, వల్లంపట్ల తదితర గ్రామాల్లోని ప్రజలకు దగ్గు, జలుబు, జ్వరాలు సోకి జ్వర పీడితులుగా మారి ఆర్‌ఎంపి డాక్టర్ల వద్ద ట్రీట్‌మెంట్ తీసుకుంటూ ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ నష్టపోతున్నా గ్రామాల్లోని సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గాని, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారని దళిత, గిరిజన, బిసి, మైనార్టీ వర్గాల ప్రజలు బాధితులు విమర్శించారు. ఇకనైనా ఈ మండలంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 14న అతావుల్లా బాబా దర్బార్‌లో రజ్జబ్-ఖీర్-పూరీ పవిత్ర నియాజ్ ప్రసాదం వితరణ

**ఎ కొండూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే నఖీబుల్ ఔలియా సూఫీ ముహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ సాబ్రీ అల్ బొగ్దాది బాబా దివ్య ఆశీస్సులతో (ర.అ) చీమలపాడు దర్గా షరీఫ్, ఎఎంటికె దర్బార్, బాబె ఎ-బాగ్దాద్‌లో ఈ నెల 14న రజ్జబ్ నెల సందర్భంగా 5 తరాలుగా క్రమం తప్పకుండా భక్తి ప్రపత్తులతో అత్యంత నియమనిష్టతో నిర్వహిస్తున్న సయ్యదినా హజరత్ ఇమామె జాఫర్ సాదిఖ్ (ర.అ) వారి పవిత్ర నియాజ్ సమారాధన పవిత్ర కార్యక్రమాన్ని ఈ నెల 14న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఖీర్ పూరీ పాయసం కజ్జికాయల పవిత్ర మహాప్రసాదం వితరణ జరుగుతుందని పీఠాధిపతి ముహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ గురువారం ప్రభాత'వార్త'కు తెలిపారు. ఈ పవిత్ర ఖీర్ పూరి నియాజ్ కార్యక్రమంలో కులమతాలకతీతంగా అతావుల్లా బాబా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు తీర్చుకుని బాబా దివ్య సమాదిని సందర్శించి బాబా వారి ఆశీస్సులు పొందుతారని ఉబయ తెలుగు రాష్ట్రాలతో పాటు మరికొన్ని రాష్ట్రాలకు చెందిన పాల్గొనే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సజ్జాదానషీన్ (పీఠాధిపతి) ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ తెలిపారు. ప్రముఖ వాస్తుశాస్త్ర నిపుణులు జాఫర్ షరీఫ్, బొగ్దాది, తాజ్ ఖాదరీబాబు తదితరులు పాల్గొన్నారు.


## అగ్నిప్రమాద కేంద్రం ఏర్పాటు చేయండి మహాప్రభో

**చాట్రాయి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని పది సంవత్సరాలు క్రితం అప్పటి ప్రభుత్వం స్థల సేకరణకూడా చేసింది. కాని నేటి వరకు కలగానే మిగిలిపోవటంపై పలు విమర్శలు వ్యక్తమవుతన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న సమయంలోనే అప్పటి హోంశాఖామాత్యులు సబితా ఇంద్రారెడ్డి ప్రతి మండల కేంద్రంలో అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటమే కాకుండా స్థానిక ఎమ్మెల్యేలకు స్థల సేకరణ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. దీనితో అప్పటి నూజివీడు శాసన సభ్యులు డాక్టర్ చిన్నం రామకోటయ్య స్థలం కేటాయింపు చేయాల్సిందిగా తహిశిల్దారును కోరారు. దీనితో తహిశిల్దారు కార్యాలయం పక్కనే పది సెంట్లు భూమిని కేటాయిస్తూ లిఖితపూర్వకంగా వ్రాశి ఇచ్చారు. కాని నేటి వరకు అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు ఊసేలేకుండా పోయింది. చాట్రాయి మండలంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవటం వల్ల నిరుపేదల అవస్థలు వర్ణణాతీతంగా మారాయి. మండలంలో మారుమూల గ్రామంలో ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగితే 20 నుండి 25 కిలోమీటర్లు దూరంలో ఉన్న విస్సన్నపేట నుండి రావల్సివస్తోంది. దీనితో అగ్నిప్రమాదం ఉధృతమై ఆస్తినష్టం భారీగా జరుగుతోంది. అదేవిధంగా చాట్రాయి మండలంలో ఇటీవల కాలంలో నాలుగు గ్రామాలలో అగ్నిప్రమాదం జరగ్గా తీవ్రనష్టం వాటిల్లింది. కళ్లముందే అగ్నికి ఆహుతి అయిపోతున్నా ఏమి చేయలేని నిస్సాహపరిస్థితిలో నిరుపేదలు ఉండిపోవల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికీ పూరిగుడెసెల్లో వేలాదిమంది కుటుంబాలు జీవనం సాగించు చున్న కుటుంబాలు అనేకం. నిత్యం వారందరు కట్టెల పొయ్యలమీద అన్నం వండుకోవటం వల్ల కూడా ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఇటీవల కాలంలో విద్యుత్ షార్టు సర్క్యూట్ వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయి. కాగా ఇప్పటికైనా ఉన్నతాదికారులు, నూజివీడు శాసనసభ్యులుమేకా ప్రతాప్ అప్పారావు ప్రస్తుతం బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలలో సభ దృష్టికి తీసుకు వెళ్లి జిల్లాకు మారుమూల మండలమైన చాట్రాయి ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సిబ్బందికి అన్ని విధాల సహకారం అందిస్తాం

**విజయవాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

సిబ్బంది సమస్యల నివారణకు తన వంతు సహకారం అందిస్తానని డిటిసిప(డైరెక్టర్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అధికారిణి) ఆర్. విద్యుల్లత హామీనిచ్చారు. గురువారం ఎపి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ టెక్నికల్ అఫీషియల్స్ అసోసియేషన్ -2023 డైరీని ఆమె తన చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘ సభ్యులు సిబ్బందితో పాటు, మినిస్టీరియల్ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలన్నారు. తాను కూడ సిబ్బంది సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు కె. హరిదాస్, డి. అబ్దుల్ సత్తార్, అడిషనల్ డైరెక్టర్లు వి. సునీత, శ్రీనివాసులు, జోనల్ అధ్యక్షులు వసీం బేగ్, డైరీ కమిటీ చైర్మన్ డి. కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ఖాజీపేటలో ఇదేమి కర్మ మన రాష్ట్రానికి

**తెనాలి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాల పట్ల నిరసన గళంతో ప్రజల్లోకి వెళుతున్న తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇదేమి కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని తెనాలి మండలం ఖాజీపేట గ్రామంలో గురువారం నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పార్టీ శ్రేణులతో గ్రామంలోని



ఇంటింటికి వెళ్ళి నేటి రాష్ట్ర పాలకుల తీరుతెన్నుల పట్ల ప్రజాభిప్రాయ డ్లికరేషన్‌ను సేకరిస్తూ పాలకుల కుటిల నీతిని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి టిడిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో అర్హతకల ప్రతి గడపకు సంక్షేమపథకాలు

**అమృతలూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పాలనలో అర్హతకల ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున తెలిపారు. గురువారం మండల పరిధిలోని ఇంటూరు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి వీరభద్ర శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. గడప గడపకు మన ప్రభుత్వలో ప్రతి కుటుంబంలో సంక్షేమ పథకాల గురించి అడిగి తెలుసుకున్నారు.



ప్రతి కుటుంబంలో గడచిన 3 సంవత్సరాల కాలంలో జరిగిన సంక్షేమాన్ని గురించి ప్రత్యేక కరపత్రాన్ని అందించి వివరించారు.ప్రజా సమస్యలను ఆయన అడిగి తెలుసుకుంటూ సమస్యల పరిష్కారానికి వెంటనే అధికారులు పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్,సర ్పంచ్ మొర్ధు జీవమణి, ఎంపిటిసి 1 తుమ్మ వెంకటరెడ్డి, ఎంపిటిసి 2 ఆనందకుమారి, మాజీ సర్పంచ్ బట్టు మోషే, రాష్ట్ర లీగల్ సెల్ సెక్రటరీ గుమ్మడి రావిరాజ్, సొసైటీ ప్రెసిడెంట్ కె శంకర్‌రెడ్డి , కృష్ణరెడ్డి, సాంబిరెడ్డి, రాఘవరెడ్డి, ముత్తారెడ్డి, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు, నాయకులు, సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిపి మండల్ విగ్రహ ఏర్పాటును తిరస్కరించడం అన్యాయం

**మంగళగిరి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మంగళగిరిలో బిపి మండల్ విగ్రహ ప్రతిష్టాపనకు పర్మిషన్ ఇవ్వకుండా జివోఎంఎస్ నెం.18 తేది 18-2-2013అనే సాకుతో తిరస్కరించడాని ్న బిపి మండల్ చైతన్య వేదిక అధ్యక్షులు తోట శివరామ్‌ప్రసాద్ యాదవ్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా తోట శివరామ్ ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఈ వైసీపీ ప్రభుత్వానికి బిసిలు అంటే ఎంత చిన్నచూపో అర్ధమవుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు.మంగళగిరిలో ఎన్ని విగ్రహాలకు పర్మిషన్ ఉన్నదో



చెప్పాలని ఈ సందర్భంగా డిమాండ్‌చేశారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2013నుంచి ఇప్పటి వరకు ఎన్ని విగ్రహాలు అనుమతి తీసుకొని నిర్మించారో చెప్పాలని కోరారు.ఒబిసిలకు విద్య,ఉద్యోగాల్లో 27శాతం రిజర్వేషన్లు కల్పించి,బిసీల అభివృద్ధి కోసం 40సిఫార్సులను ప్రతిపాదించిన మండల్ కమిషన్ చైర్మన్ బిపి మండల్ విగ్రహ ప్రతిష్ట నిరాకరించటం ఈ అధికార ప్రభుత ్వం మండల్‌ని అవమానపరచడమేనని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రాకుల తులసీరామ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో తల్లికుమార్తె మృతి

### -కుంచనపల్లిలో అనుమానాస్పద స్థితిలో తల్లి కుమార్తె మృతి -7నెలల బాలిక మృతి హృదయ విదారకం

**తాడేపల్లి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కుంచనపల్లిలో తల్లి,7నెలల ఆడ శిశువు అనుమానాస్పద స్థితిలో మృతి చెందడం పలు అనుమానాలకు తావిస్తుంది. గ్రామంలోని గంగానమ్మ పేటలో నివాసం ఉంటున్న మిరియాల రమ్యశ్రీ(21) విజ్యశ్రీ(7నెలలు) బుధవారం సాయంత్రం అనుమానాస ్పదంగా మృతి చెందారు.తల్లి రమ్మశ్రీ ఉరి వేసుకొని మృతిచెందగా ...7నెలల కుమార్తె ఎలా మృతిచెందిందనే విషయంపై పలు అనుమానాలు వ్యక్తమవుతునా ్నయి.మృతురాలి భర్త తన భార్య గుండెపోటుతో చనిపోయిందని చెప్పటాన్ని పోలీసులు



అనుమానిస్తున్నారు.జరిగిన ఘటనకు భర్త చెప్పినదానికి పొంతన లేకపోవడంతో పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి విచారణ చేపట్టారు.తాడేపల్లి పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఆర్టీసిలో ప్రయాణించండి స్పర్శ దర్శనం పొందండి

### - డిపో మేనేజర్ శ్రీనివాస్

**పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఎపిఎస్ఆర్టీసి) బస్సుల్లో ప్రయాణించి శ్రీశైల మల్లిఖార్జునస్వామివారి స్పర్శ దర్శనాన్ని పొందవచ్చుని డిపో మేనేజర్ తోట శ్రీనివాస్ తెలిపారు. స్థానిక డిపో కార్యాయలంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకొనేందుకు ఆర్టీసిలో దర్శనం టిక్కెట్లు నమోదు చేసుకొన్నట్లుగానే శ్రీశైలం శ్రీ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకొనేందుకు కూడా టిక్కెట్లను బుక్ చేసుకోవచ్చని చెప్పారు. ఈ నెల 11వ తేదీ నుంచి ఆ అవకాశం అమలులోకి వస్తుందన్నారు. ఆర్టీసి




ఛార్జీతో పాటు స్పర్శ దర్శనానికి రూ.500లు, అతిశ్రీఘ్ర దర్శనానికి రూ.300లు, శ్రీఘ్ర దర్శనానికి రూ.150లతో పాటు సర్వీసు చార్జీ కింద ప్రతి దర్శనానికి రూ.20అదనంగా చెల్లించాలన్నారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జల్‌జీవన్ మిషన్ బృందం పర్యటన

**పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**

మండల పరిధిలోని వెల్లలూరు, మాచవరం, ములుకుదురు, చింతలపూడి, నండూరు పంచాయితీలలో జల్ జీవన్ మిషన్ చేస్తున్న కార్యక్రమాలను నేషనల్ జల్ జీవన్ మిషన్



బృందం గురువారం పర్యటించి పరిశీలించారు. బృందం సభ్యులు రాఘవేంద్ర, దినేష్‌కుమార్ ఉపాధ్యాయ కార్యక్రమాలను అడిగి తెలుసుకొన్నారు. సంబంధిత అధికారులు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఈఈ త్రినాథ్‌బాబు,ఎఈ శ్రావ్య, ఎంపిడిఓ బిఎం శేషమాంబ, వెల్లలూరు సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## మహిళా పక్షపాతి వైఎస్ జగన్

**బాపట్ల,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :** మహిళలను లక్ష్యాధికారులను చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహాన్‌రెడ్డి అనేక సంక్షేమ పదకాలను అమలు చేస్తున్నారని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు.స్థానిక శాసన సభ్యులు కోనా రఘుపతి స్వగృహం వద్ద గురువారం మండల



సమైఖ ్య అధ్వర్యంలో వైఎస్ఆర్ క్రాంతిపదం సౌజన్యంతో పెరటికోళ్ళ పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మహిళా పక్షపాతి అని మహిళల సంక్షేమం కోసం వైఎస్ఆర్ అసరా,వైఎస్ఆర్ చేయూత,అమ్మవడి,కళ్యాణమస్తు,జగనన్న తోడు,జగనన్నగృహనిర్మాణం,రూ.20లక్షల రుణ వసతితో పాటు మహిళలు అర్ధికంగా వృద్ధి చెందాలనే ఉద్ధేశ్యంతో పెరటికోళ్ళ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.పేద మహిళలు రక్తహీనత,పౌష్టికాహార లోపంతో కౌమార దశ బాలికలు,బాలింతలు,గర్భవతులు బాదపడుతున్నారని గుర్తించి వారికి పౌష్టికాహారంతో పాటు అధనపు అదాయం పొందే ఉద్ధేశ్యంతో సంవత్సరానికి 60 నుంచి 120 గుడ్డులు పెట్టే అశీల్ జాతీ కోళ్ల ,50కేజిల దాణా,మెడిసన్‌తో కూడిన యూనిట్,అందించటం జరిగిందన్నారు.పెరటిలో పెరిగే వీటి వలన అదాయంతో పాటు అరోగ్యం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ రాఘవరెడ్డి,ఎపిఎండి సురేష్,సీసీలు కె .ప్రకాష్,శివరామ్‌ప్రసాద్,సుమలత, రత్నరాజు,వివోఏలు, లబ్ధిదారులు ,తదితరులు పాల్గొన్నారు.

## దూండీ రాకేష్‌పై పోలీసులు అమానుషం

**తెనాలి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :**

చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరులో జరుగుతున్న యువగళం పాదయాత్రలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు దూండీ రాకేష్‌పై అక్కడి సిఐ చేయి చేసుకోవడం అమానుషమైన చర్య అని పార్టీ వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి ఈదర పూర్ణచంద్ తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ మాట్లాడుతూ రాకేష్‌పై చేయి చేసుకున్న సిఐపై తక్షణమే పోలీసు ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు, సభలు పెట్టుకునే హక్కు ప్రతి పార్టీకి ఉందన్న విషయాన్ని గమనించాలన్నారు. ఇందుకు విరుద్ధంగా ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ లోకేష్ పాదయాత్రకు లభిస్తున్న



స్పందనను చూసి ఓర్వలేక పోలీసుల చేత దాడులు చేయించే ముఖ్యమంత్రి తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. లోకేష్ పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అంత బలంగా పాదయాత్ర విజయవంతమయ్యి తీరుందని అన్నారు.

## ఆక్టా ఆధ్వర్యంలో అధ్యాపకుని మృతికి సంతాపం

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** కళాశాల విద్యా కమిషనరేట్‌లో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేస్తూ గురువారం ఆకస్మిక మరణం పొందిన జె.హరిణిథామస్ మృతిపట్ల ఆక్టా నాయకులు సంతాపం తెలియజేశారు. రాష్ట్ర అధ్యక్షులు కోంద్రు మోహన్‌రావు ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గురువారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మోహన్‌రావు మాట్లాడుతూ విద్యా కమిషనర్ కార్యాలయంలో ఎంతో మందికి ఎన్నో సమస్యలు పరిష్కరించడంలో థామస్ తనవంతు చేయూతను అందించేవారని,



సహాయపడేవారని తెలిపారు. ఏ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్ళినా పరిష్కరించేవారని తెలిపారు. అదే విధంగా తన పరిధిలో సలహాలు, సూచనలు అందించేవారన్నారు. ఆయన లేని లోటు ఆక్టాకు తీరనిలోటన్నారు. ఆయన కుటుంబానికి ఈ సందర్భంగా సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు టి.శ్రీనివాససాయి, ఐ.సదాశివారెడ్డి, ముద్దా రమేష్, ఆనంద్‌కుమార్, పి.రామాంజనేయరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట టిడిపి నాయకుల నిరసన

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో గురువారం స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు అజయ్‌అమృత్‌ను అరెస్ట్ చేయడం సరికాదన్నారు. అజయ్‌అమృత్‌పై మాదకద్రవ్యాల కేసును ఏ విధంగా నమోదు చేస్తారని ఆయన ప్రశ్నించారు. అజయ్‌అమృత్ వద్ద గంజాయి ఉన్నట్లు పోలీసులు కేసు పెట్టడం విచిత్రంగా ఉందన్నారు. ఆయన వద్ద గంజాయి ఎలా దొరుకుతుందన్నారు. పోలీసులే ఉద్దేశపూర్వకంగా అధికారపార్టీ నాయకుల ఒత్తిడితో కేసు నమోదు చేశారన్నారు. సోషల్ మీడియాలో అధికారపార్టీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టారనే కక్ష్యతోనే ఆయనపై కేసు పెట్టడం జరిగిందన్నారు. ఎటువంటి సంబంధం లేని కేసుల్లో ఇరికించడం పోలీసులకు అలవాటుగా మారిందన్నారు. సంబంధం లేని కేసుల్లో తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులను ఇరికిస్తే సహించేది లేదని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు హెచ్చరించారు. దీనిపై టూటౌన్ పోలీసులు డాక్టర్ అరవింద్‌బాబుకు వివరణ ఇచ్చారు. అజయ్‌అమృత్‌ను కోర్టులో హాజరుపరిచామని తెలియజేశారు. న్యాయమూర్తి రిమాండ్ విధించారని తెలిపారు. దీంతో తెలుగుదేశం నాయకులు సబ్‌జైలుకు వెళ్ళి అజయ్‌అమృత్‌ను పరామర్శించారు. కృష్ణా జిల్లాకు చెందిన అజయ్‌అమృత్ అరెస్ట్‌ను డాక్టర్ అరవింద్‌బాబు ఈ సందర్భంగా ఖండించారు. ఆయన వెంట పార్టీ నాయకులు మెట్టు వెంకటేశ్వరరెడ్డి, న్యాయవాది సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్శిటీ క్రీడా పోటీల విజేతలకు ఎంఏఎం కళాశాల వెండి ట్రోఫీ

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల క్రీడా పోటీలు ఈ నెల 24,25 తేదీలలో ఏఎన్‌యూ క్రీడా ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో విజేతలకు ఎంఏఎం మెమోరియల్ సర్వీస్ సొసైటీ ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు వెండి ట్రోఫీని అందిస్తున్నారు. బాలుర సాఫ్ట్‌బాల్ విజేతకు రూ.2.50 లక్షల ఖరీదు వెండి ట్రోఫీని తమ సొసైటీ అందజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ధనలక్ష్మి కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఈ పోటీల సారధ్య బాధ్యతలను నిర్వహిస్తుందన్నారు. ఇప్పటివరకు మొత్తం 60 క్రీడా పోటీలు జరగ్గా 19 క్రీడలకు మాత్రమే ట్రోఫీని



అందజేయడం జరిగిందన్నారు. మూడు కేజీల వెండితో చెన్నైలో ఈ ట్రోఫీని తయారు చేశారని తెలియజేశారు. కళాశాల క్రీడా పోటీలలో ఈ ట్రోఫీతో 20 సంఖ్యకు చేరుకుందని తెలిపారు. ట్రోఫీ విజేతలైన వారికి అందజేయడం జరుగుతుందని ఛైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు.

## నేడు అవగాహన...లో మనమూ పాడుదాం రండి కార్యక్రమం

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న పాటల కార్యక్రమం మనమూ పాడుదాం రండి ఫిబ్రవరి 10వ తేది శుక్రవారం సాయంత్రం 6గంటలకు అవగాహన కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో అనుభవం,అర్హతలతో సంబంధం లేకుండా ఎవరైనా వచ్చి పాటలు,పద్యాలు,కవితలు ఆలాపించవచ్చని సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.మంచి పాటలు పాడాలనుకునేవారు,వినాలనుకునేవారు .

## 11న జరుగనున్నజాతీయ మెగాలోక్ అధాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**బాపట్లరూరల్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త :**

ఈ నెల 11వ తేదిన జరుగనున్నజాతీయ మెగాలోక్ అధాలత్‌ను కక్షిదారులుసద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.స్థానిక ఎస్పీ కార్యాలయంలో గురువారంనిర్వహించినవిలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ,రాష్ట్ర న్యాయసేవాధికారసంస్థల అదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో ఈ నెల 11వ తేది శనివారం జాతీయ మెగాలోక్ అధాలత్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ జాతీయ మెగా లోక్ అధాలత్‌లో రాజీ చేయదగిన క్రిమినల్,సివిల్,రోడ్డు ప్రమాదాలు,కుటుంబ తగాదాలు,సంబందిత కేసులలో కక్షిదారులకు నోటీసులు జారీ చేసి లోక్ అధాలత్‌ను సద్వినీయోగం చేసుకోవాలని అదికారులను అదేశించారు.నోటీసులు



అందిన కక్షిదారులు మెగాలోక్ అధాలత్‌లో రాజీద్వారా పరిష్కరించుకోనెందుకు ముందుకు రావాలన్నారు. ప్రస్తుతం జరుగనున్న మెగా లోక్ అధాలత్ కార్యక్రమంలో అనేక కేసులు రాజీ పడే అవకాశం ఉందన్నారు.కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకుంటే కోర్టుల చుట్టూ ఏళ్ళతరబడి తిరిగే శ్రమ,సమయం తగ్గుతుందన్నారు. కేసులు రాజీ అయిన తరువాత ఇరుపక్షాల మద్య స్నేహాపూరిత సంబందాలు ఉంటాయన్నారు. జిల్లాలో అన్ని పోలీసు స్టేషన్‌ల పరిదిలో ప్రత్యేకంగా సిబ్బ ందిని ఏర్పాటు చేసి మెగా లోక్ అధాలత్ గురించిఅవగాహన కల్పిస్తున్నామన్నారు.అందువలన కక్షిదారులు మెగా లోక్ అధాలత్‌ను సద్వినీయోగం చేసుకుని కేసులను పరిష్కరించుకోవాలన్నారు.

## 12న గుంటూరులో బి.పి.మండల్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

**తెనాలి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :** సామాజిక న్యాయయోధుడు బి.పి.మండల్ కాంస్య విగ్రహ ఆవిష్కరణ ఈనెల 12న ఆదివారం ఉదయం 10.30గంటలకు ఇన్నర్ రింగ్ రోడ్డులో బి.పి.మండల్ మైదాన్ ప్రాంగణంలో నిర్వహించే సభను జయప్రదం చేయాలని జిల్లా వైఇపిఎ కార్యదర్శి వి.వి.శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక రైల్వేస్టేషన్ రోడ్డులోని బృందావన్ కాన్ఫరెన్స్ హాలులో వైఇపిఎ



ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య నాయకులు మాట్లాడుతూ ఈ విశేష కార్యక్రమానికి పలు రాష్ట్రాల నుండి సీనియర్ నాయకులు అఖిలేష్ యాదవ్, సిద్దా రామయ్య, తేజశ్వి యాదవ్, వీరమణి, తమిళనాడు ఎంపి కన్నిముళై తదితర ప్రముఖులు హాజరవుతారని ఈ సందర్భంగా జరిగే సభను జయప్రదం చేయాలని కోరారు. ప్రచార కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమాల్లో వైఇపిఎ జిల్లా కోశాధికారి ఆరాధ్యుల సాంబశివరావు, వి.అంబరీషుడు, కుర్రా కేదార్‌నాథ్, కౌటుపల్లి శ్రీనివాస్, తాడిబోయిన రామకృష్ణ, వెంకట్రావు, సాయిరాం, తాడిబోయిన నరేష్, చింకా సురేష్, పలువురు యాదవ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## దేవరపల్లి భవానికి ఆలపాటి కళావతి పురస్కారం

**తెనాలి, ఫిబవరి 9, ప్రభాత వార్త :** సాంస్కృతిక కళ, సాహితీ కార్యక్రమాల్లో తనదైన పందాలో సేవలు అందిస్తున్న కళల కాణాచి సంస్థ కోశాధికారి దేవరపల్లి భవానికి ఆలపాటి కళావతి పురస్కారాన్ని గురువారం స్థానిక శాఖ గ్రంధాలయంలో నిర్వహించిన డాక్టర్ ఆలపాటి రవీంద్రనాథ్ కళావతి సంస్మరణ సభ కార్యక్రమంలో అందజేశారు. సంస్థ అధ్యక్షులు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాహితీ రంగంలో విశేషంగా కృషి చేస్తున్న ప్రముఖ రచయిత కారంచేటి విజయకుమార్‌కు డాక్టర్ వెలగా వెంకటప్పయ్య పురస్కా



రాన్ని కూడా అందజేశారు. సమాజం పట్ల బాధ్యతగా ఆమె ఎంచుకున్న రంగాల్లో విశిష్ట కృషి చేస్తున్న వ్యక్తులకు ప్రతి సంవత్సరం ఆలపాటి రవీంద్రనాథ్ కళావతిల పేరున సముచిత రీతిన సత్కరించడం ఆనవాయితీగా కొనసాగుతున్నట్లు సంస్థ అధ్యక్షులు అయినాల మల్లేశ్వరరావు వివరించారు. వక్తలు తమ ప్రసంగాల్లో ఆలపాటి రవీంద్రనాథ్, కళావతిల సామాజిక సేవలను వివరిస్తూ, పురస్కారాలు అందుకున్న వారిని ప్రత్యేకంగా అభినందించారు. పురస్కార గ్రహీతలు తమ స్పందనలో తమకు లభించిన పురస్కారం పట్ల ఆనందాన్ని వ్యక్తం చేశారు. ముఖ్య అతిదిగా పాల్గొన్న సీతారామమూర్తి మాట్లాడుతూ ఆలపాటి కళావతి రవీంద్రపీఠ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి హనుమంతరావు, విష్ణుమొలకల భీమేశ్వరప్రసాద్, వెంపటి సత్యనారాయణ, గీతాంజలి మూర్తి, లావణ్య సుధ, బొల్లిముంత కృష్ణ, తుమ్మల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సంగీత కళాకారిణి కొక్కిలిగడ్డ సీతామహాలక్ష్మికి ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :** స్థానిక పెమ్మసాని ధియేటర్‌లో విజయ వంతంగా కొనసాగుతున్న శకపురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా సంవత్సర కాలం పాటు ప్రదర్శించే ఉచిత ఎన్టీఆర్ చిత్రాల ప్రదర్శనలో గురువారం రాముడు చిత్రాన్ని ప్రదర్శించారు. అనంతరం శత జయంతి సత్కారాల పండుగలో భాగంగా కొక్కిలిగడ్డ సీతామహాలక్ష్మిని ఎన్టీఆర్ పురస్కారంతో సత్కరించారు. టిడిపి మహిళా నాయకులు మందూరు లక్ష్మీకుమారి, చందు



కోటేశ్వరమ్మ, నాగదేవలక్ష్మీ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మాదల కోటేశ్వరరావు, ఈదర శ్రీనివాసరావులు సత్కార కార్యక్రమాన్ని కొనసాగించగా పెమ్మసాని పోతురాజు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, ఎన్టీఆర్ జగన్, దేవరపల్లి భవాని, దేవిశెట్టి భాస్కర్, గుమ్మడి ప్రసాద్, నల్లూరి శ్రీను తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. శుక్రవారం కదలడు, వదలడు ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## జనసేన క్రీయాశీలక సభ్యత్వం ముమ్మరం కానుంది

### రాష్ట్ర కార్యదర్శి బండారు రవికాంత్

**తెనాలి, ఫిబ్రవరి 9, ప్రభాత వార్త :** జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీలోని కార్యకర్తల్లో మనో ధైర్యాన్ని నింపే విధంగా ప్రతి కార్యకర్తకు సభ్యత్వ నమోదులో జీవిత భీమాకు ప్రాధాన్యం కల్పిస్తున్నారని రాష్ట్ర పార్టీ సహాయ కార్యదర్శి బండారు రవికాంత్ అన్నారు. గురువారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో జనసేన క్రీయాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తూ తీసుకున్న నిర్ణయాలను వివరించారు. గత సంవత్సరం 3లక్షల30వేల మంది రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వం తీసుకున్నారని, తెనాలి నియోజకవర్గంలో 3వేల మంది సభ్యత్వం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ క్రమంలో అనుకోని విధంగా చోటు చేసుకున్న ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు, గాయపడ్డ వారి కుటుంబాలకు ఆర్ధిక భరోసా కల్పించే విధంగా తీసుకున్న చర్యలను తద్వారా ఆ కుటుంబాలకు లభించిన ఆర్ధిక



చేయూతను వివరించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్ళే క్రమంలో తెనాలి నియోజకవర్గంలో పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ 50మంది వాలంటీర్లను నియమించారని, జనసేన పట్ల ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ కార్యకర్తగా తమ పేర్లు నమోదు చేయించుకునే విధంగా వినియోగించుకోవాలన్నారు. ఇందుకు గాను ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, పాస్‌పోర్టు సైజ్ ఫోటో, రూ.500లు డిజిటల్ పేమెంట్ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఆర్గనైజేషన్ సెక్రటరీ పసుపులేటి మురళీకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఇస్మాయిల్ బేగ్, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ తోటకూర రమణరావు, జిల్లా కార్యదర్శి గుంటూరు కృష్ణమోహన్, తెనాలి మండల అధ్యక్షులు దివ్వెల మధుబాబు, కొల్లిపర మండల అధ్యక్షులు యర్రు వెంకయ్యనాయుడు, బిసి నాయకులు యార్లగడ్డ రవికుమార్‌గౌడ్, కొల్లిపర సత్యనారాయణ, బెల్లపు యశ్వంత్‌కుమార్, రాగం గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

# వేదసంస్థల డైరక్టర్ శ్రీగిరి జహోయాకిన్ గుండెపోటుతో మృతి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని వేదసంస్థల డైరక్టర్ శ్రీగిరి జహోయాకిన్ (62) గుండెపోటుతో మృతిచెందారు. హైదరాబాద్‌లో ఉన్న ఆయనకు బుధవారం రాత్రి తీవ్రమైన గుండెపోటు రావటంతో కొకాపేటలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి 10గంటల సమయంలో ఆయన మృతి చెందారు. ఎయంజి, ఫార్‌కార్నర్స్, వేదసంస్థల వ్యవస్థాపకులు, సంఘసేవకులు డాక్టర్ జాన్‌డేవిడ్‌కు జహోయాకిన్ 3వ అల్లుడు. ఆయన భార్య పెర్సి స్వరూన డాక్టర్ జాన్‌డేవిడ్‌కు 3వ కుమార్తె. ఆమెకూడా వేదసంస్థల డైరక్టర్‌గా పనిచేస్తూ చిలకలూరిపేట ప్రాంతంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీరికి ఒక కుమారుడు ఉన్నారు. జహోయాకిన్ ఆరోగ్యపరిస్థితి తెలుసుకున్నా ఎయంజి డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, కుటుంబసభ్యులు బుధవారం రాత్రి హైదరాబాదుకు తరలి వెళ్లారు. జహోయాకిన్ సోదరి, సోదరుడు అమెరికాలో నివాసం ఉంటున్నారు. వారు వచ్చినతరువాత సమాధి కార్యక్రమం తేది తెలుపుతామని కుటుంబసభ్యులు తెలిపారు. కాగా రెండువేల సంవత్సరంలో వేదపాఠశాల స్థాపించి ఆర్థికంగా స్తోమతలేని పేదవారుకూడా భరించగలిగే ఫిజులతో పాఠశాలను ఆయన నడుపుతున్నారు. 23సంవత్సరాలనుంచి పాఠశాలలో ఉచిత విద్యతోపాటు భోజనసదుపాయాలను శ్రీగిరి జహోయాకిన్ కల్పిస్తున్నారు. ఇవియేకాక వేదసంస్థ మిల్క్ ప్రాజెక్ట్‌ద్వారా పసిపిల్లలకు విద్యతోపాటు, వైద్యసదుపాయాలు కల్పిస్తున్నారు. కాగా ఈ విషయం తెలుసుకున్న వేదసంస్థ. ఎయంజి, ఫార్‌కార్నర్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. గురువారం ఆయాసంస్థలకు చెందిన విద్యాసంస్థలన్నింటికి సంతాపసూచకంగా సెలవు ప్రకటించారు. ఆయన మృతిపట్ల పట్టణ ప్రముఖులు, మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్, చిలకలూరిపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ, చిలకలూరిపేట, పండరిపురం రోటరిక్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు సంతాపం వెలిబుచ్చారు. వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



# బంగారు పతకాన్ని సాధించిన అప్సాన్‌కు అభినందనలు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** నేపాల్ దేశంలో జరిగిన దక్షణాసియా స్కైవే ఛాంపియన్‌షిప్ పోటీలలో అండర్ 18విభాగంలో భారతదేశం తరుపున చిలకలూరిపేట పట్టణానికి చెందిన మహ్మద్ అప్సాన్ పాల్గొని బంగారు పతకాన్ని సాధించారు. కాగా అప్సాన్‌ని గురువారం సాయంత్రం పట్టణంలోని మాజీమంత్రి ప్రత్తిపాటి నివాసంలో ఆయనను అప్సాన్, ఆయన తండ్రి ముల్లా కరిముల్లాలు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి అప్సాన్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గాన్ని భారతదేశస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన అప్సాన్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఆటలపై ఆసక్తిచూపే విద్యార్ధులను ప్రోత్సహించే తల్లిదండ్రులు అరుదుగా ఉంటారని, మహ్మద్ అప్సాన్‌లోని ప్రతిభను అతని తండ్రి ముల్లా కరిముల్లా గుర్తించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అదేవిధంగా ఇతనికి శిక్షణనిచ్చిన కుంగ్‌ఫూ మాష్టర్ షేక్ కరిముల్లాను కూడా ప్రత్తిపాటి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర, జిల్లా, ముఖ్య, వివిధ హోదాలలో ఉన్న పార్టీనాయకులు పాల్గొని అప్సాన్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు.



# ఎన్‌సిసి క్యాడెట్ జి సాయిసింధుకు అభినందనలు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** ఢిల్లీలో జరిగిన రిపబ్లిక్ పెరేడ్‌లో మండలంలోని పసుమర్రు గ్రామానికి చెందిన గుడిపూడి ధశరధరామయ్య కుమార్తె గుడిపూడి సాయిసింధు పాల్గొని అధికారుల అభినందనలు అందుకున్నారు. విజ్ఞాన్ యూనివర్సిటిలో ఇంజనీరింగ్ 3వ సంవత్సరం చదువుతున్న సాయిసింధు గురువారం గుంటూరులోని వైసిపి ప్రాంతీయ కార్యాలయంలో చిలకలూరిపేట మాజీ శాసనసభ్యుడు, కృష్ణ, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సాయిసింధును రాజశేఖర్ అభినందించారు. దేశస్థాయిలో చిలకలూరిపేటకు చెందిన సాయిసింధు రిపబ్లిక్ పేరేడ్‌లో పాల్గొన్నందుకు ప్రత్యేకంగా సాయిసింధుకి, ఆమె తండ్రి దశరధరామయ్యకు అభినందనలు తెలియచేశారు.



# పేదలకు దుప్పట్లు అందచేత

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని మదరస జీనతుల్ ఖురాన్ అరబిక్ కళాశాల వ్యవస్థాపకుడు మౌలానా షేక్ అబ్దుల్ రెహమాన్‌సాబ్ (లష్కర్‌ఖాన్)ఇటీవల మరణించిన సంగతి విదితమే. కాగా గురువారం వారి కుమారులు పట్టణ వైసిపి అధ్యక్షుడు తలహాఖాన్, హుదాసొసైటి అధ్యక్షుడు అబ్బాస్‌ఖాన్ ఆధ్వర్యంలో వారి తండ్రి లష్కర్‌ఖాన్ జ్ఞాపకార్ధం పట్టణంలోని గుర్రాలచావిడి వద్ద 400మంది పేదలకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని చేతులమీదుగా ఒక్కొక్కరికి దుప్పటి, వందరూపాయిల ఆర్ధిక సహకారం అందచేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, వైసిపి కౌన్సిలర్లు మౌలాలి, యూసఫ్‌ఆలి, విల్సన్, కోటానాయక్, మాజీ కౌన్సిలర్లు కరిముల్లా, బషీర్‌మేస్త్రి, అలిమియా తదితరులు పాల్గొన్నారు.




# దూండీ రాకేష్‌పై చేయిచేసుకున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** యువగళం పాదయాత్రలో టిడిపి వాణిజ్యవిభాగ రాష్ట్ర అధ్యక్షుడు దూండీ రాకేష్‌పై చేయిచేసుకోవటం అమానుషమని పల్నాడు జిల్లా టిడిపి వాణిజ్యవిభాగం అధ్యక్షుడు వెల్లంపల్లి రవిశంకర్ అన్నారు. గురువారం గంగాధర నెల్లూరుజిల్లాలో పాదయాత్రలో పాల్గొన్న రాకేష్‌పై అక్కడ సిఐ దాడిచేయటం అమానుషమన్నారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్రలు చేయటం సభలు పెట్టుకోవటం సర్వసాధారణమన్నారు. అలాంటి సభలో పాల్గొన్న రాష్ట్ర అద్యక్షుడిపై చేయిచేసుకున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డిజిపిని వెల్లంపల్లి రవిశంకర్ కోరారు. దీనిని ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# ఓగేరు వాగుపై నిర్మాణంలో ఉన్న వంతెనను పరిశీలన

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పట్టణంలో ఓగేరువాగుమీద నిర్మాణంలో ఉన్న వంతెనను గురువారం డ్రైనేజిబోర్డ్ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వంతెన నిర్మాణం పూర్తిఅయిందని, అప్రోచ్‌రోడ్‌ను నిర్మిస్తున్నామని దానిని పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. పరిశీలించిన వారిలో డ్రైనేజి బోర్డ్ ఈఈ బి మురళికృష్ణ, డిఈఈ యం మల్లిఖార్జునరావు, ఎఈ అంజిబాబు, వర్క్ ఇన్‌స్పెక్టర్ మురళికృష్ణ తదితరులు ఉన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# మండలంలో గడపగడపకు కార్యక్రమం

**రొంపిచర్ల, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రారంభించారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాల అమలు, వారికి ఏ విధంగా పథకాలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలో రూ.7 కోట్ల 94 లక్షల 99 వేల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామని తెలియజేశారు. గ్రామ సచివాలయ నిర్మాణానికి రూ.40 లక్షలు వ్యయం చేయడం జరిగిందన్నారు. అదే విధంగా రూ.21.80 లక్షలతో రైతు భరోసా కేంద్రం నిర్మించామని, రూ.17.50 లక్షలతో గ్రామ వైద్యశాల అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామంలోని చిన్నారుల కోసం నాడు-నేడు పథకంలో రూ.23 లక్షలు వ్యయం చేశామన్నారు. అదే విధంగా రూ.26 లక్షలతో బీటి రోడ్లు నిర్మించామన్నారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు గ్రామంలో 303 మందికి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. 112 మందికి జగనన్న విద్యాదీవెన ద్వారా తల్లుల ఖాతాలలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. 114 మందికి వైఎస్సార్ చేయూతను అందించామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఒక వైపు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరో వైపు సంక్షేమ పథకాలకు కోట్ల రూపాయల వ్యయాన్ని ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. తొలుత గ్రామంలో ఎమ్మెల్యే గోపిరెడ్డికి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట గ్రామ నాయకులతో పాటు మండల నాయకులు పాల్గొన్నారు.



# అక్షర నర్సింగ్ హోమ్‌లో అరుదైన శస్త్ర చికిత్స

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని కోటమ్మ మెమోరియల్ అక్షర నర్సింగ్ హోమ్ నందు అరుదైన శస్త్ర చికిత్సను గురువారం నిర్వహించారు. వివరాలను డాక్టర్ మాధవీలత తెలియజేశారు. పమిడిపాడు గ్రామానికి చెందిన ధనలక్ష్మి అనే మహిళ ఆరోగ్య సమస్యలతో అక్షర నర్సింగ్ హోమ్‌లో చేరారు. స్కానింగ్ పరీక్షల అనంతరం కడుపులో గడ్డ ఉన్నట్లు గుర్తించారు. శస్త్ర చికిత్స క్లిష్టమైందని వైద్యులు ధనలక్ష్మి కుటుంబసభ్యులకు తెలియజేశారు. వారు శస్త్రచికిత్స చేయించుకునేందుకు ముందుకు రావడంతో ఐదు రోజుల పాటు పరిశీలనలో ఉంచి వైద్య పరీక్షలు నిర్వహించారు. శస్త్ర చికిత్స నిర్వహించి మూడు కిలోలకు పైగా ఉన్న గడ్డను తొలగించారు. డాక్టర్ మాధవీలత మాట్లాడుతూ 15 సంవత్సరాల వైద్య సేవలలో అతి పెద్ద గడ్డను చూడటం ఇదే మొదటిసారి అని తెలిపారు. శస్త్ర చికిత్సకు హాస్టల్ ఎం.డి. డాక్టర్ ఎస్.రామ్‌ప్రసాద్ తదితరుల సహకారంతో విజయవంతంగా నిర్వహించామన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా తమ వైద్యశాలలో ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నట్లు ఈ సందర్భంగా ఎం.డి. డాక్టర్ ఎస్.రామ్‌ప్రసాద్ తెలియజేశారు.



# ఈశ్వర్ కళాశాలలో ఉచిత దంత వైద్య శిబిరం

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం సిరి డెంటల్ వైద్యశాల సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ షేక్.మీరావలి, కళాశాల కార్యదర్శి షేక్.కరీమ్, డైరెక్టర్ షేక్.మస్తాన్‌షరీఫ్‌లు మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ పంటి సమస్యలు అధికంగా ఉంటున్నాయని తెలిపారు. చిరు తిండ్లు అధికంగా తినడం వలన ఈ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఎప్పటికప్పుడు దంత పరీక్షలు చేయించుకోవడం ద్వారా తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చున్నారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా కళాశాలలో ఇటువంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థినీ విద్యార్థులతో పాటు అధ్యాపకులకు పంటి సమస్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. మొత్తం 862 మందికి పరీక్షలు నిర్వహించడం జరిగిందని, అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేసినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సిరి డెంటల్ వైద్యులు డాక్టర్ తేజశ్విని, లక్ష్మిత్రివేణి తదితరులు పాల్గొన్నారు.



# వాగ్దేవి డిగ్రీ విద్యార్థులకు హెచ్‌సిఎల్‌లో ఉద్యోగాలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** హెచ్‌సిఎల్ మల్టీనేషనల్ కంపెనీలో వాగ్దేవి డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు లభించాయి. డిగ్రీ కళాశాల నందు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలలో 31 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగిందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు తెలియజేశారు. వ్రాతపరీక్ష, బృంద చర్చ, హెచ్‌ఆర్ రౌండ్స్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు శిక్షణ పూర్తైన తర్వాత రూ.3.60 లక్షలు వార్షిక వేతనం ఉంటుందన్నారు. విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసిన వెంటనే ఉద్యోగాలలో చేరుతారని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ ఓగూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ డిగ్రీ ప్రథమ సంవత్సరం నుండే విద్యార్థులకు సాంకేతిక అంశాలలో శిక్షణ ఇవ్వడంతో ఉద్యోగాలను సాధించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు రాయల శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, పాశం కృష్ణారావు, కోటేశ్వరరావు, ఇస్కేపల్లి కృష్ణకిషోర్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణ ప్రముఖ వైద్యులు సుబ్బారావు అదృశ్యం

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

పట్టణ ప్రముఖ వైద్యులు, పూజిత హాస్పటల్స్ ఛైర్మన్ డాక్టర్ ముంద్రు సుబ్బారావు గత నాలుగైదు రోజుల నుండి కనిపించకుండా పోవడం స్థానికంగా కలకలం కలిగించింది. ఆయన అదృశ్యంపై కుటుంబసభ్యులు పట్టణ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడంతో ఈ విషయంపై హాస్పటల్ వర్గాలతో పాటు వైద్యుల్లోనూ భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. కనిపించకుండా వెళ్ళిన డాక్టర్ ముంద్రు సుబ్బారావు తన ఫోన్‌ను సైతం ఇంట్లో వదిలి వెళ్లడంతో ఆయన సన్నిహితుల్లోనూ, కుటుంబసభ్యుల్లోనూ ఆందోళన నెలకొంది. 4వతేదీ రాత్రి నుండి ఆయన కనిపించకుండా వెళ్ళినట్లు తమ ఫిర్యాదులో కుటుంబసభ్యులు తెలియజేశారు. వన్‌టౌన్ ఎస్.ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమకు డాక్టర్ ముంద్రు సుబ్బారావు కనిపించకుండా వెళ్ళడంపై ఫిర్యాదు అందినమాట వాస్తవమేనన్నారు. ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గతంలో కూడా 20 రోజుల పాటు ఆయన కనిపించలేదని సమాచారం ఉందన్నారు. ఆయన అదృశ్యం కావడం విషయంపై కారణాలను పోలీసులు ఆరా తీస్తున్నారు. అరండల్‌పేటలో పూజిత హాస్పటల్ నిర్వహిస్తూ సీనియర్ వైద్యునిగా డాక్టర్ ముంద్రు సుబ్బారావు కొనసాగుతున్నారు.



# పట్టణంలో గడప-గడపకు మన ప్రభుత్వం

వినుకొండ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త: కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు వైకాపా ప్రభుత్వం అందిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. గురువారం సాయంత్రం పట్టణంలోని తిమ్మాయిపాలెం రోడ్డులో గల మక్కెన నగర్ నందు గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లా ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. వైకాపా ప్రజలు అండగా ఉండాలని కోరారు. తాము అధికారంలోకి వచ్చాక వినుకొండ పట్టణం పూర్తి స్థాయి అభివృద్ధి సాధించిందని ప్రజలు గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# ఉప్పలపాడు సచివాలయాన్ని సందర్శించిన డిఎల్‌డిఓ వెంకటరెడ్డి

**నూజెండ్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** మండలంలోని ఉప్పలపాడు గ్రామ సచివాలయాన్ని నర్సరావుపేట డిఎల్‌డిఓ వెంకటరెడ్డి గురువారం సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న ఎస్‌డిజి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిఎల్‌డిఓ వెంకటరెడ్డి మాట్లాడుతూ సిచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సచివాలయాలకు వచ్చే ప్రజలకు అవసరమైన సేవలు త్వరితగతిన అందించాలన్నారు. సమయ పాలన పాటించాలని ఆదేశించారు. కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణారెడ్డి, ఏఎన్‌ఎం నాగమణి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆంజనేయస్వామి దేవస్థానం ప్రతిష్ట

**వినుకొండ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పాత మార్కెట్ బజారు శివాలయం పక్కన వేంచేసి ఉన్న చలివేంద్ర ఆంజనేయస్వామి దేవస్థానం ప్రతిష్ట మహోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐదు రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం 6 గంటలకు ప్రభాత సేవ, మండప దేవత పూజలు, హోమాలు తదితర పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామివారి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



# అగ్ని బాధిత కుటుంబానికి శివశక్తి ఫౌండేషన్ సాయం

**వినుకొండ, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** బొల్లాపల్లి మండలం గాటితండా గ్రామంలో మూడావత్ బుల్లిబాయి నివాస గృహం విద్యుత్‌షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్నికి ఆహుతి అయింది. గురువారం తెదేపా కార్యాలయంలో శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బియ్యం, దుస్తులు, వంటసామాగ్రి ఆర్థిక సాయంను మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు, తెదేపా జిల్లా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణమే పక్కా గృహం కట్టించి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో రైతు అధికార ప్రతినిధి పెమ్మసాని నాగేశ్వరరావు, నాయకులు పెసల వెంకట నారాయణ, హనుమాన్‌నాయక్, ఈశ్వరయ్య, బొట్ల అంజయ్య తదతరులు పాల్గొన్నారు.



# అడిగొప్పలలో గడప గడపకు మన ప్రభుత్వం

దుర్గి, **ఫిబ్రవరి** 9, ప్రభాతవార్త :

అడిగొప్పలలో గడప గడపకు 5వ రోజు కార్యక్రమంలో మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో కలసి రామకృష్ణారెడ్డి ఇంటింటికి తిరిగి వారి దగ్గర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ రాబోయే రోజుల్లో ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. ప్రతి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. ప్రస్తుతం అందుతున్న పథకాలు కొనసాగాలంటే తిరిగి వైసిపి పార్టీయేనే అధికారంలోకి తీసుకురావాలని కోరారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డిని భారీ ర్యాలీతో స్వాగతం పలికారు. అర్హులై వుండి ప్రభుత్వ పథకాలు అందని కుటుంబాలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, వైసిపి నాయకులు చిన్నబ్బాయి, హుస్సేన్, ఉన్నం వెంకటేశ్వర్లు(పెద్దబ్బాయి), జానిభాషా, నాళి రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి కార్యకర్త వెంకాయమ్మ చిత్రపటానికి ఘననివాళి

**చిలకలూరిపేట, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**

మండలంలోని కట్టుబడివారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త తిమ్మిశెట్టి వెంకాయమ్మ ఇటీవల మృతిచెందారు. కాగా గురువారం వారి నివాసానికి వెళ్లి వెంకాయమ్మ చిత్రపటానికి మాజీమంత్రి, రాష్ట్రటిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రత్తిపాటితోపాటు మండల టిడిపి అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, టిడిపి నాయకులు తుపాకుల అప్పారావు, గంగా శ్రీనివాసరావు, గ్రామపార్టీనాయకులు పాల్గొన్నారు.

# ఇదేంఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

**నాదెండ్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని మున్సిపల్ ప్రతిపక్ష నాయకుడు గంగా శ్రీనివాసరావు అన్నారు. గణపవరం గ్రామంలో గురువారం 37వరోజు ఇదేమిఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో గంగా శ్రీనివాసరావు పార్టీ నాయకులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల మొర ఆలకించే పరిస్థితులలో ముఖ్యమంత్రి కాని, మంత్రులకాని, శాసనసభ్యులు కాని లేరన్నారు. ప్రజలను నమ్మించి మోసంచేసి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్న జగన్‌మోహన్‌రెడ్డి కుర్చి ఖాళీచేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా 3వ వార్డు పరిధిలోని చవిటిపాలెం ప్రాంతలో ఇంటింటికి తిరిగి ప్రజాసమస్యలను అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబునాయుడను ముఖ్యమంత్రిగా చేసేందుకు, మాజీమంత్రి ప్రత్తిపాటిని అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు పార్టీలోని ప్రతినాయకుడు, కార్యకర్త ఒక సమిధలా మారి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు.



# రోడ్ల పరిస్థితి మరీ దారుణం

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** పొనూ న్రు నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి చాలా ధారుణంగా ఉందని, వేసిన చోటే ప్యాచ్‌వర్కులు చేస్తున్నారే తప్ప కొత్తగా రోడ్లు వేసిన దాఖలాలు లేవని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలులో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మురుగు కాలువల ఏర్పాటు చేసే ఆలోచన కూడా రాజకీయ నాయకులకు కానీ, మునిసిపల్ సిబ్బందికి కానీ లేదన్నారు. కొంతమంది ప్రజలు సైడ్ డ్రెయిన్స్ ఏర్పాటు చేయాలని కమిషనర్ దృష్టికి తీసుకెళ్తే రోడ్లు వేసేటప్పుడు సైడ్ డ్రెయిన్స్ లేకుండా ఎలా వేయించారని ఎదురు ప్రశ్నిస్తున్నారన్నారు. ఇది చాలా విడ్డూరంగా ఉందన్నారు. అంతేకాకుండా మీ ఇంటి ముందు మీరు మురుగు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం మరీ



ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. ఇప్పటికైనా మునిసిపల్ పరిధిలో సైడ్ డ్రెయిన్లు లేనిచోట ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య వైకాపా పార్టీ కార్యాలయానికి వెళ్ళే దారికి రూ.80లక్షలుపైగా ఖర్చుపెట్టి రోడ్డు నిర్మాణం చేసుకొంటున్నారని, రాజకీయ నాయకుల కోసం డబ్బులు ఖర్చు చేస్తున్నారే తప్ప, సామాన్య ప్రజల గురించి ఈ ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. మునిసిపల్ పరిధిలో వేసే రోడ్లన్నీ నాణ్యతా ప్రమాణాలు లేకుండా డస్ట్ కలిపి వేస్తున్నారన్నారు. రాజధాని విభజన చట్ట ప్రకారమే ఏర్పడిందని సుప్రీంకోర్టు చెప్పడం చాలా సంతోషదాయకమన్నారు. వైకాపా ప్రభుత్వం సుప్రీంకోర్టులో వేసిన పిటీషన్‌ను వెనక్కు తీసుకొని అమరావతినే రాజధానిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జగన్ విశాఖపట్టణంలో ఉంటూ రాజధాని అని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇడుపాయలో ఉండి పరిపాలన చేసినంత మాత్రాన రాజధాని అవదన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. అమరావతిలో ఎక్కడా భూ కుంభకోణం జరగలేదన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్ళు అవుతుందని, భూ కుంభకోణాన్ని ఎందుకు వెలికి తీయడం లేదని ప్రశ్నించారు. అసలు భూ కుంభకోణం జరిగితే కదా.? వెలికితీసేందుకన్నారు. విశాఖపట్టణం నూతన రాజధాని అని చెప్తూ వైకాపా నాయకులు విశాఖపట్టణంలో భూ కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. తొలుత ఇదేం ఖర్మ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. రానున్న కాలంలో మన ప్రభుత్వం వస్తుందని, అందరికీ మంచి జరుగుతుందని, అక్కడి ప్రజలను ఉద్దేశించి నరేంద్రకుమార్ చెప్పారు. సమావేశంలో నిడుబ్రోలు టిడిపి అధ్యక్షుడు జాగర్లమూడి సుధీర్, వార్డు అధ్యక్షుడు బొర్రా వెంకటేశ్వర్లు, సుఖవాసి సుధీర్‌చంద్, చలమశెట్టి సీతారామయ్య,బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజి సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయంలో రైతులు మెలకువలు తెలుసుకోవాలి

**కొల్లిపర, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మున్నంగి గ్రామంలో గురువారం మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిడిఎ జిల్లా వనరుల కేంద్రం పి.రామాంజనేయులు పాల్గొన్నారు. మేలైన దిగుబడులు సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపట్ల రైతులకు అవగాహన కల్పించారు. సేంద్రియ వ్యవసాయం ద్వారా మేలైన, నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని చెప్పారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తల సూచనలు, సలహాలు తీసుకోవాలని



కోరారు. పర్యావరణంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు కూడా వ్యవసాయంలో మెలకువలను తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరువాక శాస్త్రవేత్త నగేష్,ఎడిఎ కె.వెంకట్రావు, గ్రామ సహాయకులు మహాలక్ష్మి,, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగ జీవ ధ్వజ ప్రతిష్టా మహోత్సవాలు

**పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** చేబ్రోలు మండల పరిధిలోని వడ్లమూడి గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామివారిని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య గురువారం దర్శించుకొన్నారు. ఆలయంలో జరుగుతున్న గరుడు ఆంజనేయ విమాన శిఖర జీవ ధ్వజ ప్రతిష్ట మహోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా కమిటి



సభ్యులు ఎమ్మెల్యే కిలారికి ఘన స్వాగతం పలికారు. దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్‌లో ఘనంగా ఐపీఆర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్

**పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఈ-సెల్ నిపమ్(నేషనల్ ఇంటెలెక్చుయల్ ప్రాపర్టీ అవేర్‌నేస్ మిషన్)ల సంయుక్త ఆధ్వర్యంలో వర్చువల్ వర్క్‌షాప్ ఆన్ ఐపీఆర్ అవేర్‌నెస్ అనే అంశంపై విద్యార్థులకు గురువారం అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెన్నైలోని ఇండియన్ పేటెంట్ ఆఫీస్‌లోని పెటెంట్ స్ అండ్ డిజైన్స్ ఎగ్జామినర్ వి.తిలక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతరం పరిశోధనలపై దృష్టి సారించాలన్నారు.




సరికొత్త ఇన్నోవేషన్స్‌ను సృష్టించే విద్యార్థులు వాటిపై పేటెంట్స్‌ను పొందడం వల్ల దేశ ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదం చేస్తాయన్నారు విద్యార్థులు పేటెంట్ స్‌ను సాధించడానికి ఎలా ప్రయత్నించాలో దశల వారీగా వివరించారు. రీసెర్చ్ జర్నల్స్‌కు పేటెంట్స్‌కు మధ్య వ్యత్యాసాలను విద్యార్థులకు విశదీకరించారు. రీసెర్చ్ జర్నల్స్ కోసం ప్రయత్నించకుండా విద్యార్థులు పేటెంట్స్‌ను సాధించినట్లయితే వ్యక్తిగతంగా అభివృద్ధి చెందడంతోపాటు ఆర్థిక ప్రయోజనాలు కూడా పొందుతారని పేర్కొన్నారు. అంతేకాకుండా పేటెంట్, డిజైన్, ట్రేడ్‌మార్క్, కాపీరైట్, జియోగ్రాఫకల్ ఇండికేషన్, ఎస్ఐసీఎల్‌డీ, ట్రేడ్ సీక్రెట్, ట్రెడిషనల్ నాలెడ్జ్, గ్రాడ్యుయేషన్ తర్వాత విద్యార్థులకు ఉన్న కెరీర్ ఆపర్చునిటీస్ వంటి అంశాలను విద్యార్థులకు అర్ధవంతంగా వివరించారు. విద్యాసంస్థల నుంచి అప్లై చేసే పేటెంట్‌లకు గతంలో వున్న రూ.25వేల ఫీజును ప్రభుత్వం రూ.5600కు తీసుకొనివచ్చిందని, తెలియజేశారు. అనంతరం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ ఈ-సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బీ.నాగేశ్వరరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# రికార్డులు పక్కాగా నిర్వహించాలి

**- మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్**

**పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** విద్యార్థులకు సంబంధించిన అన్ని రికార్డులను పక్కాగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ ఆదేశించారు. మండల పరిధిలోని ములుకుదురు ఎంపియుపి పాఠశాలను గురువారం ఆయన కస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు సంబంధించిన ప్రోగ్రెస్ కార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా విద్యార్థుల పేర్లు నమోదు రిజిష్టర్లను, హాజరు నమోదు చేసే రిజిష్టర్లను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.



ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ జరుగుతుందా..?లేదా...? అనే విషయాలను ఆరా తీశారు. విద్యార్థులకు చదవడం, వ్రాయడం నేర్పించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీ దేవరపల్లి దాసు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్టీ పటిష్టతే ధ్యేయంగా పనిచేయాలి

**- గృహసారధుల మూడు జిల్లాల ఇన్‌చార్జి రవీంధ్రనాథ్‌రెడ్డి**

**పొన్నూరు, ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**

పార్టీ పటిష్టత, గెలుపే ధ్యేయంగా పార్టీ కన్వీనర్లు, గృహసారధులు పనిచేయాలని గృహసారధుల మూడు జిల్లాల ఇన్‌చార్జి రవీంధ్రనాథ్‌రెడ్డి కోరారు. పట్టణంలోని రోటరీక్లబ్‌లో గురువారం 10వ సచివాలయం నుండి 17వ సచివాలయాల పరిధిలో గల కన్వీనర్లు, గృహసారధుల, వాలంటీర్ల అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. అందరూ ఐకమత్యంగా, కలిసికట్టుగా పనిచేసి ముందుకెళ్ళాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ నినాదాన్ని ప్రతి గడపకు తీసుకెళ్ళాలని కోరారు. మూడున్నరేళ్ళుగా మనం అందించే సంక్షేమ పథకాలను గడప గడపకు



తీసుకెళ్ళాలని చెప్పారు. ప్రభుత్వానికి వాలంటీర్లు, పార్టీకి కన్వీనర్లు, గృహ సారధులే వారధులని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరిస్తూ ప్రజలకు మరింత చేరువ అవుదామని, ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్తున్న వాలంటీర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అర్హత వున్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తు న్నామన్నారు. సీఎం జగన్మోహనరెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయన్నారు. జగన్మోహనరెడ్డిని ఓడించేందుకు అందరూ ఏకం కావాలని అంటున్నారని, ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 98శాతం అమలు చేసిన ఘనత వైకాపా ప్రభుత్వానిదేనన్నారు. జగన్ మాట ఇస్తే నెరవేరుస్తాడన్న నమ్మకం ప్రజల్లో ఉందని, మా నమ్మకం నువ్వే జగన్ అని ప్రజలంతా భావిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా జిల్లా కార్యదర్శి ఆకుల వెంకటేశ్వరరావు, గూడవల్లి గంగాధరరావు, మూకిరి అనీల్‌కుమారి, మంద్రు అనిత, దేవరకొండ గోపి, ఆరేటి మధు, మల్లెల రాజు, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము) వట్టిప్రోలు రంగారావు, షేక్ నయీంబాషా, షేక్ పీర్‌సాహెబ్, వలిబాష,ప్రగడ వీరభద్ర బాలాజి, బొద్దులూరి రంగారావు, గేరా సంజీవ్ పాల్గొన్నారు.

# కోటప్పకొండ తిరునాళ్ళకు సకల ఏర్పాట్లు : ఆర్డీవో, డిఎస్పీ

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** మహాశివరాత్రి తిరునాళ్ళ సందర్భంగా కోటప్పకొండ వద్ద నిర్వహించే తిరునాళ్ళ మహోత్సవానికి సకల ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, డిఎస్పీ విజయభాస్కర్‌లు తెలిపారు. గురువారం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు ఆర్‌అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయశాఖ, రెవిన్యూ, పోలీస్, ఫారెస్ట్ తదితర శాఖల అధికారులు పనులు 15వతేదీ నాటికి పూర్తి చేసి ట్రైల్ రన్ నిర్వహిస్తామన్నారు. కొండకు వచ్చే అన్ని మార్గాలను సిద్ధం చేస్తున్నామన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా డబల్ బారికెడ్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. రూ.4 కోట్లతో కొండకు వెళ్ళే ఏడు మార్గాలను సిద్ధం చేశామన్నారు. ఎక్కడైనా బస్సులు, ఫోర్ వీలర్స్ ఆగితే జేసిబిలతో వాటిని పక్కన పెట్టేందుకు మొబైల్ టీములు ఏర్పాటు చేస్తున్నామన్నారు. లక్షలాది మంది భక్తులకు ఎటువంటి సందేహాలు లేకుండా మంచినీరు, టెంట్లు, మరుగుదొడ్లు, అన్నదానాలు, ప్రసాద వితరణలు, ముఖ్యంగా స్వామివారి దర్శనం ప్రశాంత వాతావరణంలో చేసుకొని క్షేమంగా ఇంటికి వెళ్ళేందుకు ప్రభుత్వశాఖలు కృషి చేస్తున్నట్లు ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, డిఎస్పీ విజయభాస్కర్‌లు తెలియజేశారు.

# ప్లాస్టిక్ కవర్స్ లారీ అదుపుతప్పి బోల్తా

**నకరికల్లు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** ప్లాస్టిక్ కవర్స్‌తో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ సంఘటన మండల కేంద్రమైన నకరికల్లులోని మెయిన్ సెంటర్‌లో హైవేపై గురువారం చోటు చేసుకుంది. పిడుగురాళ్ళ నుండి చెన్నైకు వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తా కొట్టింది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. సంఘటనా స్థలాన్ని ఎస్.ఐ.సురేష్‌బాబు సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మున్సిపల్ కమిషర్‌కు ఎన్‌జిఓ అసోసియేషన్ వినతిపత్రం

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** మున్సిపల్ కమిషనర్ రవీంద్రకు ఎన్‌జిఒ సంఘం అధ్యక్షులు ఎం.రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఆనంద్‌నాథ్, వైస్ ప్రెసిడెంట్ రవికుమార్, నాయకులు అల్లాభక్షు, రమేష్‌బాబు, జగదీష్ పాల్గొని మాట్లాడారు. అన్ని రకాల సెలవులు ఎస్ఆర్‌లో నమోదు



చేయాలని వినతిపత్రం అందించారు. కమిషనర్ డి.రవీంద్ర మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన నిధులు ఎస్ఆర్‌లో నమోదు చేస్తామని తెలిపారు.

# కోటప్పకొండ తిరునాళ్ళకు 535 బస్ సర్వీసులు

**నరసరావుపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండ వద్ద జరిగే మహాశివరాత్రి తిరునాళ్ళకు 535 బస్ సర్వీసులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ నెల్లూరు జోనల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఆదంసాహెబ్ అన్నారు. తిరునాళ్ళ ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందితో గురువారం నిర్వహించారు. అనంతరం ఆదంసాహెబ్ విలేకర్లతో మాట్లాడారు. గత ఐదు సంవత్సరాల నుండి ఏవైతే టిక్కెట్ ధరలు ఉన్నాయో అవే ధరలను కోటప్పకొండ బస్ సర్వీసులకు నిర్ణయించామని ఆయన తెలిపారు. నరసరావుపేట నుండి కొండకు రూ.30లు, కొండపైకి రూ.25లు గా టిక్కెట్ ధర ఉంటుందన్నారు. 535 బస్ సర్వీసులకు సంబంధించి 3500 మంది ఉద్యోగులు విధుల్లో ఉంటార న్నారు. గత ఏడాది ఆర్టీసీ బస్ సర్వీసుల ద్వారా 4 లక్షల 30 వేల మంది ప్రయాణం చేశారని, ఈ ఏడాది 4 లక్షల 60 వేల మంది ప్రయాణిస్తారని భావిస్తున్నామన్నారు. నరసరావుపేట నుండి 185, చిలకలూరిపేట నుండి 180, వినుకొండ నుండి 35, ఒంగోలు నుండి 45, అద్దంకి నుండి 25, చీరాల నుండి 45, కొండ దిగువ నుండి పైకి 60 బస్సులు, విఐపీలకు 20 బస్సులను ఏర్పాటు చేశామని ఆదంసాహెబ్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధికారులు శ్రీనివాసరావు, డిఎం వీరాస్వామి పాల్గొన్నారు.

# టౌన్‌హాల్లో చేనేత వస్త్ర ప్రదర్శన

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** టౌన్‌హాల్లో చేనేత వస్త్ర ప్రదర్శనను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత రంగానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రాణం పోశారన్నారు. సమస్యల సుడిగుండంలో ఉన్న చేనేత కార్మికులకు అండగా నిలిచారన్నారు. ఒక్కొక్క చేనేత



కార్మికునికి నెలకు రూ.2 వేలు ఇస్తున్నారని తెలిపారు. అదే విధంగా 50 సంవత్సరాలు దాటిన కార్మికులకు పెన్షన్ అందిస్తున్నారని వివరించారు. నరసరావుపేటలో బెంగాల్, యుపి, బీహార్ రాష్ట్రాలతో పాటు చీరాల, వేటపాలెం చేనేత వస్త్రాలను వారం రోజుల పాటు ప్రదర్శిస్తున్నారని, జిల్లా ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి కోరారు.

# రైతులు పైర్లపై డ్రోన్‌తో మందులు పిచికారి చేసుకోవాలి

**నకరికల్లు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** రైతులు తమ పంటలపై డ్రోన్ సహాయంతో పిచికారి చేసుకొని మందులను వినియోగించాలని దీని వలన సమయం, కూలీ డబ్బులు ఆదా చేసుకోవచ్చని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మునమాక గ్రామంలో ఏర్పాటు చేసిన డ్రోన్ ద్వారా పొలాల్లో రసాయనాల పిచికారి ప్రదర్శన కార్యక్రమాన్ని



ఎమ్మెల్యే గోపిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో ఆయన రైతులతో మాట్లాడారు. వ్యవసాయానికి సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పెద్దపీఠ వేసిందన్నారు. ఇజ్రాయేలు తరహా విధానంలో మందులు పిచికారి చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. రైతులు సందేహాలను వీడి ఆధునీకరణ వైపు అడుగులు వేయాలన్నారు. జిల్లాలో రెండు లక్షల 54 వేల మందికి రూ.13,500 కోట్లు రైతు భరోసా ద్వారా వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. సున్నా వడ్డీ పథకంలో రూ.23 కోట్లు, వ్యవసాయ పనిముట్లను రైతులకు రూ.28.5 కోట్ల సబ్సిడీని ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారులు, రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# 10వతేదీ నుండి జనసేన క్రియాశీలక సభ్యత్వం

**చిలకలూరిపేటటౌన్,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:**

జనసేన పార్టీ మూడవవిడత క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమం ఈనెల 10వతేదీనుండి 28వతేదీవరకు కొనసాగుతుందని ఉమ్మడి జిల్లా కార్యదర్శి తోట రాజారమేష్ తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఎర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సభ్యత్వం




తీసుకున్నవారికి ప్రమాదవశాత్తు ఏదైనా అపదవస్తే ఆ కుటుంబానికి ఆదుకునేవిధంగా ప్రమాధభీమా 50వేలనుంచి 5లక్షల వరకు అందించడం జరుగుతుందన్నారు. ఈ భీమాను ప్రవేశపెట్టిన ఏకైక నాయకుడు జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ అని తెలిపారు. గత సంవత్సరం 50వేలకు పైగా కార్యకర్తలు క్రియాశీలక సభ్యత్వం తీసుకున్నారన్నారు. ఈ సంవత్సరం 5లక్షలకు పైగా సభ్యత్వం అందించాలనే దిశగా కృషిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పఠాన్ ఖాదర్‌భాష, అచ్చుకోల బ్రహ్మస్వాములు, మునీర్‌హసన్, షేక్ సుభాని, లీలాకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ చౌక్‌బాల్ పోటీలలో మోడరన్ విద్యార్థులకు బహుమతులు

**చిలకలూరిపేట,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో ఈ నెల4,5తేదీలలో జరిగిన దక్షణాది రాష్ట్రాల చౌక్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రధమస్దానం లభించింది. ఆ జట్టులో మోడరన్ పాఠశాలకు చెందిన విద్యార్దులు షేక్ మహ్మద్ గౌస్‌ఖాజ, ఎర్రమల మనోజ్‌కుమార్, కె శివమణిలు తమ ప్రతిభను కనపరిచి జట్టు ప్రదమస్దానం రావటానికి కృషిచేశారు. అదేవిధంగా బాలికల జట్టులో పాఠశాలకు చెందిన



విద్యార్దినిలు కంచర్ల నాగమణి,అన్నపరెడ్డి లిఖితలు పాల్గొని జట్టు 3వస్దానం సాధించటానికి కృషిచేశారు. కాగా వీరందరిని గురువారం పాఠశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యాసంస్ధల ఛైర్మన్ చేబ్రోలు మహేష్, డైరక్టర్ మస్తాన్‌రావు, ప్రిన్సిపల్ జి రాజ్యలక్ష్మి, పిఈటి కెవి లక్ష్మ ప్రసన్న, పాఠశాల ఇన్‌చార్జి సాధిక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ మృతి

**చిలకలూరిపేట,ఫిబ్రవరి9,ప్రభాతవార్త:** చిలకలూరిపేట మున్సిపాలిటిలో కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్న పట్టణానికి చెందిన శనివారపు సాంబశివరావు ఈనెల 4వతేదీన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. అనంతరం అతనిని గుంటూరు ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆ ఆసుప త్రిలో చికిత్సపొందుతూ గురువారం మధ్యాహ్నం మరణించారు. వీరి స్వగ్రామం కొల్లిపర మండలం అత్తోట గ్రామం. కాగా ఆయన బౌతికకాయాని న స్వగ్రామానికి వారి కుమారులు తరలించారు. అంత్యక్రియలు శుక్రవారం నిర్వహించనున్నట్లు వారి కుటుంబసభ్యులు తెలియచేశారు.

# అనారోగ్యంతో బాధపడుచున్న వైసిపి నాయకుడిని ఆర్ధిక సహాయం

**చిలకలూరిపేటటౌన్,ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** పట్టణంలోని రజక కాలనికి చెందిన వైసిపి నాయకుడు కొడారి నెహ్రు అనారోగ్యంతో భాదపడుచున్నారు. విషయం తెలుసుకున్న జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా గురువారం వారి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించారు. వైద్య ఖర్చులనిమిత్తం 5వేల రూపాయిల అర్ధిక సహయం అందచేశారు.



# భారత దేశం ఆర్ధిక వ్యవస్ధను సవాల్ చేస్తున్న గౌతమ్ అధాని

**యడ్లపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రపంచంలోని అగ్రరాజ్యాలు సైతం అర్ధిక సంక్షోభం ఎదుర్కొంటే భారతదేశ అర్ధిక వ్యవస్ద పెను సవాళ్ళను ఎదుర్కొని స్దిరంగా కొనసాగటానికి కారణం తొలి భారత ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ అనుసరించిన విధానాలు అలోచనతో ప్రవేశపెట్టిన మిశ్రమ అర్ధిక వ్యవస్ద కారణమని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి ఎం రాధాకృష్ణ అన్నారు. మండల పరిధిలోని చెంఘీస్కాన్‌పేట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగించారు. భారత దేశ



స్దితిగతులను దృష్టిలో పెట్టుకొని విద్యావంతులైన నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాది అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో నవరత్నాలు అనే ప్రభుత్వ రంగ సంస్దలను స్దాపించి ప్రభుత్వానికి ప్రభుత్వ అర్ధిక వ్యవస్దకు వెన్నుదన్నుగా నిలిచేలా నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. తదుపరి ఇందిరా గాంధీ దేశంలో హరిత విప్లవ సాధనకు ఎంతగానో కృషిచేసి భారతదేశాన్ని ప్రపంచాన్ని ధాన్యాగారంగా తీర్చిదిద్దారని దేశ భవిష్యత్తు యువత భవిష్యత్తు మీదనే అధారపడి ఉంటుందని గుర్తించి ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని భారతదేశానికి రప్పించి కోట్లాదిమంది నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పుటూరు అనిల్ కుమార్, రాష్ట్ర భారత జాతీయ విద్యార్ధి సంఘం కార్యదర్శి కారుచోల విజయకుమార్, నియోజకవర్గ యువజన కా ంగ్రెస్ ఉపాధ్యక్షుడు అన్నపరెడ్డి ఈశ్వర్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా కా ంగ్రెస్ ఎస్సీ సెల్ కార్యదర్శి యడ్లూరి హనుమయ్య తదితర వివిధ విభాగాలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం నిరసన

**యడ్లపాడు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** రైతు, కార్మిక వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌కి నిరసనగా దేశవ్యాప్తంగా బ్లాక్‌డే జరపాలని కేంద్ర రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలపిలువు మేరకు యడ్లపాడు మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం వద్ద గురువారం రైతులు, కూలీలు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై రాధాకృష్ణ మాట్లాడుతూ ధాన్యం, ప్రత్తి మద్దతు ధరలకోసం గతంలో ఇచ్చిన 2280కోట్లు కూడలేదని, ఎరువుల సబ్సిడీని 50 వేలకోట్లకు తగ్గించారని, ఎరువుల ధరలు 20శాతం పెరిగిన నేపధ్యంలో రైతులు తీవ్ర నిరాశకు



గురిఅయ్యారని అన్నారు. ఉపాధి హామీ పథకానికి 33శాతం నిధులు కోత విధించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కారుచోల రోశయ్య, ఎన్ కాళిదాసు, జె శంకరరావు, జి హరిబాబు, కోటేశ్వరరావు, రె రామారావు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో ఎస్పీ, ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు


**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** సాయిబాబా దేవాలయంలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు గురువారం ప్రత్యేక పూజలను నిర్వహించారు. వారికి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొన్నపాటి విజయ్‌కృష్ణారెడ్డి స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలను ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ



స్వామివారి దయతో పల్నాడు జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ సి.హెచ్.విజయభాస్కర్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మసీదుల్లో మహిళల నమాజ్‌కు అనుమతి

## సుప్రీంకు ముస్లిం పర్సనల్ లాబోర్డు కీలక సూచన



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** దేశంలోని మసీదుల్లో ముస్లిం మహిళలను నమాజ్ చేసుకునేందుకు ప్రస్తుతం అనుమతించడం లేదు. మరోవైపు దేశంలో మహిళల్ని ఇలా అడ్డుకోసం లింగ సమానత్వ సూత్రాలకు విరుద్ధమంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలవుతున్నాయి. దీంతో ప్రార్థనాస్థలాల్లో మహిళల్ని అడ్డుకోవడం సరికాదని గతంలోనే పేర్కొంది. ఈ కారణంతోనే కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామి దేవస్థానంలోనూ మహిళల ప్రవేశానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇదే క్రమంలో మసీదుల విషయంలోనూ ముస్లిం పర్సనల్ లా బోర్డు అభిప్రాయం కోరింది. దేశంలోని మసీదుల్లో మహిళల్ని నజామ్ చేసుకునేందుకు అనుమతించడవచ్చా లేదా అనే అంశంపై తమ అభిప్రాయాన్ని అఫిడవిట్ రూపంలో చెప్పాల్సిందిగా సుప్రీంకోర్టు ముస్లిం పర్సనల్ లా బోర్డును కోరింది. దీనిపై స్పందించిన అఖిల భారత ముస్లిం పర్సనల్ లా బోర్డు, మసీదుల్లోకి నమాజ్ చేసేందుకు మహిళల ప్రవేశానికి అనుమతి ఉందని గురువారం సుప్రీంకోర్టుకు వెల్లడించింది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. అయితే పురుషుల్ని, మహిళల్ని ఒకే వరుసలో నమాజ్ చేసేందుకు అనుమతించే విషయంలో మాత్రం అభ్యంతరాలు ఉన్నాయని వెల్లడించింది. ఇది ఇస్లాం సుత్రాలకు విరుద్ధమని తెలిపింది. మసీదుల్లో మహిళల్ని నమాజ్‌కు అనుమతించేట్లయితే వేర్వేరు ప్రాంగణాల్లో అనుమతించాలని సుప్రీంకోర్టుకు ముస్లిం పర్సనల్ లా బోర్డు సూచించింది. ఇస్లాం మత గ్రంథాలు, సిద్ధాంతాలు, మత విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుంటే, మసీదుల్లో నమాజ్ కోసం మసీదుల్లోకి మహిళల ప్రవేశం అనుమతించవచ్చని ముస్లిం పర్సనల్ లా బోర్డు సుప్రీంకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొంది. ఎక్కడ కొత్త మసీదులు నిర్మించినా మహిళలకు తగిన స్థలం కల్పించే అంశాన్ని గుర్తుంచుకోవాలని బోర్డు ముస్లిం సమాజానికి కూడా విజ్ఞప్తి చేసింది. 2020లో ఫర్హా అన్వర్ హుస్సేన్ షేక్ అనే మహిళ సుప్రీంకోర్టులో మహిళలకు మసీదుల్లో నమాజ్‌కు అనుమతించాలంటూ పిటిషన్ దాఖలు చేశారు. దేశంలోని మసీదుల్లోకి ముస్లిం మహిళల ప్రవేశాన్ని నిషేధించే చర్యల్ని చట్టవిరుద్ధమైనవి, రాజ్యాంగ విరుద్ధమైనవిగా ప్రకటించాలని కోరారు. ఈ పిటిషన్‌ను మార్చిలో సుప్రీం కోర్టులో విచారించబోతోంది.

# సుప్రీంకు చేరిన అదానీ వ్యవహారం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదానీ గ్రూప్ సంస్థలపై హిండెన్‌బెర్గ్ నివేదిక దేశంలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఈ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేయాలని లేదా కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని గత కొన్ని రోజులుగా పార్లమెంట్‌లో ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. అదానీ వ్యవహారంపై దర్యాప్తునకు ఆదేశాలివ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలైంది. దీనిపై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం విచారణ చేపట్టనుంది. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బెర్గ్ ఇచ్చిన నివేదికపై దర్యాప్తు చేసేందుకు సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి పర్యవేక్షణలో ఓ కమిటీని ఏర్పాటు చేసేలా కేంద్రానికి ఆదేశాలివ్వాలని కోరుతూ న్యాయవాది విశాల్ తివారీ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ ధర్మాసనం ముందు అభ్యర్థించారు. ఈ పిటిషన్‌ను స్వీకరించిన సర్వోన్నత న్యాయస్థానం దీనిపై శుక్రవారం విచారణ జరుపుతామని తెలిపింది. దీనిపై గత వారం కూడా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అదానీ గ్రూప్ సంచలన నివేదిక ఇచ్చిన ఆ సంస్థ మార్కెట్ విలువ పతనానికి కారణమైన హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ సంస్థ యజమాని నాథన్ అండర్సర్, అతడి అనుచరులపై దర్యాప్తునకు ఆదేశించాలని సీనియర్ న్యాయవాది ఎంఎల్ శర్మ పిటిషన్ దాఖలు చేశారు.

దీనిపై కూడా శుక్రవారం సుప్రీంకోర్టు విచారణ చేపట్టనుంది. అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడు తోందని, ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందంటూ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదిక తీవ్ర దుమారానికి దారితీసిన విషయం విదితమే. ఈ ఆరోపణలను అదానీ గ్రూప్ తీవ్రంగా ఖండించింది.

# త్రిపుర ఎన్నికల్లో 45 మంది కరోడ్‌పతులు

**అగర్తలా, ఫిబ్రవరి 9:** త్రిపుర అసెంబ్లీకి ఈనెల 16న జరగనున్న ఎన్నికల్లో పోటీచేస్తున్న 259 మంది అభ్యర్థుల్లో 45 మంది కోటీశ్వరులున్నారు. 41 మందిపై క్రిమినల్‌కేసులు ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్‌ప్రకటించింది. కోటీశ్వరుల్లో అధికార బిజెపికి చెందిన అభ్యర్థులు 17 మందివరకూ ఉంటే టిప్రామోతాకి చెందినవారు తొమ్మిది మంది, సిపిఎం అభ్యర్థులు ఏడుగురు ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులుఆరుగురు కోట్లకు పడగలెత్తితే తృణమూల్‌కాంగ్రెస్‌కు చెందిన వారు నలుగురు ఉండగా ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కూడా కోటీశ్వరులేనని ఆనివేదిక చెప్పింది. త్రిపుర ఉపముఖ్యమంత్రి జిష్ణుదేవ్‌వర్మ 15.58 కోట్ల ఆస్తులతో అత్యంత ధనవంతునిగా ఉన్నారు. 13.90 కోట్ల ఆస్తులతో రాష్ట్రముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్‌సాహా నిలిచారు. ఇక 41 మంది అభ్యర్థులు తమపై క్రిమినల్ కేసులున్నట్లు అఫిడవిట్‌లో తెలిపారు. ఇక కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది అభ్యర్థుల్లో ఏకంగా ఏడుగురిపై క్రిమినల్‌కేసులున్నాయి.

# టర్కీకి రావద్దు.. సాయం పంపితే చాలు

## పాకిస్థాన్‌కు ముఖంమీదనే చెప్పిన టర్కీ

**ఇస్లామబాద్,ఫిబ్రవరి 9:** భూకంపబాధిత టర్కీ దేశంలో పర్యటించి తమ సానుభూతి సాయం అందచేసేందుకు వెళ్లాలని ప్రయత్నించిన పాక్‌ప్రధాని షాబాజ్ షరీఫ్‌కు చుక్కెదురయింది. భూకంపపీడిత తమ దేశంలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా పాక్‌ప్రధానికి ఆతిథ్యం ఇచ్చేందుకు టర్కీ ప్రస్తుతం తుర్కియే సిద్ధంగా లేదని ఆదేశంనుంచి సందేశం రావడంతో పాక్ ప్రభుత్వ పెద్దలు అవాక్కయ్యారు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌కు తుర్కియే మిత్రదేశం



కావడంతో ప్రధాని షరీఫ్ ఆదేశానికి స్వయంగా వెళ్లి సంఘీభావం ప్రకటించాలని నిర్ణయించారు. అయితే తుర్కియే దేశం ఇప్పటికే భూకంపం దెబ్బకు ఎంతమంది చని పోయారో తెలియదు, భారీ స్థాయిలో ఆస్తినష్టం వాటిల్లింది. సహాయక చర్యలకే సమయం సిబ్బంది చాలడంలేదు మీరు ఇక్కడ ఏముందనిచూసేందుకు వస్తారు. మీకు విఐపి సాంప్రదాయాలు ఇచ్చే పరిస్థితి లేదు మీకు ఆతిథ్యం ఇచ్చేందుకు తమ దేశం ప్రస్తుతంసుముఖంగా లేదని పాక్ ప్రధానికి ముఖంమీదనే చెప్పినట్లు ఆదేశం సందేశం పంపించింది. తన మిత్రదేశంనుంచి ఇలాంటి సందేశం వస్తుందని పాక్ ఎంతమాత్రం ఊహించలేదు. పాక్ సమాచార మంత్రి మరియం ఔరంగజేబ్ మాట్లాడుతూ ప్రధాని షరీఫ్ అంకారా బయలుదేరి వెళతారని, తుర్కియే అధ్యక్షుడు ఎర్డొగాన్‌ను కలిసి సంఘీభావం తెలుపుతారని ప్రధాని పర్యటన కారణంగా ఎపిసి సమావేశం వాయిదాపడిందని చర్చించి తర్వాత తేదీ నిర్ణయిస్తామని వెల్లడించారు. కానీ కొద్ది గంటల తర్వాతే తుర్కియే ప్రధాని ప్రత్యేక సహాయకుడు ఆజమ్‌జమీల్ ట్వీట్ ఆశ్చర్యం అనిపించింది. షరీఫ్‌కు ఆతిథ్యం ఇచ్చేందుకు తమ దేశం సుముఖంగా లేదని ఆమె తెలిపారు. సహాయక సిబ్బందిని పంపిస్తే చాలని మీరు రానవసరం లేదని ఆమె ట్వీట్‌చేసారు. దీనితో తమ ప్రధాని టర్కీ పర్యటన వాయిదాపడిందని పాకిస్థాన్ కవర్‌చేసుకోవాల్సి వస్తోంది.

# భారతీయ పౌరసత్వం వదులుకున్న వారు 16 లక్షలు

## తొమ్మిదేళ్లలో యేటికేడాది పెరుగుతున్న దరఖాస్తులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** విదేశాంగశాఖపరిధిలో నమోదయిన వివరాలప్రకారం 2011నుంచి సుమారు 16 లక్షలమంది భారతీయ పౌరసత్వాన్ని వదులుకున్నారని కేంద్ర విదేశాంగమంత్రి జైశంకర్ పార్లమెంటుకు వివరించారు.



2018లో ఈ సంఖ్య 1,34,561 మంది కాగా 2019లో 1,44, 017మంది, 2020లో 85,256, 2021లో 1, 63,370 మందివరకూ భారతీయ పౌర సత్వాన్ని త్యజించారని ఆయన తెలిపారు. గత ఏడాది అక్టోబరువరకూ చెప్పాలంటే 1,83,741 మంది తమ భారతీయపౌరసత్వం వదులుకున్నారని తెలిపారు. 2011నుంచి మొత్తంగా సాలీనా కలిపిన గణాంకాలు 16,21,561 మంది భారతీయ పౌరసత్వం వదులుకున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాలు మినహా ఇతర దేశాలనుంచి భారతీయపౌరసత్వం తీసుకున్నవారు 2015లో 93మంది, 2016లో 153, 2017లో 175, 2018లో 129, 2న019లో 113, 202027, 2021 42 మంది భారతీయ పౌరసత్వం తీసుకోగా గత ఏడాది మొత్తంగా 60 మంది భారతీయ పౌరసత్వం కోసం దరఖాస్తుచేసుకున్నట్లు తెలిపారు.

# ఆటో లారీ ఢీ: ఐదుగురు విద్యార్థులు మృతి

**రాయ్‌పూర్, ఫిబ్రవరి 9:** ఛత్తీస్ ఘర్‌లో ఘోరమైన రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. కాంకేర్‌జిల్లా భాను ప్రతాప్‌పూర్‌లో జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు విద్యార్థులు మృతిచెందారు. మరో ఏడుగురు తీవ్ర గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను చికిత్సకోసం సమీప ఆసుపత్రికి తరలించారు. భాను ప్రతాప్‌పూర్ కాంకేర్‌మధ్యకోరేర్ సమీపంలో ఆటోను లారీఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో ప్రయాణిస్తున్న ఐదుగురు విద్యార్థులు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఐదుగురు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం సంఘటనా స్థలానిక ఇచేరుకుని దర్యాప్తుప్రారంభించింది. ప్రమాదంపై కేసును కూడా నమోదుచేసారు.

# ప్రపంచంలో 67.68 కోట్లకు పెరిగిన వైరస్ బాధితులు

## 67.76 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 9:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.68 కోట్లమందికికరోనాసోకి 67.76 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 64.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.51కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.09 లక్షలమంది చనిపోయారు. మరో 6458 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.08 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.38 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.02 లక్షలమంది చనిపోయారు. మరో 8349 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.88 కోట్లకు పైగా నమోదుకాగా మరో 33.45 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.34 కోట్లమంది కరోనాసోకి వారిలో 15.32 లక్షలమంది చనిపోయారు. మరో 15,786 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.78 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.78 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.48 లక్షలమంది చనిపోయారు. మరో 10,217 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.60 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,711 మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటం చేస్తూనే ఉన్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 2,58,535 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,58,048 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,471 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,090 మంది ఇప్పటిక 'ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు ఆదేశాలు నివేదికలు పంపించాయి.

# ఒక్కరోజులో కరోనా కేసులు 108, మృతి ఒకరు


## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,748

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి 9:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 108 కేసులు నమోదయ్యాయి. మృతి ఒకరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,748 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,219మంది కోలుకోగా 1781 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,748కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,226కి చేరగా,79,88,724 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,946కి చేరింది.అందులో 67,57,153మంది కోలుకున్నారు.71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.077 చేరింది.అందులో 40,32,654మంది కోలుకున్నారు. 40,309 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,691కి చేరింది.అందులో 35,56,610 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# రాజకీయ చైతన్యం ఉన్న త్రిపురలో ఓటరుగా నమోదుకు అవాంతరాలెన్నో!

## 16న రాష్ట్రంలో పోలింగ్

## 29వ యేట ఓటరుగా గుర్తింపు కార్డు వచ్చింది: శరణార్థి ధర్మేంద్రరియాంగ్



**హడుక్‌లావో, ఫిబ్రవరి 9:** త్రిపురలో రాజకీయ చైతన్యం, స్పృహ ఎక్కువగా ఉన్నప్పటికీ ధర్మేంద్ర రియాంగ్ (29) ఇప్పటికీ ఓటు హక్కు పొందగలిగాడు. అయితే ఆయన తనకు 18 యేళ్లు రాగానే ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంతగానో ప్రయతి ్నంచినా తాను ఏ రాష్ట్రానికి చెందినవాడో స్పష్టత లేదు. దాంతో ఆయన ఓటరుగా నమోదు కావడానికి ఇంతకాలం పట్టింది. అలాగే. జనవరి 2020లో జరిగిన చతుర్భుజ ఒప ్పందం వరకు దాదాపు 40 వేల మంది ఇతర బ్రూ గిరిజన తెగల ప్రజల మాదిరిగా ధర్మేంద్రరియాంగ్ కూడా తన ఎన్నికల గుర్తింపుపై ఉన్న అనిశ్చితిని తొలగించుకునేందుకు రెండు రాష్ట్రాలు మిజోరం, త్రిపుర మధ్య తిరుగుతూనే ఉన్నారు. ప్రస్తుతానికి వస్తే ఈ నెల 16న త్రిపురలో ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నో అవంతరాల తర్వాత తాను మిజోరంలో ఓటరుగా తన ఓటు హక్కును వినియోగించుకో బోతున్నాను. ఓటు వేయగలుగుతున్నందుకు తానెంతగానో అనుభూతి చెందుతున్నానని ధర్మేంద్ర రియాంగ్ అన్నారు. తిరువనంతపురంలోని ఓ హోటల్‌లో వంటమనిషి పనిచేసే ధర్మేంద్ర రియాంగ్ ఎంతో ఆనందంగా తన ఫొటోతో కూడా ఓటరు గుర్తింపు కార్డు ప్రదర్శిస్తున్నాడు. బ్రూ గిరిజన తెగకు చెందిన శరణార్థి కుటుంబాల్లో ఒకటైన రియాంగ్ కుటుంబంలోని అయిదుగురు నటుంబస్తిలోని హడుక్‌లావోలో శాశ్వత నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఈ ప్రాంతం జాతీయ రహదారి 8కి మూడు కిలోమీటర్ల దూరంలోని త్రిపురకు చెందిన దలాయ్ జిల్లాకు దారి తీస్తుంది. కొత్తగా ఏర్పరచిన నివాస ప్రాంతంలో 11 కుటుంబాలకు ప్లాట్లు కేటాయించగా ఆ కుటుంబాల్లో రియాంగ్ కుటుంబం కూడా ఒకటి. ఈ ప్రాంతంలో దాదాపు 60 కుటుంబాలకుపైగా ప్లాట్లు కేటాయించారు. త్రిపుర రాష్ట్ర రాజధాని అగర్తల నుంచి దాదాపు 75 కిమీ దూరంలో హడుక్‌లావో నటున్‌బస్తీ ఉన్నది. మిజోరాం రాష్ట్రంలో మమిత్ జిల్లాలోని గ్రామం నుంచి నటున్‌బస్తీకి వెళ్లాంటే ప్రజా రవాణా సదుపాయం ద్వారా ఆరు గంటలు పడుతుంది. ఈ గ్రామంలోనే ధర్మేంద్రరియాంగ్ పుట్టారు. రియాంగ్‌కు ఇప్పుడు ప్రాంతం గురించేమీ గుర్తులేదు. 1997లో గిరిజన జాతుల మధ్య చేలరేగిన హింస, విధ్వంసం కారణంగా బలవంతంగా రియాంగ్ కుటుంబం అక ్కడ నుంచి త్రిపురలోని సహాయ పునరావాస శిబిరానికి వెళ్లిపోవాల్సి వచ్చింది. నైసింగ్‌పారాలోని సహాయ పునరావాస శిబిరంలో తమ కుటుంబం ఉన్నప్పుడు తాను కేరళ నుంచి అతికష్టంగా 30 రోజులు సెలవు తీసుకుని వచ్చే వాడిని. ఓటరు గుర్తింపు కార్డ పొందడానికి తాను ఈ ప్రాంతంలో అంతకు మూడింతల సమయాని ్న గడిపాను. మొత్తానికి తాను ఓటరు గుర్తింపు కార్డు పొందానని ఈ నెల 16న తాను ఓటు వేయబోతున్నట్లు ధరేం ద్ర రియాంగ్ తెలిపారు. మిజోరాం రాష్ట్రానికి పక్కనే ఉన్న ఉత్తర త్రిపుర జిల్లాలోని కాంచన్‌పూర్, పానీసాగర్ సబ్‌డివిజన్లలోని ఆరు పునరావాస శిబిరాల్లో నైసింగ్‌పారా కూడా ఒక పునరవాస శిబిరం. అయితే ఈ శిబిరాల్లో తలదాచుకున్నవారిలో శరణార్థుల్లో తొలుత వచ్చిన శరణార్థులు దలాయి జిల్లాలోని హడుక్‌లావో, దుక్‌లాయి గ్రామాల సమీపంలో 2021 సంవత్సరం ఏప్రిల్‌లో స్థిరనివాసం ఏర్పచుకున్నారు. రాష్ట్రంలోని 80వేల కొత్త ఓటర్లలో దాదాపు 5,645 బ్రూ గిరిజన తెగ కుటుంబాలకు చెందిన 14,054 మంది ఉన్నారని త్రిపుర ప్రధాన ఎన్నికల అధికారి కిరణ్‌కుమార్ దినకర్‌రావు గిట్టె అన్నారు. అయితే బ్రూ గిరిజన తెగల ప్రజలు ఓటర్లుగా నమోదు చేసుకునే ప్రక్రియ కొనసాగుతున్నదని ఆయన అన్నారు.



# భారత్‌పై ఆంక్షలు విధించబోం


## రష్యా చమురు కొనుగోలుపై అమెరికా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** రష్యా నుంచి చమురు దిగుమతుల్ని భారత్ గణనీయంగా పెంచుకుంటోంది. ఈ విషయంలో పాశ్చాత్య దేశాల ఒత్తిళ్లకు ఏమాత్రం తలొగ్గకుండా వ్యవహరిస్తోంది. ఉక్రెయిన్‌పై యుద్ధం నేపథ్యంలో ఆయా దేశాలు రష్యా చమురుపై విధించిన ఆంక్షల్ని భారత్ అవకాశంగా మార్చుకుంది. పలు దేశాల నుంచి వ్యక్తమైన విమర్శలకు స్వతంత్ర విదేశాంగ విధానంతో గట్టిగా బదులిస్తోంది. తాజాగా అమెరికా ఈ వ్యవహారంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అగ్రరాజ్యం స్పష్టం చేసింది. భారత్‌పై ఆంక్షలు విధించే ఆలోచనేమీ లేదని తేల్చి చెప్పింది. ఈ విషయాన్ని ఆ దేశ విదేశాంగ శాఖలో ఐరోపా, యురేషియా వ్యవహారాలను పర్యవేక్షించే అసిస్టెంట్ సెక్రెటరీ ఆఫ్ స్టేట్ కరెన్ డాన్‌ఫ్రెడ్ చెప్పారు. భారత్-అమెరికా మధ్య సంబంధాలు చాలా బలమైనవని తెలిపారు. ఉక్రెయిన్ ప్రజలకు భారత్ అందిస్తున్న మానవతా సాయాన్ని డాన్‌ఫ్రెడ్ కొనియాడారు. ఇది యుద్ధాలకు సమయం కాదని, చర్చలు, దౌత్యం ద్వారా సమస్యల్ని పరిష్కరించుకోవాలన్న ప్రధాని మోడీ హితవును కూడా స్వాగతిస్తున్నామన్నారు.

**అందుకే ఆంక్షలు విధించబోం:** మాస్కో నుంచి న్యూఢిల్లీ చమురు కొనుగోళ్లపై అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, ఈ దశాబ్దం చివరికల్లా రష్యా చమురు, గ్యాస్ 50శాతానికి తగ్గిపోతుందని డాన్‌ఫ్రెడ్ అన్నారు. ఈ నేపథ్యంలో ఆయా దేశాలపై ప్రత్యేక ఆంక్షల వల్ల అంతర్జాతీయంగా పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చునని తెలిపారు. అందుకే రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడంపై తమకు ఎలాంటి ఇబ్బందిలేదని స్పష్టం చేశారు. రష్యా చమురుపై విధించిన ఆంక్షల ఫలితం ఇప్పటికే కనిపిస్తోందన్నారు. ఆ దేశ బడ్జెట్‌లో లోటు ద్వారా ఈ విషయం స్పష్టమవుతోందన్నారు.

**రష్యా నుంచే 28శాతం:** రష్యా నుంచి మన దేశానికి ముడిచమురు దిగుమతులు అంతకంతకూ పెరుగుతున్నాయి. జనవరి నెలలో ఎప్పుడూ లేని స్థాయికి చేరాయి. ఒకప్పుడు ఒక శాతం కూడా లేని దిగుమతులు ఇప్పుడు ఏకంగా 28శాతానికి చేరినట్లు ఎనర్జీ కార్గో ట్రాకర్ వొర్టెక్సా ఇటీవల వెల్లడించింది. ఉక్రెయిన్‌పై సైనిక చర్యకు ముందు రష్యా నుంచి మన క్రూడాయిల్ దిగుమతులు కేవలం 0.2 శాతం మాత్రమే. ఉక్రెయిన్‌పై దాడి తర్వాత పశ్చిమ దేశాలు ఆ దేశంపై ఆంక్షలు విధించాయి. దీంతో ఆదాయం కోసం ముడి చమురును రాయితీ ధరకే ఆ దేశం అందిస్తోంది. దీంతో చైనా, భారత్ ఆ దేశ నుంచి తక్కువ ధరకే ముడిచమురును దిగుమతి చేసుకుంటున్నాయి. ఈ క్రమంలోనే జనవరిలో రష్యా ముడిచమురు వాటా 28శాతానికి చేరింది. డిసెంబర్‌లో ఈ వాటా 26శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ 20శాతం, సౌదీ అరేబియా 17శాతం, అమెరికా 9శాతం, 26 శాతంగా ఉంది. రష్యా తర్వాత ఇరాక్ 20శాతం, సౌదీ అరేబియా, 17శాతం, అమెరికా 9శాతం, యుఎఇ 8శాతం అత్యధికంగా మన దేశానికి చమురును సరఫరా చేస్తున్నాయి.

# కొలీజియం సిఫారసులు అవసరమైతే వెనక్కి పంపించవచ్చు




## పార్లమెంటులో న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థపై కేంద్రం వర్సెస్ సుప్రీంకోర్టుమధ్య నలుగుతున్న వివాదం నేపథ్యంలో కొల్లిజియం సిఫారసులపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు పార్లమెంటులో తన వాదనలు వినిపించారు. సుప్రీంకోర్టు కొల్లిజియంవ్యవస్థకు 10 ప్రతిపాదనలను మరోసారి పరిశీలించాలని కోరినట్లుకేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటించారు. ఈ పది ప్రతిపాదనల్లో కొల్లిజియం తనముందున్న సిఫారసులనే మూడు కేసులకు చేసిందని, మిగిలిన ఏడు ప్రతిపాదనలను కొల్లిజియం అదనపు సమాచారం హైకోర్టుకొల్లిజియంనుంచి కోరిందని చెప్పారు. సుప్రీంకోర్టు కొల్లిజియం వ్యవస్థ సిఫారసు చేసిన పది ప్రతిపాదనలను ఇటీవలే తిరిగి పరిశీలించాలని వెనక్కిపంపించినట్లు తెలిపారు. ప్రభుత్వానికి వచ్చిన వివిధ నివేదికలు, సమాచారం ఆధారంగా కొల్లిజియం సిఫారసులు పునఃపరిశీలనచేయాలనికోరినట్లు తెలిపారు. గతంలో కూడా కేంద్రం కొన్ని కొల్లిజియం సిఫారసులను వెనక్కిపంపించిన అంశాన్ని ఆయన గుర్తుచేసారు. గతంలోకూడా ఇలా వెనక్కిపంపించిన ప్రతిపాదనలను కొల్లిజియం మరోసారి పరిశీలనచేసిందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఉన్న హైకోర్టు న్యాయమూర్తుల నియామకాల విధానంలో హైకోర్టు చీఫ్‌జస్టిస్ పంపించిన ప్రతిపాదనలను సుప్రీంకోర్టుద్వారా న్యాయశాఖకు వస్తుందని అన్నారు. ఇద్దరు అత్యంత సీనియర్లుగా ఉన్న న్యాయమూర్తులను సుప్రీంకోర్టు నియామకాలకు సిఫారసులు అందుతాయన్నారు. అభ్యర్థులపై వచ్చిన సమగ్ర సమాచారం ఆధారంగా కేంద్ర న్యాయశాఖమంత్రి ఈ సిఫారసులను అంగీకరించడం జరుగుతుందన్నారు. ఈ మొత్తం సమాచారాన్ని భారత ప్రధాన న్యాయమూర్తికి పంపించి ఆయన సలహా కోరతామని, తదనంతరం ప్రభుత్వం హైకోర్టులనుంచి వచ్చిన ఈప్రతిపాదనలన్నింటినీ సుప్రీంకోర్టు కొల్లిజియంకు పంపించడం జరుగుతుందని కిరణ్ రిజిజు వెల్లడించారు.

# వాజ్‌పేయి మాటలు ఇంకా రికార్డుల్లోనే

## ప్రసంగ పదాల తొలగింపులపై ఖర్గే


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అమెరికాకు చెందిన హిండెన్‌బెర్గ్ సంస్థ అదానీ గ్రూప్‌పై ఇచ్చిన నివేదిక రాజకీయ దుమారం రేపుతూనే ఉంది. దీనిపై ప్రధాని మోడీని ఉద్దేశిస్తూ కాంగ్రెస్ అగ్రనేతలు పార్లమెంట్‌లో చేసిన వ్యాఖ్యలు రికార్డుల నుంచి తొలగించారు. ఇప్పటికు రాహుల్ గాంధీ విమర్శల్లోని కొన్ని పదాలను తొలగించగా, తాజాగా మల్లికార్జున ప్రసంగం విషయంలోనూ అదే పరిస్థితి ఎదురైంది. దీనిపై ఆయన రాజ్యసభ చైర్మన్‌ను ప్రశ్నిం చారు. 'నా ప్రసంగంలో



ఎవరిపట్లా అమర్యాదకరమైన, నిందారోపణలు ఉన్నాయని నేను అను కోవట్లేదు. అందులోని కొన్ని పదాలను వక్రీకరించారు. మీకు అనుమానం ఉంటే, దాన్ని ఇంకో రూపంలో ప్రాతవించి ఉండాల్సింది. కానీ మీరు ప్రసంగంలోని కొన్ని పదాలు తొలగించాలని చెప్పారు. గతంలో మాజీ ప్రధాని వాజ్‌పేయీ, మారో మాజీ ప్రధాని పివి నరసింహారావుకు వ్యతిరేకంగా వాడిన పదం ఇంకా రికార్డుల్లో ఉంది' అని ఖర్గే గుర్తుచేశారు. అలాగే బుధవారం ప్రధాని ప్రసంగంపై ఖర్గే మీడియాతో మాట్లాడారు. 'అదానీ అంశంపై మేం అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానం ఇవ్వలేదు. ఆయన ఎప్పుడూ వాస్తవ సమస్యను దారిమళ్లిస్తూ మాట్లాడతారు' అని విమర్శలు చేశారు. ఈ బడ్జెట్ సమావేశాల్లో అదానీ వ్యవహారంపై రగడ నడుస్తోంది.

# చైనా చొరబాట్లపై ఆధారాలతో మాట్లాడాలి

## అధిర్‌రంజన్‌కు అమిత్‌షా క్లాస్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** భారత్‌లోకి చైనా చొరబాట్లు పెరుగుతున్నాయంటే లోక్‌సభలో విపక్షనేత అధిర్‌రంజన్‌చౌదరి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా తీవ్రంగా వ్యతిరేకించారు. వార్తాపత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా మాట్లాడవద్దని, అధికారిక పత్రాలుంటే వాటి ఆధారంగా వ్యాఖ్యలుచేయాలని హోంమంత్రి హితవు పలికారు. పార్లమెంటులో వాస్తవాధీనరేఖ వెంబడి చొరబాట్లపై ఎందుకు చర్చించడంలేదని అధిర్‌రంజన్ లోక్‌సభలో చర్చకు తెరతీసారు. దివంగత ప్రధాని జవహర్‌లాల్‌నెహ్రూ సైతం పార్లమెంటులో ఈ చర్చకు అనుమతించారని గుర్తుచేసారు. దీనిపై అమిత్‌షా మాట్లాడుతూ ఈ చర్చను వేలాది ఎకరాలభారతభూమి నష్టపోయినపుడు అనుమతించారని, ఇపుడు అలాంటి పరిస్థితులే లేవని అసలు ఆక్రమణలే లేనపుడు చర్చలు ఎలా అనుమతిస్తామని అమిత్‌షా స్పందించారు. ఎవరు ఎలా మాట్లాడినా అభ్యంతరం లేదని, వార్తాపత్రికల కథనాలు కాకుండాపార్లమెంటు రికార్డుల ఆధారంగా మాట్లాడితే ఎలాంటి ఆక్షేపణ ఉండదని అమిత్‌షా మరోసారి చురకలు వేసారు. కేంద్ర న్యాయశాఖమంత్రి కిరెన్ రిజిజు కూడా ఆధిర్‌రంజన్ వ్యాఖ్యలకు స్పందించారు. ఆధిర్ పార్లమెంటులో మాట్లాడుతూ బిజెపి ఎంపి తాపిర్ గావ్ చైనా ఆక్రమణలు జరుగుతున్నట్లు వెల్లడించిన అంశాన్ని అమిత్‌సా ఇటు కిరణ్‌రిజిజు ఈ వ్యాఖ్యలను ప్రతిఘటించారు.

# సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి ఆర్థిక చేయూత

**- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అంబటి**

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో గత మూడేళ్ళలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా రూ.7.52 కోట్ల సంక్షేమ సాయం అందింది. వీటిలో సంక్షేమ పథకాలకు రూ.6.85 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.67.78 లక్షలు మంజూరయ్యాయని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను అందించారు. సంక్షేమ ఫలాలు అందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు.



ప్రభుత్వ పనితీరును, వాలంటీర్ల సేవలపై ఆరా తీశారు. సంక్షేమ సాయం వివరాలను వెల్లడించారు.

**రూ.6.85 కోట్ల సంక్షేమ సాయం...**

రైతు భరోసా ద్వారా 112 మందికి రూ.48.6 లక్షలు, అమ్మఒడి ద్వారా 427 మందికి రూ.1.35 కోట్లు, వైఎస్సార్ చేయూత ద్వారా 311 మందికి రూ.11.55 లక్షలు, జగనన్న తోడు ద్వారా 81 మందికి రూ.16.1 లక్షలు, వైఎస్సార్ ఆసరా ద్వారా 716 మందికి రూ.1.32 కోట్లు, డ్వాక్రా సున్నా వడ్డీ రుణాల ద్వారా 680 మందికి రూ.1.43 కోట్లు, కాపు నేస్తం ద్వారా 5 మందికి 1.50 లక్షలు, వాహన మిత్ర ద్వారా 21 మందికి రూ.3.6 లక్షలు, విద్యాదీవెన ద్వారా 72 మందికి రూ.27.80 లక్షలు, వసతి దీవెన ద్వారా 72 మందికి రూ.13.90 లక్షలు, వైఎస్సార్ పెన్షన్ కానుక ద్వారా 490 మందికి రూ.1.4 కోట్లు, వైఎస్సార్ ఈబీసీ ద్వారా 5 మందికి రూ.1.35 లక్షలు, జగనన్న చేదోడు ద్వారా 30 మందికి 6 లక్షలు, రైతులకు ఇనుపుట్ సబ్సిడీ ద్వారా 1 మెంబెర్‌కి రూ.12,500లు, వైఎస్సార్ ఆరోగ్య ఆసరా ద్వారా 22 మందికి రూ.1.20 లక్షలు, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా 74 మందికి రూ.1.59 లక్షలు, వైఎస్సార్ భీమా ద్వారా 6 మందికి రూ.6 లక్షలు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (రైతులకు) 12 మందికి రూ.1.25 లక్షలు సంక్షేమ సాయం అందించామన్నారు.

**రూ.67.78 లక్షలతో అభివృద్ధి పనులు...**14వ ఆర్థిక సంవత్సరంలో సి.సి.రోడ్డు పనులకు గాను రూ.7.40 లక్షల పనులు 15వ ఆర్థిక సంవత్సరంలో సి.సి.రోడ్డు గాను రూ.7.13 లక్షలు, 15వ ఆర్థిక సంవత్సరంలో సి.సి.డ్రైన్ల నిర్మాణంకు రూ.11.95 లక్షలు, సాధారణ నిధుల నుంచి సి.సి.డ్రైన్ల నిర్మాణంకు రూ.36.50 లక్షల పనులు, సాధారణ నిధుల నుంచి సి.సి.రోడ్డు కొరకు రూ.4.8 లక్షలతో వార్డులో అభివృద్ధి పనులు జరిగాయని వివరించారు. కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబుతో పాటు మున్సిపల్‌శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పలు వార్డుల కౌన్సిలర్లు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమాన్ని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, 27వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ షేక్.నాగూర్ మీరాన్, కోటేశ్వరరావు నాయక్, మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# కొత్త రామకృష్ణ సహకారంతో కంటి ఆపరేషన్‌కు సంబంధించిన ఫర్నీచర్ బహూకరణ

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** స్థానిక గవర్నమెంట్ హాస్పటల్‌లో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ చొరవతో సుమారు రూ.10 లక్షల విలువ చేసే కంటి ఆపరేషన్ పరికరాలు గురువారం హాస్పటల్‌కు వచ్చాయి. ఆ పరికరాలు భద్రపరచుటకు అవసరమైన ఫర్నీచర్ లేకపోవడం వల్ల హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ సహకారంతో ఫర్నీచర్ చేయించి అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకట్రావు మాట్లాడుతూ అనునిత్యం హాస్పిటల్‌కి అందుబాటులో ఉండి అవసరమైన పరికరాలను, సదుపాయాలను



అందిస్తున్న కొత్త రామకృష్ణని ప్రత్యేకంగా అభినందించారు. కంటి వైద్యురాలు తనూజ మాట్లాడుతూ కొత్త రామకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆపరేషన్ పరికరాలు రావడంలో కీలకపాత్ర వహించారన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సూపరింటెండెంట్ వెంకట్రావు, కంటి వైద్యురాలు తనూజ, హెడ్ నర్సు రమణమ్మ, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్యకర్తకు యువనేత శివరామ్ నివాళి

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త ఆకస్మికంగా మరణించడం పట్ల సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు కోడెల శివరామ్ సంతాపం తెలియజేశారు. సత్తెనపల్లి రూరల్ మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన పార్టీ క్రియాశీలక కార్యకర్త ఒంటిపులి నాగేశ్వరరావు బుధవారం ఆకస్మికంగా



మృతిచెందారు. కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్ గురువారం నాగేశ్వరరావు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట పలువురు టిడిపి నాయకులు ఉన్నారు.

# రాజ్యాధికార చైతన్యయాత్ర

**క్రోసూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** రాజ్యాధికార చైతన్యయాత్ర గురువారం స్థానిక హార్డ్ మహిళా కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి హాజరై మాట్లాడారు. బహుజనుల సంక్షేమం కోసం బిఎస్పీ పార్టీ కృషి చేస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కొరకు రాజ్యాధికారాన్ని సాధిద్దామమన్నారు. రానున్న ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ బలంగా ఉంటుందన్నారు. బహుజనుల అభివృద్ధికి తోడ్పడే పార్టీ బిఎస్పీ



పార్టీ అని అన్నారు. ఏ కులానికి, మతానికి చెందిన పార్టీ కాదని, అన్ని వర్గాలకు అండగా నిలిచే పార్టీ అని అన్నారు. ముందుగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు బాబురావు, రాష్ట్ర కోఆర్డినేటర్ చిత్రసేన్, రాష్ట్ర కమిటీ సభ్యులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# 134వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** స్థానిక తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ భవన్ వద్ద మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ గురువారం 134వ రోజుకు చేరింది. కార్యక్రమంలో నిరుపేదలకు, కూలీలు, పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యం

**క్రోసూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

రానున్న ఎన్నికల్లో బిజెపి విజయం తథ్యమని పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబు అన్నారు. మండల కేంద్రమైన క్రోసూరులోని కళ్యాణ మండపంలో గురువారం 2023-24 కేంద్ర బడ్జెట్‌పై సదస్సు నిర్వహించారు. సదస్సులో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలు అభివృద్ధి వైపు పయనించే విధంగా కేంద్ర బడ్జెట్ ఆమోదం ఉందన్నారు. దేశ ప్రయోజనాలకై కేంద్ర



ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అంతా తామే చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ డప్పు కొట్టుకుంటుందని ఆరోపించారు. కేంద్రం రూ.75 కోట్లు రాష్ట్రానికి అందించినా ఇక్కడి ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా పబ్బం గడిపిందన్నారు. పలు దేశాలు ముందంలో ఉన్నప్పటికీ మన దేశం మాత్రం వెనుకబడిందన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పక్కాల సూరిబాబు మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలలో బిజెపి విజయ కేతనం ఎగురవేస్తుందన్నారు. అందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పని చేయాలన్నారు. నిరుపేదల గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.1.20 లక్షలు కేటాయిస్తూ ఇప్పటికే ఐదు లక్షల ఇళ్ళు మంజూరు చేసినా వైకాపా ప్రభుత్వం మాత్రం జగనన్న కాలనీ పేరుతో పబ్బం గడుపుతూ కేంద్రం ప్రభుత్వం పేరును ప్రస్తావించకపోవడం దుర్మార్గమన్నారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందన్నారు. మార్చి 11వ తేదీ నుండి ప్రజాపోరు పేరుతో అన్నీ గ్రామాలలో పర్యటిస్తూ భాజపా బలోపేతానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దాసు కుటుంబానికి ఆర్థికసహాయం అందజేత

**అచ్చంపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :**

మండలంలోని మాదిపాడు గ్రామానికి చెందిన యాంపోగు దాసు ఇటీవల మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని గురువారం యువనేత కొరివి వెంకట నరేష్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన బాధిత కుటుంబసభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా దాసు మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని కొరివి వెంకట నరేష్



తెలియజేశారు. ఆయన వెంట మండల కోర్ కమిటీ సభ్యులు కరీమ్, జిల్లా వైకాపా ఎస్.సి.విభాగం సెక్రటరీ చిట్యాల దావీదు, గ్రామ వైకాపా అధ్యక్షులు యాంపోగు దాసు, మాజీ ఎంపిటిసి తుమాటి సత్తయ్య, సత్తెమ్మతల్లి దేవస్థాన పూజారి కొరివి పెద్ద సత్యం, పాతూరి ఆదాం, యాంపోగు కనికరం, ఉమ్మడి గుంటూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి దేవరశెట్టి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# బీసీని సిఎం చేయడమే బిఎస్పీ లక్ష్యం

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సత్తెనపల్లి తాలూకా సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన బహుజన రాజ్యాధికార యాత్ర 15వ రోజు సభ సత్తెనపల్లిలో గురువారం నిర్వహించారు. ఈ సభలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొక్కా పరంజ్యోతి, రాష్ట్ర కమిటీ సభ్యులు దాసరి బాలయ్య పాల్గొన్నారు. సభలో రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బీసీలకు 100 సీట్లు



కేటాయించాలని, రానున్నది బహుజన రాజ్యమని బీసీని సిఎం చేసే బాధ్యత బిఎస్పీదేనన్నారు. అనంతరం బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా బిఎస్పీ ఇన్‌చార్జి నెరేళ్ళ రాజు, సత్తెనపల్లి నియోజకవర్గ కన్వీనర్ పేరిపోగు నవీన్‌బాబు, అధ్యక్షురాలు గుజ్జర్లపూడి కస్తూరి, కోకన్వీనర్ బొక్క సంగీతరావు, పట్టణ అధ్యక్షులు గుజ్జర్లపూడి నాగరాజు, సీనియర్ నేతలు బండారు రవి, గరికపాటి బెన్ని, కె.దేవానంద్‌కుమార్, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చేతిరాత పోటీల విజేతలకు బహుమతుల పంపిణీ

**క్రోసూరు, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** స్థానిక సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో గురువారం మదర్ ఆంతోనమ్మ (మేనేజర్ ఆఫ్ స్కూల్స్ కాలేజెస్), అసిస్టెంట్ మదర్. ఆంటోనీ మేరీలు పాఠశాలను సందర్శించారు. వేద అకాడమీ వారు తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన చేతిరాత పోటీలలో ఉభయ రాష్ట్రస్థాయిలో జూనియర్స్ విభాగంలో రెండవ బహుమతిని పి.అమృత, సీనియర్స్ విభాగంలో ఏ.సువర్షిణిలకు నగదు బహుమతితోపాటు ప్రశంసాపత్రాన్ని



అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు ఇవ్వడం జరిగింది. అంతేగాక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సైన్స్ ప్రదర్శనను తిలకించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థిలో అంతర్లీనంగా దాగి వున్న ప్రతిభను వెలికి తీయడమే కాకుండా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి మదర్ అంతోనమ్మ మాట్లాడుతూ కష్టపడి చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ ఆంథోని, సిస్టర్ థెరిస్సా, ప్రధానోపాధ్యాయురాలు మేరీ రజిత, ఉపాధ్యాయులు పాల్గొని జయప్రదం చేశారు.

# గర్భిణీ స్త్రీలకు అమృతాహారం పంపిణీ

**అచ్చంపేట, ఫిబ్రవరి 9 ప్రభాతవార్త :** శ్రీ సత్యసాయి సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వైద్యసేవల కోసం వచ్చే గర్భిణీలకు గురువారం అమృతాహారం పంపిణీ చేయడం జరిగింది. ప్రతి నెల ఇదే విధంగా అమృతాహారాన్ని అందిస్తామని సమితి కన్వీనర్ తిమ్మిశెట్టి రాంబాబు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా 120 మందికి అమృతాహారం అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మామిళ్ళపల్లి విజయలక్ష్మి, జిల్లా కోఆర్డినేటర్ సూదా



వెంకటేశ్వరరావు, వైద్యులు శ్యామల, రాజేష్, సమితి సభ్యులు గొల్లపూడి అనీల్‌కుమార్, గార్లపాటి సాంబశివరావు, పొట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టీ వసూళ్లు అధికమే

స్తున్న శాఖలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన అధికారుల నుంచి ఆదాయ వృద్ధి, పన్నుల వసూళ్లపై సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి ఆరునెలలు ఆదాయాలను పరిశీలిస్తే రాబడి వృద్ధి బాగున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జీఎస్‌టీ వసూళ్లతో సహా ఇతర ఆదాయాలు నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరువలో ఉన్నాయని తెలిపారు. పారదర్శక విధానాలు, నిబంధనలు కచ్చితంగా గాడిలో ఉన్నట్లు అధికారులు వివరించారు. ట్యాక్స్ ఇన్ఫర్మేషన్, ఇన్వెస్టిమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అభివృద్ధి పరిచామన్నారు. హెచ్‌ఓడి కార్యాలయంలో డేటా అనలిటిక్స్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. దీనికి సంబంధించిన సిబ్బందిని కుడా నియమించామని తెలిపారు.

ఈసందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ ఆదాయ వృద్ధిలో నూటికి నూరుశాతంలక్ష్యాలను సాధించాలన్నారు. గ్రామాల్లో అక్రమ మద్యం, నాటు సారా నియంత్రణపై మహిళా పోలీసులు పూర్తి స్థాయిలో దృష్టి కేంద్రీకరించి పనిచేయాలన్నారు. నివేదికలను రూపొందించి అధికారులకు పంపించాలన్నారు. ఈ నివేదిక ఆధారంగా చర్యలు చేపట్టాలన్నారు. స్థానికంగాను ఈ అంశాలపై వెంటనే ఎక్సైజ్. పోలీసు శాఖలకు సమాచారం అందించడం చేయాలన్నారు. ముందుగా తమపరిధిలో చర్యలు చేపట్టాలన్నారు. నాటు సారా తయారీ వృత్తిగా కొనసాగిస్తున్న వారి జీవితాలను మార్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యామ్నాయ జీవనోపాధి మార్గాలను వారికి అందుబాటులోకి తీసుకుని రావాలన్నారు. దీని కోసం కార్యచరణ చేపట్టాలన్నారు. రిజిస్ట్రేషన్ ఆదాయాలపై అధికారులు పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు.

రిజిస్ట్రేషన్ ఆదాయాలపై ఉన్నత స్థాయిలో కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందులో ఐఏఎస్ అధికారులు ఎంటీ కృష్ణబాబు, రజత్ బార్గవ, నీరబ్‌కుమార్ ప్రసాద్, గుల్జార్‌లను సభ్యులుగా పెట్టాలన్నారు. రెండు వారాల్లోగా ఈ కమిటీ నివేదికను అందివ్వాలన్నారు. రిజిస్ట్రేషన్ చేయించేకోవాల్సిన సేవలు ఏంటీ. వాటివల్ల ఎలాంటి హక్కులు దాఖలు పడతాయనే అంశంపై ఉపయోగాలను ప్రజలకు వివరించాలన్నారు. నాన్ రిజిస్ట్రేషన్ పరిస్థితులను పూర్తిగా తొలిగించాలన్నారు. ఇందులో ప్రొఫెషనల్ ఏజెన్సీల సహకారం తీసుకోవాల న్నారు. ఆస్తుల విలువ మదింపు, మిగతా రాష్ట్రా లతో పోలిస్తే మన దగ్గర పరిస్థితులు ఏలా ఉన్నాయి? తదితరంశాలు హేతుబద్ధత ఉండేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రజలకు సులభతరం చేసేందుకు, అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు ప్రొఫెషనల్ ఏజెన్సీల నుంచి సలహాలు సూచనలు స్వీకరించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో సంపూర్ణంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ నడిచేందుకు తగిన మార్గదర్శకాలను కూడా రూపొందించాలన్నారు. భూములు, ఆస్తులే కాకుండా రిజిస్ట్రేషన్ చేయించుకోదగిన సేవల వివరాలను పోస్ట ర్ల రూపంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలతో ఏరా ్పటు చేయాలన్నారు. దీంతో పాటు గ్రామ వాలంటీర్లు సచివాలయాల సిబ్బంది సంబంధిత సమాచారాన్ని కలిగి ఉండాలన్నారు. ప్రతి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ ఫిర్యాదు నెంబరు అందుబాటులో ఉంచాలన్నారు. గనులు, ఖనిజాల నుంచి గతేడాది మంచి ఆదాయం లభించిందన్నారు. మైనింగ్ కోసం ఇప్పటికే అనుమతులు పొందిన వారు, లీజు లైసెన్సులు పొందిన వారు మైనింగ్ ఆపరేషన్ కొనసాగించేలా చూడాలన్నారు. దీని వలన ఆదాయాలు పెరుగుతాయన్నారు. ఆపరేషన్‌లో లేని వాటిపై దృష్టి పెట్టి, లీజుదారులకున్న ఇబ్బందులను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మైనింగ్ ఆపరేషన్ చేయక పోవడానికి కారణం ఏమిటీ?. వారికున్న ఇబ్బందులు ఏమీటీ? వారికి చేదోడుగా ఎలా నిలవాలి తదితరంశాలపై మార్గదర్శక ప్రణాళికను తీసుకోవాలన్నారు.

రవాణా శాఖలో ఆదాయం పెంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కవలం పన్నులు పెంచడమే ఆదాయం అనుకో కుండా శాఖాపరంగా ఆలోచన చేయాలన్నారు. పొరుగు రాష్ట్రాలతోపోలిస్తే, వాహనాల కొనుగోలుకు తగిన సానుకూల పరిస్థితులు మన రాష్ట్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వంనుంచి డబ్బు తీసుకుని డీలర్లు లబ్దిదారులకు వాహనాలు ఇవ్వని పరిస్థితులు తమ దృష్టికి వచ్చాయన్నారు. ఇటువంటి వాటిపై అధికారులు వెంటనే స్పందించి సంబంధిత డీలర్లపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ఉపముఖ్య మంత్రి (ఎక్సైజ్) నారాయణస్వామి, అటవీ పర్యావరణ సైన్స్ టెక్నాలజీ ఎస్పీసీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఎక్సైజ్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ఎస్పీసీఎస్ రజత్ భార్గవ్, గనులు భూగర్భశాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణస్వామి, హోంశాఖ ముఖ్య కార్యదర్శి హరీష్‌కుమార్ గుప్తా, రవాణా శాఖ కమీషనర్ పీఎస్‌ఆర్ ఆంజనేయులు, వాణిజ్య పన్నుల శాఖ కమీషనర్ ఎం.గిరిజాశంకర్, ఆర్థిక శాఖ కార్యదర్శి గుల్జార్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమీషనర్ ప్రవీణ్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# బిసి డిమాండ్ల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరితో ఆర్.కృష్ణయ్య భేటీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** కేంద్రప్రభుత్వం బిసిల విద్య, ఉద్యోగ, శిక్షణ ,అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జాతీయ బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి.ఆర్.కృష్ణయ్య భేటీ కేంద్రమంత్రి హర్దీప్‌సింగ్ పూరితో భేటీ అయ్యారు. గురువారం ఢిల్లీలోని కేంద్రమంత్రి ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పలుఅంశాలపై చర్చించి 15డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో బిసిబిల్లుపెట్టి బిసిలకు 50శాతం రిజర్వేషన్లు పెట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని అలాగే జనాభా గణనలో కులగణన జరిగేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా పంచాయితీరాజ్ సంస్థల్లో బిసిరిజర్వేషన్లలను 34శాతం నుంచి 52శాతానికి పెంచాలని, బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని కోరామన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బిసిలకు సామాజిక రక్షణ ,భద్రత కల్పించడానికి బిసియాక్ట్ తీసుకురావాలన్నారు. అంతేకాకుండా కేంద్రంలో ఖాళీగా ఉన్న 16లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరినట్లు పేర్కొన్నారు. ఈసందర్భంగా హర్దీప్‌సింగ్ పూరి స్పందిస్తూ బిజెపి ప్రభుత్వం కులాల వారిగా లెక్కలు తీయడానికి సుముఖంగా ఉందని ప్రధానిమోదీతోపాటు ఇతర కేంద్ర మంత్రులతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, భూపేష్‌సాగర్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఎన్.మారేష్, భాషయ్య, రాకేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం పట్ల అంకితభావం

**సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఈశ్వర్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** సంక్షేమం పట్ల తమ ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తోందని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాన రోల్ మోడల్‌గా ఉందని చెప్పారు. వివిధ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా శాసనసభలో గురువారం మంత్రి సమాధానమిస్తూ కేంద్రం నుండి ఎటువంట సహకారం లేకున్నా తెలంగాణ ప్రగతిలో దూసుకుపోతోందన్నారు. దారిద్ర్యం అనుభవిస్తున్న దళితుల్లో వెలుగులు నింపేందుకు దళిత బంధును తీసుకొచ్చారని చెప్పారు. దళిత చైతన్య జ్యోతి స్ఫూర్తితో దళిత బంధు పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. దళిత కుటుంబానికి ఉపాధి కల్పన కోసం 10 లక్షల రూపాయలు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేకుండా గ్రాంట్‌గా ఇస్తున్నామన్నారు. అనివార్యంగా దెబ్బతిన్న లబ్దిదారుల కుటుంబాలను ఆదుకునేందుకు దళిత రక్షణ నిధిని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దళిత బంధు ద్వారా మినీ డైరీలు, గొర్రెలు, మేకలు, ట్రాక్టర్లు, సెంట్రింగ్ తదితర స్వయం ఉపాధి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకూ దళిత బంధు కింద 38,323 మంది లబ్దిదారులకు 4,191.8 కోట్ల రూపాయలను ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లఓ 17,700 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందన్నారు.

# తల్లి తల నరికిన కసాయి

**జనగామ జిల్లాలో దారుణం**

**పోలీసుల ఎదుట లొంగిపోయిన నిందితుడు**

**భూపంచాయతీ కారణమంటున్న గ్రామస్తులు**

**జనగామ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :**

జనగామ మండలంలోని మరిగడి గ్రామంలో ఓ వ్యక్తి ఆస్తి విషయంలో కన్నతల్లిని కత్తితో తలనరికిన సంఘటన గురువారం ఉదయం జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించిన పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.....మరిగడి గ్రామానికిచెందిన కురాకుల మణెమ్మ(55)కు కొడుకు కన్నప్ప, కుమార్తెలావణ్య ఉన్నారు. భర్తరాజయ్య పదేళ్ల క్రితం చనిపోయాడు. వీరికి పది ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. మణెమ్మ కుమార్తె లావణ్య ఇటీవల భద్రాచలానికి చెందిన ఓర్సు సాయిని ప్రేమ వివాహం చేసుకుంది.

ఉన్న భూమిలో నాలుగు ఎకరాలు కొడుకుకు తెలువకుండా కుమార్తెకు మణెమ్మ రిజిస్ట్రేషన్ చేసింది. దీంతో ఇంట్లో గొడవలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం సైతం గొడవ జరిగిందని, ఈ గొడవలోమణెమ్మ తలకు గాయమై ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకుని బుధవారం రాత్రి ఇంటికి చేరుకుంది. మిగిలిన ఆరు ఎకరాల భూమిని కుమారెడికి తెలియకుండా మణెమ్మ తన పేరున రిజిస్ట్రేషన్ చేసుకునే క్రమంలో ఈవిషయం కన్నప్పకు తెలిసింది. ఆస్పత్రి నుంచి ఇంటికి వచినచన తల్లి కొడుకుల మధ్య గురవారం ఉదయం మళ్లీ గొడవ జరిగింది. ఈక్రమంలో క్షణికావేషంలో ఈ హత్యకు దారితీసిందని తెలిపారు. హత్యచేసిన అనంతరం నిందితుడు జనగామ పోలీస్‌స్టేషన్లఓ లొంగిపోయాడు. ఇదిలి ఉండగా ఘటన స్థలానికి జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి, సీఐ ఎలబోయిన శ్రీనివాసయాదవ్ చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పేద విద్యార్థుల చదువుకోసం మాస్టారు పోరాటం

ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్‌తో కలిసి తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం సార్ (తెలుగు), , వాతి (తమిళ్) శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ , సాయిసౌజన్య నిర్మాతలు. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్తామీనన్ జంటగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈచిత్రం ఫిబ్రవరి 17న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ధనుష్ నటించిన తొలి తెలుగు సినిమా కావటంతో



భారీ అంచనాలు నెలకొన్నాయి.. తాజాగా హైదరాబాద్‌లోని ఎఎంబి సినిమాస్‌లో ఈచిత్రం ట్రైలర్ను విడుదల చేశారు.. హీరో ధనుష్, సంయుక్తా మీనన్, దర్శకుడు వెంకీ అట్లూరి తదితరులు పాల్గొన్నారు. ధనుష్ మాట్లాడుతూ, ఇది నాకు ప్రత్యేకమైన రోజుల అన్నారు. ఇది నా మొదటి తెలుగుసినిమా అని చెబుతూ, చాలా సంతోషంగా ఉందన్నారు. ఒకపుడు తెలుగు సినిమా, తమిళ సినిమా , కన్నడ సినిమా, హిందీసినిమా అనేవాళ్లని, కానీ ఇపుడు ఇండియన్ సినిమా అనటం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈకథ చాలా బాగుంటుందని అన్నారు. నాకు ఇంతమంచి సినిమా ఇచ్చినందుకు వెంకీఅట్లూరి గారికి ధన్యవాదాలు అన్నారు. చినబాబుగారికి, నాగవంశీ గారికి, త్రివిక్రమ్ గారికి, సంయుక్తమీనన్‌గారికి అందరికీ ధన్యవాదాలు అన్నారు. దర్శకుడు వెంకీ మాట్లాడుతూ, లాక్‌డౌన్ సమయంలో ఈ కథ రాసుకుని వంశీ గారికి విన్పించటం జరిగిందని ఆయనకు నచ్చిందన్నారు. ధనుష్ కథ చెప్పటానికి రమ్మన్నారని, ఈసినిమా ఆయన చేసినా చేయకపోయినా ఆయనకు కథ చెప్పానన్న సంతృప్తి నాకు చాలా అనుకున్నానని, కానీ ఆయన కథ వినగానే ఈసినిమా చేస్తున్నానని అనటంతో సంతోషం వచ్చిందనా్రను. కార్యక్రమంలో సంయుక్తామీనన్, హైపర్ ఆది తదితరులు మాట్లాడారు.

## నాని 'దసరా' నుంచి సెకండ్ సాంగ్



నాచురల్‌స్టార్ నాని మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా మూవీ దసరా.. మాస్-అపీలింగ్ ప్రమోషనల్ మెటీరియల్‌తో భారీ అంచనాలను నెలకొల్పింది.. నాని మాసియెస్ట్ ఫస్ట్‌లుక్‌తో పాటు ఫస్ట్‌సాంగ్ ధూమ్‌ధామ్..కు మంచి స్పందన వచ్చింది.. టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. తాజాగా మేకర్‌స దసరా సెకండ్ సింగిల్ అప్‌డేట్ ఇచ్చారు. వాలెంటైన్స్‌డేకు ఒక రోజు ముందు ఫిబ్రవరి 13న ఓరి వారి..అనే హార్ట్‌బ్రేకింగ్ సాంగ్‌ను విడుదల చేయనున్నారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర






# 'అమిగోస్' బ్లాక్‌బస్టర్ హిట్ గ్యారెంటీ




రాజేంద్ర అనే కొత్త దర్శకుడిని ఇండస్ట్రీకి పరిచయం చేస్తూ , నందమూరి కల్యాణ్‌రామ్ అమిగోస్ అనే సినిమాను చేశారు.. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈసినిమాను ఈనెల 10న భారీస్థాయిలో రిలీజ్ చేస్తున్నారు.. ఈనేపథ్యంలో ఈసినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు.. హీరో కళ్యాణ్‌రామ్ మాటాడుతూ, మైత్రీ నా హోమ్ బ్యానర్ వంటిదే అన్నారు.. రొటీన్‌కు భిన్నంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈసినిమా సినిమా చేశానని

**నందమూరి కళ్యాణ్‌రామ్**

అన్నారు. తప్పకుండా పెద్ద హిట్ అవుతుందన్నారు.. ఒక దర్శకుడిగా రాజేంద్రగారు ఎంతగా కష్టపడ్డారనేది నేనుచేశానని అన్నారు.. ఈసినిమాను ఆయన పేరెంట్స్‌కు అంకితం చేస్తున్నా మని అన్నారు.. నిర్మాతలు మాట్లాడుతూ, ఇవాళ ఉదయమే ఎన్టీఆర్ గారు ఈసినిమానుచూశారని అన్నారు.. పెద్ద హిట్ అవు తుందని అన్నారు.. బింబిసార చూసిన తర్వాత ఆయన చెప్పిన మాటనే నిజమైందన్నారు. అలాగే ఈసినిమా కూడ ఆయన చెప్పినట్టుగానే బ్లాక్‌బస్టర్ హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు.

## కాన్సెప్ట్ చాలా బాగుంది: సాయిధరమ్‌తేజ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో జిఎ2 పిక్చర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న చిత్రం వినరో భాగ్యము విష్ణు కథ.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈసినిమా నుంచి రిలీజైన సాంగ్స్, టీజర్ మంచి అంచనాలను క్రియేట్ చేసింది.. ఈ తరుణంలో ట్రైలర్ లాంచ్ వేడుకను ఘనంగా నిర్వహించారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ,



ఈసినిమా నెంబర్ సైబర్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతుండటంతో ఒక సైబర్ నెంబర్‌కు కాల్ చేసి మాట్లాడారని, కిరణ్ అబ్బవరం ను స్టేజ్‌మీదకు ఆహ్వానించి తనకు ఇష్టమైన పర్సన్ అని చెప్పుకొచ్చారు.. కాన్సెప్ట్ సినిమాలు ఆడుతున్నాయని, అనే ఒక లైన్ ఉంటే ఈసినిమా కచ్చితంగా ఆడుతుందని అన్నారు. ఈచిత్రంలో మంచి కాన్సెప్ట్ ఉందన్నారు. ప్రముఖ నటుడు సాయిధరమ్ తేజ్ మాట్లాడుతూ, ఈసినిమా కాన్సెప్ట్ చాలా బాగుందన్నారు. బన్నీవాసు, అరవింద్‌గారు మంచి సపోర్ట్‌చేశారన్నారు. ఈసినిమా టీం అందరికీ చాలా థాంక్స్ అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ చైతన్ భరద్వాజ్‌కు నేను పెద్ద ఫ్యాన్ అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు మురళికిశోర్, నిర్మాత బన్నీవాసు, దర్శకుడు హరీశ్ శంకర్, దర్శకుడు మారుతి, హీరో కిరణ్ అబ్బవరం మాట్లాడారు.

## అందరికీ ప్రతిసీన్ నచ్చుతుంది



అవికా గోర్ .. 'చిన్నారి పెళ్లికూతురు'తో అందరికీ సుపరిచితం.. ఉయ్యాల జంపాలా హీరోయిన్‌గా తెలుగుతోపాటు పలు చిత్రాలు పెర్ఫామెన్స్‌కు అవకాశం ఉన్న పాత్రలనుచేసిన అమ్మాయిగా తెలిసింది.. ఇపుడు పాప్‌కార్న్ సినిమాలో హీరోయిన్‌గా నటించటమే కాకుండా ఈచిత్రానికి ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్నారు.. అవికా గోర్, సాయి రోనక్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్‌కార్న్.. ఎంఎస్ చలపతి రాజు సమర్పిస్తున్నారు. ఆచార్య క్రియేషన్స్,అవికా స్క్రీన్ క్రియేషన్స్ బ్యానర్లపై మురళి గంధం దర్శకత్వం వహిస్తున్నారు. భోగేంద్ర గుప్తా ఈచిత్రాన్ని నిర్మించారు. ఈనెల 10న ఈచిత్రం విడుదల కానుంది..అవికాగోర్ మీడియాతో మాట్లాడారు.

**పాప్‌కార్న్ మూవీ ఎలా మొదలైంది?**

మా దర్శకుడు మురళి ఈ స్క్రిప్టుతో వచ్చారు. కాన్సెప్ట్ గురించి చెప్పారు.. చాలా ఆసక్తికరంగా అన్పించింది.

90శాతం లిఫ్ట్‌లో జరిగే కథ.. ఓ నటిగా నాకు చాలా ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఆద్యంతం హీరోను, నన్ను చూస్తూ కూర్చోవాలి.. ఇది చాలా టఫ్ ..ఎందుకంటే ఇపుడు ఆడియెన్స్‌కు మంచి కంటెంట్ కావాలి.. లేకంటే మాస్ మసాలా కావాలి. వాటి రెండింటినీ బ్యాలెన్స్ చేస్తూ ఈ కథను చెప్పారు. నటిగా నాకు ఎగ్జయిటింగ్‌గా అన్పించిన విషయం కూడ అదే.. నేనెపుడూ ఛాలెంజెస్‌ను తీసుకోవటానికి సిద్ధంగానే ఉంటాను. నేను గతంలో చేసిన సినిమాల్లోనూ స్క్రిప్టుకు ప్రాధాన్యంఉంటుంది.. నా నటనకు స్కోప్‌ఉంటుంది. అలాగే ఈ చిత్రంలోనూ నాకు, హీరోకి ఎక్కువ డైలాగులు ఉంటాయి.. సీన్‌ను బట్టి చేయటానికి చాలా సపోర్టింగ్ ఆర్టిస్టులు ఉండరు.. కామెడీ అయినా, ఏడుపు అయినా మేమిద్దరమే చేయాలి.. అంతగా అందరినీ మెప్పించాల్సిన అంశాలు ఉండటంతో ఈసినిమా చేయటానికి నేను రెడీ అనిచెప్పాను.

**కథ నచ్చి ప్రొడ్యూస్ చేశారా?**

కథ వినగానే, నా పరంగా ఎక్కువ టైమ్, అటెన్షన్ ఇవ్వాల్సి ఉందేనన్న విషయం అర్థమైంది.. నటిగా సెట్‌కి వెళ్లిచెప్పింది చేసి వచ్చేస్తాం..కానీ నిర్మాతగా అయతే అన్నీ విషయాలను పట్టించుకుంటాం.. సినిమా ఎలా రావాలి? ఎలా ప్రమోట్ చేయాలి? స్క్రిప్టు ఇంకా ఎక్కువ మందికి రీచ్ కావాలంటే ఇంకేచేయెచ్చు.. ఇలాంటివన్నీ ఆలోచిస్తాం. నేను నిర్మాతని కావాలని ఎప్పటి నుంచో అనుకున్నా.. ఈసినిమా కథవిగానే, ఇదే పర్ఫెక్ట్ టైం అన్పించింది.. అందుకే ఫస్ట్‌స్టెప్ వేశాను.

**సినిమా చూశాక ఇండస్ట్రీవారు ఏమన్నారు?**

నాగార్జున, చైతన్య,నిచల్, వీళ్లందరూ చాలా ఆనందంగా ఫీలయ్యారు. పోస్టర్ చూసినపుడు నేన వాళ్లతో ఈ విషయం చెప్పినపుడు చాలా హ్యాపీగా ఫీలయ్యాను.. ఎందుకంటే ఈ వయసులో నేను ఫక్తు కమర్షియల్ సినిమాలు చేస్తూ హ్యాపీగా డబ్బులు పోగేసుకోవచ్చు. కానీ నేను ప్యాషన్‌తో చేస్తున్నాననే విషయం వాళ్లకు అర్థమైంది.. జనాలు నన్ను కేవలం మాస్ సినిమాల్లో నటిగా చూడదలుచుకోవటం లేదు. అంతకు మించి కోరుకుంటున్నారు. అందుకే నేను కూడ ఇష్టపడి చేయగలుగుతున్నా. ఎక్కడికి పోతావు చిన్నవాడా లో ముగ్గురు హీరోయిన్లు ఉన్నారు.

**తెలుగులోకి వచ్చి పదేళ్లవుతుంది.. మీరు హ్యాపీయేనా?**

చాలా హ్యాపీ. చాలా మంచి పాత్రలు చేశా.. థాంక్యూలో నేను చైకి రాఖీ కట్టాను.. చాలా మంచి క్యారెక్టర్ ఇది.. హ్యాష్‌ట్యాగ్ బ్రో వల్ల మనిషిగా నాలో చాలా మార్పులొచ్చాయి.. ఏ పాత్ర చేసినా దాని వల్ల మనలో మార్పు చూసుకుంటాం.. నేను అలా మంచి విషయాలను అర్థం చేసుకుని నన్ను నేను మలచుకుంటాను.

**ఫ్యూచర్ ప్రాజెక్టులు ఏంటి?**

తెలుగు సినిమాలు కొన్ని చేస్తున్నా... త్వరలోనే అనౌన్స్‌మెంట్లు వస్తాయి.. హిందీలో మహేష్‌భట్, విక్రమ్ భట్ సినిమా ఖ1920'లో చేస్తున్నా.. మేలో ఆసినిమా విడుదల కానుంది.

## 'రుద్రుడు' ఫస్ట్ సింగిల్ రిలీజ్ డేట్



రాఘవ లారెన్స్ హీరోగా కతిరేసన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం రుద్రుడు.. ఫైవ్‌స్టార్ క్రియేషన్స్, ఎల్‌ఎల్‌పి ఈచిత్రాన్ని నిర్మిస్తోంది.. కతిరేశన్ సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో రాఘవ లారెన్స్ సరికొత్తఆ ట్రాన్స్‌ఫార్మ్ అయ్యారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా మేకర్స్ మ్యూజి కల్ ప్రమోషన్స్‌ను స్టార్ చేశారు.. ఫస్ట్‌సింగిల్‌కు సంబంధించి అప్‌డేట్ ఇచ్చారు.. పాడాద పాటెలం .. ఫిబ్రవరి 11న విడుదల చేస్తున్నామని తెలిపారు.. జివి ప్రకాష్‌కుమార్ సంగీతం అందిస్తున్నారు. శరత్‌కుమార్ కీలకపాత్రలో నటిస్తున్నారు. ఏప్రిల్ 14న గ్రాండ్‌గా విడుదల కానుంది.

## ఫిలింఛాంబర్, నిర్మాతల మండలి ఎన్నికల్లో స్వార్థపరులకు ఓటు వేయకండి: నట్టి కుమార్




దర్శకరత్న దివంగత దాసరి నారాయణరావు మెడిక్లెయిమ్ పాలసీని నిర్మాతల మండలి 1100 మంది సభ్యులకు వర్తింపజేశారని, నిరంతరం పర్శిమ బాగుకోసం పాటుపడిన దాసరి లాంటి పెద్దలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు పోవాల్సిన కొందరు నేటి సినీ పెద్దలు అలాంటి వాటికి తిలోదకాలు ఇచ్చే స్థితికి చేరుకోవటం దారుణమని ప్రముఖ నిర్మాత నట్టికుమార్ విమర్శించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. 7 లక్షల మెడిక్లెయిమ్ పాలసీని కౌన్సిల్‌లోని ప్రతి సభ్యుడికి అందజేయాలని డిమాండ్ చేశారు. నిధులు తక్కువగా ఉంటే కనీసం 5లక్షలు పాలసీ అయినా అందరికీ వర్తింపజేయాలని సూచించారు.

**పార్లమెంట్ ఆవరణలో 'దాసరి' విగ్రహం ఏర్పాటు చేయాలి**

చిత్ర పరిశ్రమ నిలబడటానికి దాసరి లాంటి పెద్దలు కారణమని అన్నారు. కాపు, బలిజ, తెలగ, తదితర కులాల పక్షాన అలాగే రాజ్యసభ సభ్యుడిగా, కేంద్రమంత్రిగా పనిచేయటంతోపాటు సినీరంగానికి దర్శకరత్న దాసరి నారాయణరావు చేసిన విశేష సేవలకు గుర్తించి ఆయన విగ్రహాన్ని పార్లమెంట్ ప్రాంగణంలో పెట్టాలని అన్నారు. అలాగేహైదరాబాద్ ఫిలింనగర్‌లోనూ, పుట్టిన ఊరు పాలకొల్లులో దాసరి పేరుతో ప్రత్యేకంగా పార్కులను నిర్మించేలా వివిధ రాజకీయ పక్షాలకు, పార్టీల నేతలకు ఆయన విజ్ఞప్తిచేశారు. తామే సినీ పెద్దలమని చెప్పుకునే కొందరు సినీ పెద్దలు పూర్తిగాస్వార్ధ రాజకీయాలు చేస్తూ, చిన్న సినిమాలను చంపిస్తూ, చిన్న నిర్మాతల వినాశనానికి పూనుకుంటున్నారని ఆరోపించారు. త్వరలో జరగబోయే తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలి ఎన్నికలు ఇంకా నిర్మాతల గిల్డ్, రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు సినిమా పరిశ్రమతోఉన్న సంబంధాలకు సంబంధించిన అంశాలపై ఆయన ప్రస్తావించారు. 21 మంది నిర్మాతలు కేవలం వారి స్వార్థంకోసం గిల్డ్ అని వేరే కుంపటి పెట్టుకుని కూడ తెలుగు ఫిలిం ఛాంబర్, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలిపై కూడ పెత్తనం చెలాయించటం ఎంతవరకు కరెక్ట్ అనిఅన్నారు. దిల్‌రాజు, దామోదర ప్రసాద్, స్రవంతి రవికిశోర్ వంటివారు అక్కడా తమదే రాజ్యం..ఇక్కడా తమదే రాజ్యం అన్నరీతిలో వ్యవహరిస్తున్నారని అన్నారు.

## 'భీమదేవరపల్లి బ్రాంచి' టీజర్

ఎబి సినిమాస్, నిహాల్ ప్రొడక్షన్స్ పతాకంపై అంజి వల్లుమాస్, రాజవ్వ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ కీర్తి లత గౌడ్, అభిరామ్ రూప శ్రీనివాస్, సాయి ప్రసన్న నటీనటులుగా రమేష్ చెప్పాల దర్శకత్వంలో డాక్టర్ బత్తిని కీర్తిలత గౌడ్, రాజా నరేందర్ చెట్లపెల్లి సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం భీమదేవరపల్లి బ్రాంచి... ఇంతకు ముందు ఎంతోమంది దర్శకుడు, నిర్మాతలు స్వయంగా రామ్ గోపాల్‌వర్మ తన సినిమాలో నటించమని అడిగినా నో చెప్పిన ప్రఖ్యాత రాజకీయ విశ్లేషకులు



ప్రొఫెసర్ నాగేశ్వర్ , సిబిఐ మాజీ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, అద్దంకి దయాకర్ ఈచిత్రంలో నటించటం విశేషం.. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షనన కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈచిత్రానికి సంబంధించిన టీజర్‌ను తాజాగా తెలంగాణ మంత్రి కెటిఆర్ చేతులమీదుగా ఆవిష్కరిపంజేశారు. అనంతరం మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ, మంచి కాన్సెప్ట్‌తో వస్తున్న ఈచిత్రం టీజర్‌ను చూసి చాలా ఇంప్రెస్ అయ్యానని అనా్రను. అలాగే మంచి మెసేజ్ ఉన్న సినిమా అని అర్థం అవుతోందన్నారు. పూరిసినిమాను తప్పకుండా చూస్తానని అన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత డాక్టర్ బత్తిని కీర్తి లత గౌడ్ తదితరులు మాట్లాడారు.

## శివరాత్రి కానుకగా... 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'.



యశ్వంత్, రాకింగ్ రాజేష్, అనన్య, హిందోలా చక్రవర్తి , పూజ, సిమ్రాన్ కీలకపాత్రల్లో నటిస్తున్న చిత్రం 'ఊ అంటావా మావా ఊఊ అంటావా మావ'.. ఈ చిత్రా నికి సీనియర్ దర్శకుడు రేలంగి నరసింహారావు దర్శకత్వం వహిస్తున్నారు.. తుమ్మల ప్రసన్నకుమార్ నిర్మాత. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 18న విడుదల కానుంది.. తాజా గా ఫిల్మ్‌ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడారు.. ఇప్పటి వరకు రాని కామెడీ , హారర్ థ్రిల్లర్ మూవీ అన్నారు. మంచి సినిమా అవుతుందనే నమ్మ కం ఉందన్నారు. ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, దర్శకుడు రేలంగి నరసింహారావు చేస్తున్న 76వ చిత్రమన్నారు. చక్కని కథతో తెరకెక్కించారని అన్నారు.. మా టీం అంతా డబ్బు కోసం కాకుండా ఇది మన సినిమా అని అప్యాయంగా పనిచేశారని అన్నారు. కాశ్మీర్, హైదరాబాద్ ప్రాంతాల్లో మంచి లొకేషన్లలో చిత్రీకరించినట్టు తెలిపారు. అవుట్‌పుట్ బాగా వచ్చిందన్నారు. ఇందులో కామెడీ, హారర్ సన్నివేశాలు ఆకట్టుకున్నాయన్నారు. యశ్వంత్, రాకింగ్ రాజేష్, అనన్య హిందోళా చక్రవర్తి, రఘు కుంచె, సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామారావు, రామసత్యనారాయణ కాదంబరి కిరణ్ పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌తో పొలం దున్నిన ధోనీ

**రాంచి:** టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ రైతు అవతారం ఎత్తాడు. ధోనీ ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నినఫోటోలు ఇపుడు వైరల్ అయ్యాయి. క్రికెట ర్‌గా ఆర్మీ మేజర్‌గా ఇటీవలే పోలీస్ అధికారిగా



విభిన్న అవతారాల్లో కనిపించిన ధోనీ రైతు లుక్‌లో చూడటంతోఅభిమానులు హర్షంప్రకటించారు. కొత్త ది నేర్చుకోవడం బాగుంది. అయితే పనిపూర్తిచేయ డానికి మాత్రం చాలా సమయం పట్టింది అంటూ ధోనీ తన ఇన్‌స్టాలో పోస్టుచేసిన ఫోటోకు క్యాప్షన్ ఇచ్చాడు. ధోనీకి వ్యవసాయం అంటే చాలా ఇష్టం అందుకే ఛాన్స్ వస్తేచాలురైతుగా మారిపోతాడు. తరచూ విభిన్న ఫోజులతో తన ఇన్‌స్టాను నింపేస్తూ అభిమానులను అలరించే ధోనీ ఇపుడు తన వ్యవసాయ క్షేత్రంలో ట్రాక్టర్ ఎక్కి పొలం దున్నుతూ కనిపించాడు.

## కోన భరత్‌కు ఎపిసీఎం బెస్ట్ విషెస్

**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ తొలిటెస్టుమ్యాచ్ లో అరంగేట్రంచేసిన తెలుగుతేజం కెఎస్‌భరత్‌కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ సిఎం చంద్రబాబు ఇతర నేతలనుంచి ప్రశంసలు లభించాయి. వెటరన్ బ్యాటర్ ఛటేశ్వర్‌పుజారానుంచి టెస్టుక్యాప్ అందు కున్నాడు వికెట్‌కీపర్ బ్యాటర్ అయిన భరత్. రిషబ్ పంత్‌కు ప్రమాదం కారణంగా క్రికెట్‌కు దూరం కావడంతో ఇషాన్‌కిషన్, కెఎస్‌భరత్‌లలో ఒకరు అరంగేట్రంచేయడం తప్పనిసరి అయింది. తొలి



టెస్టులో భరత్‌కే టీమ్‌మేనేజ్‌మెంట్ మొగ్గుచూపిం చింది. ట్విట్టర్‌లో భరత్‌ఫోటోను షేర్‌చేసిన సిఎం గన్ ఆసీస్‌తో జరుగుతున్న తొలిటెస్టులో మనలో ఒకడయిన కోనభరత్ భారత క్రికెట్ జట్టుతరపున అరంగేట్రంచేసాడు. నాశుభాకాంక్షలు తెలుగు జెండా ఉన్నతంగా ఎగురుతూనే ఉంటుందని ట్వీట్‌చేసా రు. మాజీ సిఎం టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు కూడా భరత్‌ను అభినందించారు.




# తొలిరోజే మ్యాచ్‌ను పట్టేసిన టీమిండియా

### 177 పరుగులకే ఆసీస్ ఆలౌట్

**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య ప్రారంభం అయిన తొలిటెస్టులో మొదటి రోజు ఆటముగిసింది. మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్ వందపరుగులకే ఆలౌట్ అయిపోగా మొదటి ఇన్నింగ్స్ ఆడిన భారత్ జట్టు ఈరోజు ఆటముగిసేసమయానికి 77/1తో నిలిచింది. బౌలింగ్‌లో ఆసీస్‌నుతక్కువ స్కోరుకే ఆలౌట్‌చేసింది. తర్వాత బ్యాటింగ్‌చేపట్టిన టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ 69 బంతుల్లో 56 పరుగులుచేసాడు. తొమ్మిదిఫోర్లు, ఒకసిక్స్‌తో చెలరేగాడు. రవిచంద్రన్ అశ్విన్ కూడా పరుగులు లేకపోయినా క్రీజులోనిలిచాడు. కెఎల్‌రాహుల్ 71 బంతుల్లో 20 పరుగులుచేసి ఒక ఫోర్‌సాధించాడు. కొద్దిసేపట్లో ఆటముగుస్తుం దనగా ఆరంగేట్రం బౌలర్ మర్ఫీకి రిటర్న్‌క్యాచ్‌ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. భారత్‌ప్రస్తుతం వందపరుగులు వెనుకంజలో ఉంది. మూడోసెషన్‌లో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌ను ఆసీస్ బౌలర్లు కట్టడిచేయలేకపోయారు. కమ్మిన్స్‌వేసిన తొలి ఓవర్‌లోనే రోహిత్ మూడు ఫోర్లుబాది బోణీచేసాడు. మరో ఓపెనర్ రాహుల్ మాత్రం ఇబ్బంది పడ్డాడు. ఫామ్‌లోలేనని తన బ్యాటింగ్‌తోనే చెప్పాడు. రోహిత్ స్వేచ్ఛగా బ్యాటింగ్ చేస్తూ పరుగులు రాబట్టాడు. కొద్దిసేపటిలో ఆటముగుస్తుందనగా రాహుల్ మర్ఫీ బౌలింగ్‌లో కాటన్ బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత్ 76 పరుగులవద్ద తొలి వికెట్‌నష్ట పోయింది. అనంతరం మరో వికెట్‌పడకుండా టీమిండియా తొలిరోజును ముగించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన ఆసీస్ జట్టును తమ తొలి ఇన్నింగ్స్‌లో 63.5 ఓవర్లలో 177 పరుగులకు ఆలౌట్‌చేసింది. జడేజా ఐదు వికెట్లుతీసాడు. అశ్విన్ మరోమూడు వికెట్లు పడగొట్టాడు. షమీ, సిరాజ్‌లు చెరోవికెట్‌సాధించారు. ఆసీస్‌తరపున మార్నస్ లబుషేన్ 123 బంతుల్లో 49 పరుగులుచేసాడు. స్టీవ్‌స్మిత్ 37, అలెక్స్ క్యారీ 36, హ్యాండ్స్ కాంబ్ 31 మినహా మిగిలిన ప్లేయర్లు సింగిల్ డిజిట్‌కే వెనక్కిపోయారు. టాస్‌గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌ను సిరాజ్, షమీలు దెబ్బకొట్టారు. ఖ్వాజాను ఒక్కపరుగుతోనే సిరాజ్ ఔట్‌చేస్తే వార్నర్‌ను కూడా ఒక్కపరుగుతోనే షమీ ఔట్‌చేసాడు. మార్నస్ లబుషేన్; స్టీవ్‌స్మిత్‌లు ఆడటంతో లంచ్‌విరామానికి ఆసీస్ 76/2గా నిలిచింది. రెండోసెషన్‌లో ఆస్ట్రేలియాకుప్పకూలింది. లబుషేన్49 అర్ధసెంచ రీచేసేలా కనిపించాడు. అయితే స్పిన్‌ను బాగా ఆడుతున్నా అనే ఆత్మవిశ్వాసం కాస్తా అతివిశ్వాసంగా ఆతడికి మారింది. దాంతో జడేజా బౌలింగ్‌లోముందుకు వచ్చిఆడే ప్రయత్నంచేసి స్టంపౌట్ అయాఌ్యడు. ఇక్కడినుంచి ఆసీస్‌పతనం ప్రారంభం అయింది. ఆ తర్వాత బంతికే రేన్‌షా ఎల్బీగా ఔట్ అయ్యాడు. మరికాసేపటికే స్టీవ్‌స్మిత్ 37 పరుగులతో జడేజా బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తర్వాత కాసేపు క్యారీ 36, హ్యాండ్స్‌కాబ్‌లు జట్టును ముందుకునడిపారు. ముఖ్యంగా క్యారీ రివర్స్ స్వీప్‌షాట్లతో వేగంగా పరుగులుసాధించాడు. పలు బౌండరీలను కూడా సాధించాడు. అయితే అశ్విన్ బౌలింగ్‌లోరివర్స్ స్వీప్‌కు వెళ్లి వికెట్ల మీదకు ఆడుకున్నాడు. కెప్టెన్ కమిన్స్ ఆరు, అరంగేంట్రం హీరో మర్ఫీలు పరుగులులేకుండా వెంటవెంటనే ఔట్ అయ్యారు. టీ విరామం తర్వాత హ్యాండ్స్ కాంబ్ ఔట్ అయ్యాక ఆసీస్ ఇన్నింగ్స్ ముగిసేందుకు ఎక్కువసమయం పట్టలేదు.

## ఫస్ట్‌డే ఆటగాళ్ల మధ్య స్లెడ్జింగ్!

**నాగ్‌పూర్:** భారత్ ఆస్ట్రేలియా మధ్య నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలిటెస్టులో తొలిరోజు ఆటగాళ్లమధ్యస్లెడ్జింగ్ మొదలయింది. ఫస్ట్‌సెషన్‌లో రవిచంద్రన్ అశ్విన్ బౌలింగ్‌చేస్తూండగా పిచ్‌నుంచి అనూహ్యంగా బౌన్స్ లభించింది. దీనితో ఆసీస్ బ్యాటర్ మార్కస్ లబుషేన్‌కి వార్నింగ్ ఇస్తూనే అశ్విన్ ఓ హింట్ కూడా ఇచ్చాడు. అశ్విన్ స్లెడ్జింగ్ తర్వాత లబుషేన్ మరింత పట్టుదలతో బ్యాటింగ్‌చేస్తూ కనిపించాడు. ఇన్నింగ్స్ 21వ ఓవర్‌వేసిన అశ్విన్ బౌలింగ్‌లో మార్కస్ లబుషేన్ అతిజాగ్రత్తగా ఆడుతూ కనిపించాడు. ఈ క్రమంలో అశ్విన్ ఓలెంగ్త్ డెలివరీ విసిరగా దాన్ని డిఫెన్స్ చేసేందుకు లబుషేన్ ప్రయత్నించాడు. కానీ బంతి ఊహించనివిధంగా బౌన్స్ అయి లబుషేన్ పక్కటెముకలకు తాకింది. దాంతో లబుషేన్‌వైపు కవ్వింపుగా చూసిన అశ్విన్ బంతి టర్న్ అవకడమే కాదు ఒక్కసారిగా బౌన్స్ కూడా అవుతోంది. ఇకచూసుకోమరి అంటూ వార్నింగ్ ఇస్తూనే హింట్ ఇచ్చాడు. దానికిలబుషేన్ కూడా అవును అన్నట్లు రిప్లై ఇచ్చాడు. తర్వాత కూడా ఈ ఇద్దరిమధ్య కవ్వింపులు కొనసాగాయి. అశ్విన్ స్లెడ్జింగ్ తర్వాత 15 ఓవర్లు పట్టుదలతో మార్కస్ ఆడి క్రీజులో నిలిచాడు. కానీ ఇన్నింగ్స్ 36వ ఓవర్ వేసిన రవీంద్ర జడేజా బౌలింగ్‌లో స్టంపౌట్ అయ్యాడు. జడేజా బంతిని అడ్డుకునేందుకు క్రీజువెలుపలికి వెళ్లిన లబుషేన్ బ్యాట్‌కి బంతి దొరక్కపోవడంతో మళ్లీక్రీజులోకి వెళ్లాడు. కానీ అప్పటికే ఆలస్యమైపోయింది. వికెట్‌కీపర్ కెఎస్ భరత్ వికెట్ల వెనుక చురుగ్గా కదిలి బెయిల్స్‌ని ఎగరగొట్టాడు. దాంతో అర్ధసెంచరీ ముంగిట లబుషేన్ నిరాశతో పెవిలియన్‌కు చేరాడు.

## స్పిన్నర్ అశ్విన్ 450 టెస్టు వికెట్ల రికార్డ్!

**నాగ్‌పూర్:** టీమిండియా వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతోజరుగుతున్న తొలిటెస్టులో అద్భుతంగా బౌలింగ్‌చేసిన అశ్విన్ మూడు వికెట్లు తీసాడు. ఈ క్రమంలోనే అత్యంత వేగంగా 450 టెస్టు వికెట్లు తీసుకున్న టీమిండియా బౌలర్‌గా రికార్డు నమోదుచేసాడు. ప్రపంచ వ్యాప్తంగా ఈ జాబితాలో రెండోస్థానంలో నిలిచాడు. ఆసీస్ బ్యాటర్లలో క్యారీని ఔట్‌చేసేందుకు అశ్విన్ సులువైన ప్లాన్లు అమలుచేసాడు. వికెట్‌టు వికెట్ బౌలింగ్‌చేస్తూ క్యారీని ఒత్తిడిలోకి నెట్టేసాడు.



అశ్విన్‌వేసిన బంతిని స్వీప్‌చేయడానికిక్యారీ ట్రైచేసాడు. ఈ సమయంలో బ్యాట్‌కిందిభాగంలో ఎడ్జ్‌తీసుకునన బంతి ఒక స్టెప్‌పడి వికెట్లను కూల్చింది. దీనితో అశ్విన్ తన 450వ టెస్టు వికెట్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ ఘనత సాధించేందుకు అశ్విన్ 89 టెస్టులు ఆడాడు. అత్యంత వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో అశ్విన్‌కంటే ముందు ముత్తయ్య మురళీధరన్ 80 టెస్టులుతో ఉన్నాడు. ఆ తర్వా తకూడా జోరు తగ్గించని అశ్విన్ మరో రెండు వికెట్లు తీసాడు. భారత్ తరపున వేగంగా 450 వికెట్లు తీసిన బౌలర్‌గా నిలవడంతో టీమ్ అభినందనలతో ముంచెత్తింది. అంతకుముందు ఈరికార్డు లెజెండరరీ స్పిన్నర్ అనిల్‌కుంబ్లేపేరిట ఉంది. కుంబ్లే ఈ ఫీట్‌ను 93 టెస్టుల్లో సాధించాడు. ఇపుడు అశ్విన్ ఆరికార్డును సైతం బ్రేక్‌చేసాడు.

## డేంజరస్ బ్యాటర్లను ఔట్‌చేసిన స్పిన్ జడేజా!

**నాగ్‌పూర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2023లోభాగంగా ఆసీస్‌తో జరుగుతున్న తొలిటెస్ట్‌లో భారత బౌలర్లు దుమ్మురేపారు. స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై ఆసీస్ బ్యాటర్లను వణికించారు. గాయంనుంచి కోలుకుని ఈమ్యాచ్‌తోనే అంతర్జాతీయ క్రికెట్‌లోకి రీ ఎంట్రీ ఇచ్చిన రవీంద్ర జడేజా తన బౌలింగ్‌తో దుమ్మురేపాడు. డేంజరస్ బ్యాటర్లు అయిన మార్నస్ లబుషేన్ 123బంతుల్లో 8 ఫోర్లతో 49 పరుగులుచేసాడు. ఆతడితో పాటు స్టీవ్‌స్మిత్ 107బంతుల్లో ఏడుఫోర్లతో 37 పరుగులుచేసాడు. వీరితోపాటు మ్యాట్‌రేన్‌షాలను కూడా జడేజా పెవిలియన్‌కు పంపించాడు.



లబుషేన్, మ్యాట్‌రేన్‌షాను వరుసబంతుల్లో ఔట్‌చేసిన జడేజా స్టీవ్‌స్మిత్‌ను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఆతడు వేసిన బంతికి స్మిత్ బ్యాట్, ప్యాడ్‌కు మధ్యలో సందులోనుంచి దూసుకెళ్లి మిడిల్ వికెట్‌ను ఎగురగొట్టింది. ఊహించని స్టన్నింగ్ డెలివరీకి స్మిత్ బిత్తరపోయాడు. జడేజా బౌలింగ్‌కు ఫిదా అయిన స్మిత్ ఆతడిని ప్రత్యేకించి అభినందించాడు. బిసిసిఐ ట్విట్టర్ వేదికగా ఈ విడియోను విడుదలచేస్తే స్మిత్ రియాక్షన్ మొత్తం వైరల్ అయింది. జడేజా వేసిన 42వ ఓవర్ చివరిబంతికి స్మిత్‌క్లీన్ బౌల్డ్ అయ్యాడు. మూడో బంతిని జడేజా నోబాల్‌గా వేయడంతో అదనపు బంతి వేయాల్సి వచ్చింది. నోబాల్ తర్వాత సింగిల్‌తీసే ఆస్కారం ఉన్నా స్మిత్ నిరాకరిం చడం ఆతడి కొంపముంచింది. లంచ్‌బ్రేక్ తర్వాత క్రీజులో ఉన్న స్మిత్, లబుషేన్ ఇద్దరినీ జడేజా విడదీసాడు. భారీ షాట్‌కోసం క్రీజును దాటిన లబుషేన్‌ను కెఎస్‌భరత్ సూపర్‌స్టంప్‌తో పెవిలియన్‌కు పంపించాడు. మూడో వికెట్‌కు నమోదయిన 82 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ మరుసటి బంతికే మ్యాట్‌రేన్‌షా వికెట్లముందు బుక్కయ్యాడు. మరోపక్కక్యారీని అశ్విన్ విడదీసాడు. కెప్టెన్ ప్యాట్‌కమిన్స్‌ను అశ్విన్ క్యాచౌట్‌చేసాడు. టాడ్‌మర్ఫీని కూడా ఎల్బీగా ఔట్‌చేసి ఆసీస్‌ను ఆలౌట్‌చేసారు.

## బ్యాంకులకు ముందుగానే అప్పులు చెల్లించనున్న అదానీ!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన తీవ్ర ఆరోపణల నేపథ్యంలో ప్రపంచ ప్రఖ్యాత బ్యాంకులు కూడా వెనకడుగు వేస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలో ముందస్తు చెల్లింపుల ద్వారా ఇన్వెస్టర్లలో ధైర్యాన్ని నింపాలని గౌతమ్ అదానీ నిర్ణయించుకున్నట్లు కనిపిస్తోంది. గత యేడాది మెగా డీల్ ద్వారా హోల్సిమ్ లిమిటెడ్ సిమెంట్ ఆస్తులు కొనుగోలు చేసిన విషయం విదితమే. ఆ సమయంలో ఆర్థిక సహాయం కోసం అదానీ బ్యాంకుల నుంచి దాదాపుగా 4.5 బిలియన్ డాలర్లను అప్పుగా తీసుకున్నారు. దీని కోసం బార్క్లేస్ పిఎల్‌సి, స్టాండర్డ్ చార్టర్డ్ పిఎల్‌సి, డాయిష్ బ్యాంకు ఎజి నుంచి రుణాన్ని తీసుకున్నారు. సిమెంట్ కంపెనీ కొనుగోలు కోసం పైన చెప్పిన బ్యాంకుల నుంచి అదానీ తీసుకున్న లోన్‌లో కొంత భాగం మార్చి 9న చెల్లించాల్సి ఉంది. రుణంలో కొంత భాగాన్ని



రీఫైనాన్స్ చేయడానికి బ్యాంకులతో అదానీగ్రూప్ చర్చలు జరిపిందని, అయితే దానిని ముందస్తుగా చెల్లించాలని నిర్ణయించు కున్నట్లు అదానీ ప్రతినిధి తెలిపారు. ఒకానొక సమయంలో ప్రపంచ కుబేరుల జాబితాలో రెండవ స్థానంలో నిలిచిన గౌతమ్ అదానీ కేవలం ఒక్క నివేదిక ఫలితంగా కుప్పకూలాయి. ఈ క్రమంలో ఆయనకు చెందిన 10 కంపెనీల్లో జరిగిన విపరీతమైన అమ్మకాల కారణంగా ఏకంగా 117 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కోల్పోయారు. ఈ క్రమంలో అదానీ లోన్స్ కోసం షేర్ల తాకట్టు టాప్ అప్ చేయాల్సి వచ్చింది. దీనంతటికీ కారణం అదానీ తన ఆఫ్ షోర్ కంపెనీల ద్వారా అక్రమాలకు పాల్పడినట్లు హిండెన్‌బెర్గ్ బాంబు లాంటి నివేదికను విడుదల చేయడమే.

## పసిడి ధరలపై విదేశీ మార్కెట్ల ఎఫెక్ట్

**ముంబై, ఫిబ్రవరి 8:** భారతదేశంలో ప్రస్తుతం బంగారం ధరలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ధరల పెరుగుదల ఈ చర్చకు కారణమవుతుంది. గత రెండేళ్లలో ఎన్నడూ లేని విధంగా గరిష్టస్థాయికి బంగారం ధరలు చేయడం బంగారం ప్రియులకు ఇబ్బందికి గురిచేస్తుంది. బంగారం ధరలు పెరుగుతాయా? తగ్గుతాయా అన్నది ఎవరికి అర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌తో సంబంధం లేకుండా ఒక్కోసారి దేశంలో బంగారం ధరలు పెరగడం, తగ్గ



డం కూడా ఇటీవల కనిపిస్తుంది. అంతర్జాతీయంగా ప్రతికూల ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో బంగారం ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా బంగారం ధరలలో క్షీణత కంటే ధరల పెరుగుదలే ఎక్కువగా కనిపిస్తున్న పరిస్థితి ఉంది. ఫిబ్రవరి 9 గురువారం హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,550గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర 57,550 రూపాయలుగా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారట్ల 10 గ్రాముల బంగారం ధర 57,700 రూపాయ లుగా ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.52,900లుగా ఉంది. ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.52,750గా ఉండగా, 24 క్యారెట్ల ధర 57,550 రూపాయలుగా ఉంది. మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోనూ బంగారం ధరల పెరుగుదల కనిపిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరను చూస్తే, అమెరికా మార్కెట్లో బంగారం ధర 0.31 శాతం పెరిగి ఔన్స్‌కు 1,890.70 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. అదే సమయంలో వెండి 22.42 డాలర్ల వద్ద ట్రేడవుతున్న పరిస్థితి ఉంది. ఇదిలా ఉండగా, ఈ వారం బంగారం హెచ్చుతగ్గులతో కొనసాగుతోంది. కానీ బంగారం ధరలు భారీగా తగ్గిన దాఖలాలు లేవు.

## ఎయిర్‌బస్‌లో 13వేల కొత్త కొలువులు

**ముంబై, ఫిబ్రవరి 9:** ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగుల కోతల విలయం కొనసాగుతుంటే భారత్‌లో మాత్రం ఆ ప్రభావం పెద్దగా కనిపించడం లేదు. పైగా చాలా కంపెనీలు కొత్తగా ఉద్యోగులను భారీస్థాయిలో నియమించుకుంటున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ కంపెనీ ఇండియాలో వేల సంఖ్యలో ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. యూరప్‌కు చెందిన ఏరోస్పేస్ దిగ్గజం ఎయిర్‌బస్ తమ కంపెనీలు ఇంజినీరింగ్, ఐటి ఉద్యోగులను నియమించుకోవాలని నిర్ణయించింది. ఈ నెలలో బెంగళూరులో జరగనున్న 'ఏరో ఇండియా'లో ఇది జరగనుంది. అయితే కంపెనీ తన విస్తరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచవ్యాప్తంగా మొత్తం 13వేల మంది ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపింది. కంపెనీ తీసుకున్న ఈ నిర్ణయం వల్ల భారత నిపుణులు కూడా ప్రయోజనం పొందనున్నారు. డీకార్బనైజేషన్ రోడ్‌మ్యాప్, విమానయాన భవిష్యత్తు కోసం సన్నాహాల్లో కొత్త నియామకాలు కీలకంగా ఉంటాయని గ్లోబల్ ఏరోస్పేస్ సంస్థ ఎయిర్‌బస్ వెల్లడించింది. ఆసియాలోనే అతిపెద్ద ఏరోస్పేస్ ఎగ్జిబిషన్‌గా పేరొందిన 'ఏరో ఇండియా' 14వ ఎడిషన్ ఫిబ్రవరి 13-17 వరకు బెంగళూరు కేంద్రంగా జరగనుంది. ఔత్సాహిక అభ్యర్థులు హాల్ సిలోని స్టాండ్ నంబర్ సిఆర్7.1 వద్ద ఎయిర్‌బస్ ఎగ్జిక్యూటివ్‌లను కలుసుకోవచ్చు. అక్కడ వారు ఎయిర్‌ఫ్రేమ్ డిజైన్, ఏవియానిక్స్, ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ సిమ్యులేషన్, డేటా అనలిటిక్స్, సైబర్‌సెక్యూరిటీ అండ్ క్యాబిన్ ఇంజినీరింగ్‌లో కెరీర్ అవకాశాలను అన్వేషించవచ్చని కంపెనీ ప్రకటన ద్వారా తెలుస్తోంది.

## మేనేజర్లయినా పనిచేయకపోతే ఇంటికే..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** మెటా కంపెనీ సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ రానున్న రోజుల్లో మరికొంత మంది ఉద్యోగులను తొలగించేలా ఉన్నారు. తాజాగా ఆయన కంపెనీలోని మేనేజర్లు, డైరెక్టర్లకు ఇచ్చిన వార్నింగ్ చూస్తే లేఆఫ్స్ హింట్ ఇచ్చినట్లుగా అనిపిస్తోంది. గతేడాది నవంబర్‌లో ట్విట్టర్ సగం మంది ఉద్యోగులను తొలగించిన కొన్ని రోజులకే జుకర్‌బర్గ్ కూడా మెటా సంస్థలో 11 వేల ఉద్యోగాలను పీకేశారు. జుకర్‌బర్గ్ తాజా హెచ్చరికలతో ఉద్యోగుల్లో మళ్లీ లేఆఫ్ భయాలు నెలకొన్నాయి. గత వారం కంపెనీలో జరిగిన అంతర్గత సమావేశంలో సిఇఒ జుకర్‌బర్గ్ మేనేజర్లు, డైరెక్టర్ల స్థాయిలో పనిచేస్తున్న పనిచేయించడమే కాదు, పనిలో వ్యక్తిగత పాత్ర కూడా ఉండాలని, లేకుంటే రాజీనామా చేసి వెళ్లిపోవాలని హెచ్చరించారు. లేఆఫ్స్ ప్రారంభ దశలో జుకర్‌బర్గ్ మరింత ఎఫీషియన్సీ దిశగా పని చేయనున్నట్లు చెప్పిన విషయం విదితమే. బ్లూమ్‌బర్గ్ నివేదిక ప్రకారం, రానున్న రోజుల్లో మెటా కంపెనీలో




సీనియర్ మేనేజర్లు కూడా కింద స్థాయి ఉద్యోగులతో కలిసి పని చేయాల్సి ఉంటుంది. కోడింగ్, డిజైనింగ్, రీసెర్చ్ వంటి వాటిపై దృష్టిపెట్టకుండా కేవలం ఇన్‌చార్జ్‌లుగా ఉంటామంటే కుదరదు. ఉద్యోగుల పనితీరుపై కంపెనీలో నిరంతర సమీక్షలు కొనసాగుతున్నాయి. పనితీరు బాగాలేని ఉద్యోగులపై లేఆఫ్స్ ప్రభావం కచ్చితంగా ఉంటుంది.

## రూపే క్రెడిట్ కార్డుతో పేటిఎం యుపిఐ చెల్లింపులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9:** ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ పేటిఎంకు చెందిన పేటిఎం పేమెంట్స్ బ్యాంకు వినియోగదారులు ఇకపై రూపే క్రెడిట్ కార్డుతో యుపిఐ చెల్లింపులు చేయొచ్చు. తమ రోజు వారీ లావాదేవీల కోసం యుపిఐని



ఉపయోగించే లక్షల మంది వినియోగదారులకు ఉపయోగపడుతుంది. రూపే క్రెడిట్ కార్డులను ఇప్పుడు నేరుగా యుపిఐ ఐడీలకు లింక్ చేసి క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వ్యాపారాలకు సులభంగా చెల్లింపులు చేయొచ్చు. రూపే క్రెడిట్ కార్డులను అన్ని ప్రధాన బ్యాంకులు జారీచేస్తున్నాయి. పేటిఎం లాంటి మొబైల్ యాప్స్‌లో కార్డు పేమెంట్స్ సౌకర్యం ఉండడం వల్ల రూపే క్రెడిట్ కార్డ్స్ వినియోగం కూడా పెరుగుతుందని భావిస్తున్నారు. పేటిఎంతో పాటు ఈ సదుపాయాన్ని మొబిక్విక్ యాప్ కూడా ప్రారంభించింది.

## 'బార్డ్'తో గూగుల్‌కు 100 బిలియన్ డాలర్ల నష్టం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 9:** మైక్రోసాఫ్ట్‌కు చెందిన చాట్‌బాట్ 'చాట్‌జిపిటి'కి పోటీగా 'బార్డ్'ను రంగంలోకి దింపిన గూగుల్‌కు ఆదిలోనే చేదు అనుభవం ఎదురైంది. బార్డ్‌కు సంబంధించిన ఓ అడ్వర్టైజ్‌మెంట్‌లో భారీ తప్పిదం దొర్లడంతో గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ షేర్ ధర బుధవారం భారీ ఒడుదుడుకులకు లోనైంది. దీంతో సంస్థ ఒక్క రోజులోనే ఏకంగా 100 బిలియన్ డాలర్ల మేర మార్కెట్ విలువను కోల్పోవాల్సి వచ్చింది. రాయిటర్స్ తొలుత 'బార్డ్' యాడ్‌లోని తప్పి దాన్ని గుర్తించింది. సౌర వ్యవస్థ వెలుపలి గ్రహాల చిత్రాలను తొలిసారిగా ఏ శాటిలైట్ క్లిక్ మనిపించిందన్న ప్రశ్నకు బార్డ్ సరైన సమాధానం ఇవ్వడంలో పొరపాటు పడింది. ట్విట్టర్‌లో గూగుల్ షేర్ చేసిన ఓ షార్ట్ విడియోలో ఈ పొరపాటు దొర్లింది. ప్యారిస్‌లో బార్డ్ ప్రారంభోత్సవానికి కొన్ని గంటల ముందు ఇది బయటపడడంతో కంపెనీ షేర్లపై పెను ప్రభావం పడింది. దీనికి తోడు, బార్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా టెక్ వర్గాల్లో ఆసక్తి రేకెత్తించలేదన్న విశ్లేషణలు కూడా ప్రతికూల ప్రభావం చూపించాయి. 'ఇది చిన్న పొరపాటే కానీ, మార్కెట్ మాత్రం గూగుల్‌కు భారీ శిక్ష వేసింది. ఒకరకంగా ఇది సబబే. ఎందుకంటే,




చాట్‌జిపిటితో దూసుకుపోతున్న మైక్రోసాఫ్ట్‌కు గూగుల్ ఏ విధంగా సవాల్ విసురుతుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది' అని మార్కెట్ పరిశీలకులు ఒకరు వ్యాఖ్యానించారు.

## వాణిజ్యం

### ఎన్‌ఎస్ఇ మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణకు బెయిల్

**ముంబై, ఫిబ్రవరి 9:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మాజీ సిఇఒ చిత్ర రామకృష్ణకు ఢిల్లీ హైకోర్టులో తాజాగా ఊరట లభించింది. చట్టవిరుద్ధంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన కేసుకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆమెకు గురువారం బెయిల్ మంజూరైంది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో చిత్ర రామకృష్ణకు గతంలోనే బెయిల్ మంజూరైన విషయం విదితమే. కాగా మనీలాండరింగ్ నిరోధక చట్టంలో ప్రస్తావించిన ఆరోపణలేవీ ఇడి తనపై చేయలేదని చిత్ర తన బెయిల్ పిటిషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ కుట్రలో ప్రధాన



సూత్రధారి అయిన చిత్రకు బెయిల్ మంజూరు చేయకూడదని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వాదించింది. ఎన్‌ఎస్ఇ కోలొకేషన్ కుంభకోణం కేసులో చిత్ర రామకృష్ణను తొలుత సిబిఐ అరెస్ట్ చేసిన విషయం విదితమే. గతేడాది సెప్టెంబర్‌లో ఆమెకు బెయిల్ మంజూరైంది. ఇక ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి చిత్రను ఇడి గతేడాది జులైలో అరెస్ట్ చేసింది. ఇడి ఆరోపణల ప్రకారం, 2009 నుంచి 2017 మధ్యకాలంలో ఎన్‌ఎస్ఇ ఉద్యోగుల ఫోన్ల ట్యాపింగ్ జరిగిది. దీని వెనుక చిత్ర రామకృష్ణతో పాటూ మాజీ ఎన్‌ఎస్ఇ రవి నారాయణ్, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రవి వారణాసి, హెచ్ మహేష్ హల్దీపూర్ మరికొందరు ఉన్నారు. వీరి సహకారంతో ఐసెక్ అనే సంస్థ ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఎన్‌ఎస్ఇ ఉద్యోగులపై నిఘా పెట్టింది. భద్రతా పరమైన సమస్యలు గుర్తించేందుకంటూ వారిపై ఓ కన్నేసింది. చిత్రరామకృష్ణ 2009లోఎన్‌ఎస్ఇ జాయింట్ ఎండిగా నియమితులయ్యారు. 2013 ఏప్రిల్ 1 నుంచి 2016 డిసెంబర్ వరకూ సంస్థ ఎండి అండ్ సిఇఒగా పనిచేశారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14